Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 08.06.2012, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 01 పేజీలు : 24, వెల : ₹ 4

# లాయర్

www.lawyerteluguweekly.com

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

## మీ ఆశీస్సులే అండగా..!

**31**సంవత్సరాలుగా మీ ఆదరణ ఆత్మీయత అభిమానాలను ఎప్పటికప్పుడు సరికొత్త ఊపిరిగా చేసుకుని, రెట్టింపు ఉత్సాహంతో ఈ నెల 5వ తేదీన 32వ వడిలో అడుగుపెట్టింది మా (మీ) ప్రియపుత్రిక "లాయర్" వారపత్రిక.

విలక్షణమైన వార్తలతో, సలక్షణమైన సమాచారంతో, సాహసోపేత కథనాలతో, జిల్లా పత్రికాప్రపంచంలో తనదైన పంథాతో ముందుకు సాగుతున్న మా(మీ) 'లాయర్'కు మీ ఆశీస్సులే అండదండ.

గుట్టలకొద్ది వస్తున్న కొత్త పత్రికలు, పుట్టలకొద్ది వెలుస్తున్న వార్తా ఛానెళ్లు, చిన్నపత్రికల మనుగడకే గండి కొట్టే స్థాయిలో ప్రజలకు చేరువవుతున్న కాలంలో సైతం స్థానికవార్తల కోసం, రాజకీయ విశ్లేషణల కోసం, వాస్తవ వార్తావిశేషాల కోసం, చిన్నపత్రికలనే అగ్రస్థానంలో నిలిపిన అరుదైన ఆచారం నెల్లూరీయులది. ఏది మంచి, ఏది చెడు అని స్పష్టంగా నిర్మొహమాటంగా వున్నది వున్నట్లుగా వ్యక్తీకరించే సత్తా స్థానికపత్రికలకే వుందన్న అపారనమ్మకం సింహపురీయులది. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా కొన్ని వర్గాలకే కొమ్ముకాయకుండా నిబద్ధతతో నిర్మాణాత్మకంగా తన ప్రస్థానాన్ని 3దశాబ్దాలకుపైగా సాగిస్తోంది మా(మీ) 'లాయర్'.

'లాయర్' వ్యవస్థాపకులు కీర్తిశేషులు తుంగా రాజగోపాలరెడ్డి గారి ఆశయసాధనలో, ఆయన చూపిన పోరాటబాటలో, ఆయన నాటిన అక్షరతోటలో, సింహపురి పత్రికాకోటపై విజయపతాకాన్ని ఎగురవేసింది మా(మీ) 'లాయర్'. ఈ విజయం మీదే, ఈ పయనం మీ కోసమే. వారంవారం సాగించే ఈ అక్షరసమరం మీకే అంకితం. 'లాయర్ ఇంటర్నెట్ ఎడిషన్' ద్వారా ప్రతివారం లక్షమందిని పలకరించగలుగుతోందంటే, ప్రపంచవ్యాప్తంగా వున్న నెల్లూరీయులను జిల్లావార్తలతో పులకరింపజేయగలుగుతుందంటే, ఇది కేవలం 'లాయర్' చేస్తున్న అక్షరయజ్ఞం, పాఠకులకు అందిస్తున్న ఆత్మీయ నైవేద్యం.

మీ ప్రోత్సాహమే మాకు ప్రాణం, మీ విమర్శలే మాకు మూలం, మీ ప్రశంసలే మాకు బలం, మీ ఆలోచనలకు ప్రతిరూపమే మా కలం. పాఠకదేవుళ్లకు, ప్రకటనకర్తలకు, చందాదారులకు, ఆప్తులకు, ఆత్మీయులకు, ఆత్మబంధువులకు ఈ వార్షికోత్సవ పర్వదినాన మరోసారి శిరస్సు వంచి నమస్సుమాంజలులు తెలియచేస్తున్నాం.

తుంగా శివప్రభాత్‌రెడ్డి

సం/-

● 'సెమీ'పోరులో



## అమీతుమీ

జిల్లాలో జగన్ సత్తా ఏంటి? రాష్ట్ర రాజకీయ వాతావరణం ఏ విధంగా మారుతుంది? జగన్ ఫ్యాన్ ప్రభంజనం సృష్టించబోతుందా? ఓట్ల జడివానను కురిపించబోతుందా? ఆయన జైలుపాలు కావడం ఆయన పార్టీ అభ్యర్థుల మెజార్టీలను పెంచబోతుందా? లేక జగన్ సభలకు పోటెత్తివచ్చిన జనం పట్టి హంబక్కేనా? జనంలో జగన్ పట్ల ఆదరణ వుందని తెలిసినా అడ్డగోలుగా ఆ కుటుంబంపై దాడిచేసిన కాంగ్రెస్ పరిస్థితేంటి? ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ నిలబడుతుందా? జగన్ పార్టీతో గట్టిగా కలబడుతుందా? జగన్‌ను జైలుకు పంపారు... తద్వారా వీరు అనుకున్నట్లు నాయకత్వం లేక వైయస్సార్ కాంగ్రెస్ బలహీనపడుతుందా? ఈరోజు జగన్‌పై కాంగ్రెస్ నాయకులంతా ఏకమై విమర్శల జడివాన కురిపిస్తున్నారు. ఢిల్లీలో జనపథ్‌కుగాని, గల్లీలో జనానికి గాని కావాల్సింది అది కాదు. వీళ్లు కాంగ్రెస్‌పార్టీని ఎంతమాత్రం ఉద్ధరించారనేది. ఈ రెండు పార్టీల మధ్యలో తెలుగుదేశంది విచిత్ర పరిస్థితి. రాబోయే రెండేళ్లతో కలుపుకుంటే పదేళ్లు అధికారానికి దూరమయ్యారు. అధికారం కోసం మరో అయిదేళ్లు పడిగాపులు తప్పదా? ఆ పార్టీ అధినేత చంద్రబాబుకు అంత ఓపికా వుందా? ఇప్పటికే అధికారం లేక నిరాశకు గురై అడ్డదిడ్డంగా మాట్లాడుతున్న మేధావి చంద్రబాబు మరో ఐదేళ్లు ఓపిక పట్టగలదా?

ఇవన్నీ ప్రశ్నలు. వీటికి సమాధానాన్ని 18అసెంబ్లీ స్థానాలలో, ఒక లోక్‌సభ స్థానంలో ఓటర్లు బ్యాలెట్‌ల మీద వ్రాసి 12వ తేదీన బాక్సుల్లో వేయనున్నారు. వాళ్లేం సమాధానం చెప్పారనేది 15వ తేదీ ఈవిఎంలను ఆన్ చేయగానే (మిగతా 11వ పేజీలో)

● నెల్లూరును విడవను...

## ఈ ప్రజాభిమానాన్ని మరువను

### - లాయర్‌తో టీఎస్సార్



**నేను** భగవంతుడిని నమ్ముతాను. భగవంతుడు చెప్పిన ధర్మసూత్రాలను నమ్ముతాను. ఈ నేల మీద మనిషి శాశ్వతం కాదు. మనిషిగా మనం ఆచరించిన ధర్మమే శాశ్వతమవుతుంది. ధర్మం, దానం, ధ్యానం... నా జీవితంలో ఒక భాగమయ్యాయి. త్రికరణశుద్ధిగా మనం సమాజహితం కోరితే, ఆ సమాజమే మనల్ని విజయపథంలో నడిపిస్తుందంటారు నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి. ఎన్నికల గడువు ముంచుకొస్తుంది... ప్రచారంలో క్షణం తీరికలేకుండా తిరుగుతున్నారాయన. ఎంత తిరిగినా ఇంకా తిరగాల్సింది ఎంతోవుంది. ఇంత తీరికలేని సమయంలో కూడా 'లాయర్'తో ఆయన తన మనోభావాలను వెల్లడించారు.


లాయర్ :- ఇంతకాలం విశాఖపట్నంనే రాజకీయకేంద్రంగా మలచుకున్న మీరు ఈరోజు నెల్లూరుకు రావడానికి కారణం?

టీఎస్సార్ :- నెల్లూరు నా జన్మభూమి, విశాఖపట్నం నన్ను పెంచిన భూమి. విశాఖ, నెల్లూరు నాకు రెండుకళ్లు. మొన్నటివరకు నెల్లూరు లోక్‌సభ రిజర్వ్‌డ్‌లో వున్నందున నాకు పోటీచేసే అవకాశం రాలేదు. 2009లో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గారు పోటీ చేస్తారనుకుని ప్రయత్నించలేదు. కాని ఇప్పుడు నాకు మా పార్టీ అధిష్టానం ఈ అవకాశాన్ని కల్పించింది. నా జిల్లాకు సేవచేసుకునే సదావకాశాన్ని ఈ ఉపఎన్నికల రూపంలో పొందగలిగాను.

లాయర్ :- ఇన్నిరోజుల ప్రచారంలో మీరేం గ్రహించారు!

టీఎస్సార్ :- నెల్లూరుజిల్లాకు నేను చేయాల్సింది ఎంతోవుందని తెలుసుకున్నాను. ఇంతవరకు నేను ఈ జిల్లాలో ప్రజాప్రతినిధిని కాను. కేవలం ఈ జిల్లా వాసిని మాత్రమే. అయినా ప్రజలు తమ

(మిగతా 11వ పేజీలో)



PDF Compressor Free Version



జనవేత

# జనం గుండెల్లోనే వున్నాడు

**- వై.యస్.విజయమ్మ**

జలదంకి రోడ్‌షోలో ప్రసంగిస్తున్న వై.యస్.విజయమ్మ, పార్టీ గుర్తు ఫ్యాన్‌ను చూపుతున్న షర్మిల



సిబిఐ దాఖలుచేసిన కేసులో వైయస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.యస్. జగన్మోహన్‌రెడ్డి రిమాండ్‌ఖైదీగా జైలులో వుండడంతో ఆ పార్టీ అభ్యర్థుల ప్రచార బాధ్యతలను దివంగత నేత వై.యస్. రాజశేఖరరెడ్డి సతీమణి వై.యస్.విజయమ్మ స్వీకరించడం తెలిసిందే! ప్రచారంలో భాగంగా సోమవారం నెల్లూరు జిల్లాలో ఆమె పర్యటనకు అనూహ్యస్పందన లభించింది. ఏ ఊర్లో చూసినా ఇసుకేస్తే రాలనంతగా ప్రజలు ఆమె సభలకు హాజరయ్యారు. జగన్‌ను జైలు పాల్జేసినా, విజయమ్మను ఇబ్బందులు పెట్టినా వై.యస్. కుటుంబం పట్ల ప్రజలలో అంతకంతకు అభిమానం పెరిగిందేగాని, అణువంత కూడా తగ్గలేదనే విషయం విజయమ్మ రోడ్‌షోలతో తేలింది.

సోమవారం కందుకూరులో రోడ్‌షో ముగించుకున్న అనంతరం కావలి వద్ద జిల్లాలోకి ప్రవేశించారు. జలదంకి, కలిగిరి, ఆత్మకూరులలో రోడ్‌షో నిర్వహించారు. వింజమూరు బంగ్లాసెంటర్‌లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేసారు. అన్నిచోట్ల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి విజయమ్మ, ఆమె కూతురు షర్మిలల ప్రసంగాలను ఆసక్తిగా విన్నారు. వై.యస్. వున్నంతకాలం ఎప్పుడూ ఆయనతో కలిసి కనిపించడమే తప్ప, ఎప్పుడూ బయటకురాని విజయమ్మ ఇప్పుడు మండుటెండల్లో ప్రచారానికి రావడం ప్రజలను బాగా కదిలిస్తుంది. విజయమ్మ ప్రసంగం కూడా ప్రజలను ఆకట్టుకుంది. నా భర్త వై.యస్.రాజశేఖరరెడ్డి మరణించలేదని, జనం కోసం బ్రతికిన ఆయన ఈ రోజుకు కూడా ఆ జనం గుండెల్లోనే జీవిస్తున్నారని విజయమ్మ అన్నారు. భర్తను పోగొట్టుకున్న నేను ఈరోజు బిడ్డను జైలులో చూడాల్సి వస్తుంది. అయినా నాకు మీరున్నారనే ధైర్యం వుంది. పైనుండి మీ అభిమాననేత వై.యస్.రాజశేఖరరెడ్డి ఆశీస్సులున్నాయి. జగన్‌ను జైలులో పెడితే తమ ఆటలకు హద్దుండదని కాంగ్రెస్ నాయకులు భావించారు. ఈ ప్రజలకు అండగా నిలిచే వారుండరనుకున్నారు. జైలులో జగన్‌ను కలిసినప్పుడు... మనల్ని నమ్మి రాజీనామాలుచేసిన అభ్యర్థులకు, మన కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు మేమున్నామని ధైర్యం చెప్పమన్నారు. ఈ ప్రభుత్వంలో ఆగిపోయిన వై.యస్.ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని అమలు చేస్తామని భరోసా ఇవ్వమన్నాడు. జగన్ ఆలోచనలను మీ ముందుంచడానికే నేనొచ్చాను. మా మాట విననందుకే జగన్ జైలులో వున్నాడని ఆజాద్ వంటి నాయకులు చెబుతున్నారు. జగన్‌ను వేధిస్తున్నారనే విషయం వారి మాటల్లోనే అర్థమవుతుంది. జగన్‌కు అన్ని విషయాలలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి తోడునీడగా, ఒక మార్గదర్శకుడిలా వుంటున్నారు. మా కోసం ఆయన పదవీత్యాగం చేసారు. అలాగే ఉదయగిరి అభ్యర్థి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మా కోసం పదవిని వదులుకున్నాడు. వారిద్దరినీ ఆశీర్వదించండి. వై.యస్. ఆశయాలను నెరవేర్చే అవకాశం కల్పించండని ఆమె కోరారు.



విజయమ్మ సభకు ఇసుకవేస్తే రాలనంత జనం

షర్మిల మాట్లాడుతూ ప్రజలలో జగన్‌కున్న ఆదరాభిమానాలను దెబ్బతీయడానికి కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలు పడరాని పాట్లు పడుతున్నాయన్నారు. జగనన్నకు 14ఏళ్ల జైలు శిక్ష పడుతుందని సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అంటున్నారు. అయనేమన్నా న్యాయమూర్తా? జైలుశిక్షలు ఖరారు చేయడానికి అని ప్రశ్నించారు. మద్యం మాఫియా డాన్ బొత్స సత్యనారాయణ, పార్టీ టికెట్లేకాక హోల్‌సేల్‌గా కాంగ్రెస్‌కు తన పార్టీనే అమ్ముకున్న చిరంజీవికి - జగన్‌ను వేలెత్తిచూపే అర్హతలేదన్నారు. ఈ ఉపఎన్నికలలో ప్రజలిచ్చే తీర్పుకు ఢిల్లీ పెద్దల దిమ్మతిరగాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ రోడ్‌షోలలో ఆమె వెంట వైయస్సార్ కాంగ్రెస్ లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి విజయమ్మ, షర్మిలలు ఉదయగిరిలోని మేకపాటి ఇంజనీరింగ్ కాలేజీలో బసచేసి మంగళవారం ఉదయమే కడపకు బయల్దేరివెళ్లారు.



• దేశం నాయకులకు సవాల్

# నాయకత్వలోపం... అనైక్యత శాపం



**అంగట్లో అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లుంది జిల్లాలో తెలుగుదేశంపార్టీ పరిస్థితి. అది ఎన్టీఆర్ నిర్మించిన పార్టీ. ఆ పార్టీకి ఎన్టీఆర్ ఏర్పరచిన కేడర్ వుంది. కాని లీడర్ల కొరత ఆ పార్టీని వెంటాడుతుంది. గత రెండుదఫాలుగా వరుస ఓటములు, అధికారానికి దూరం కావడం, కనుచూపుమేరలో అధికారంలోకి రాగలమనే నమ్మకం లేకపోవడం, కేడర్‌ను బాగా కుంగదీస్తుంది. చంద్రబాబు నాయకత్వం పట్ల ప్రజలలో నమ్మకం సన్నగిల్లింది. యువరత్న బాలకృష్ణ వంటివారిలోనూ పసలేదని తేలిపోయింది. ఇక పార్టీ మనుగడ స్థానిక నాయకుల శక్తిసామర్థ్యాలమీదే ఆధారపడి వుండబోతుంది.**

తెలుగుదేశంపార్టీ నుండి వలసపోవాల్సిన వాళ్లు పోగా మిగిలిన వాళ్లు గట్టిగానే నిలబడివున్నారు. మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కంభం విజయరామిరెడ్డి వంటి నాయకులు సైతం ఇతర పార్టీలలోకి పోవడం, కోవూరులో బలంగా వున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 2009ఎన్నికలు కాగానే ప్లేటు ఫిరాయించడం వంటి పరిణామాలతో తెలుగుదేశం పార్టీ జిల్లాలోని పలు నియోజకవర్గాలలో నాయకత్వ సమస్యను ఎదుర్కొంటుంది. 2009లో రాష్ట్రమంతా కాంగ్రెస్ గెలిచినా మన జిల్లాలో మాత్రం కాంగ్రెస్ కంటే తెలుగుదేశం ఒక సీటు అదనంగా గెలిచింది. ఆ పార్టీ ఆరోజే ఎంత బలంగా వుందనేదానికి ఇది నిదర్శనం. ఆ తర్వాతకాలంలో పార్టీ క్రమక్రమంగా బలహీనపడుతూ వచ్చింది. పార్టీ రెండుసార్లు అధికారానికి దూరం కావడం, కొందరు నాయకులు పార్టీని వదిలిపోవడంతో కార్యకర్తల్లో హుషారు తగ్గింది. మొన్న కోవూరు ఉపఎన్నికల్లో స్థానికంగా నాయకుడు లేక సర్వేపల్లి ఇన్‌ఛార్జ్‌గా వున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోటీ చేయడం, తన సొంత నాయకత్వ సమర్ధతతో వై.యస్.జగన్ ప్రభంజనాన్ని గట్టిగా ఢీకొనడం తెలిసిందే! మరో రెండేళ్లలో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఆ ఎన్నికలపై చంద్రబాబు గంపెడాశలు పెట్టుకుని వున్నాడు. అంతకాలం పాటు లీడర్లను, కేడర్‌ను నిలుపుకోవాలంటే ప్రస్తుతం ఉపఎన్నికలు జరుగుతున్న నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీలలో సత్తా చాటాలి. మరి ఆ దిశగా జిల్లా తెలుగుదేశం నాయకులు అడుగులు వేస్తున్నారా?

కావలిని చూస్తే 2009లో తెలుగుదేశంపార్టీయే భారీమెజార్టీతో గెలిచింది. లోక్‌సభ అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డికి సొంత నియోజకవర్గం. అలాగే బీద సోదరులు నేతృత్వం వహిస్తున్న నియోజకవర్గం. వీరిద్దరూ కలిసి పనిచేస్తే పార్టీ పరిస్థితి మెరుగ్గా వుంటుంది. మరి ఎంతవరకు వాళ్లు తమ పనితనాన్ని చూపుతారో!

ఉదయగిరి అసెంబ్లీకి కూడా ఉపఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం కేడర్ ఇక్కడ ఉత్సాహంగానే వుంది. కంభం విజయరామిరెడ్డి పార్టీని వదిలి వెళ్లాక ప్రస్తుత అభ్యర్థి బొల్లినేని రామారావు మొత్తం బాధ్యతలు మోస్తున్నారు. ఆయనకు రాజకీయాలు కొత్త.. ఎన్నికలలో పోటీ చేయడం మొదటిసారి. ఆయన బోణీ ఎలా వుంటుందో చూడాలి!

చుక్కాని లేని నావలా తయారైంది ఆత్మకూరు తెలుగుదేశంపార్టీ. మాజీఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు పార్టీని వదిలి వెళ్లాక కేడర్ చెల్లాచెదురయ్యింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా గూటూరు కన్నబాబు వున్నప్పటికీ కొమ్మి లక్ష్మయ్యలాగా అన్నింటికీ ముందుండి నడవలేదు. దీంతో సహజంగానే నియోజకవర్గంలో పార్టీ బలహీనంగా కనిపిస్తుంది. కోవూరులో పార్టీ పరిస్థితి ఏ మాత్రమనేది మొన్నటి ఉపఎన్నికలలోనే తెలిసింది. మొన్న ఎన్నికలలో పార్టీ తరపున పోటీచేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇప్పుడు కూడా కోవూరు బాధ్యతలు చూస్తున్నారు. మొన్న ఉపఎన్నికలలో ఓడినా ఓట్లరూపంలో పార్టీ పరువు నిలబెట్టారు. మరి ఇప్పుడు కూడా ఆయన ఆ స్థాయిలోనే ఓట్లు సంపాదిస్తారో లేదో చూడాలి.

నెల్లూరు నగరం, గ్రామీణ నియోజకవర్గాలలో చంద్రబాబు పుణ్యమా అని తెలుగుదేశంపార్టీ దిక్కుదిశాణం లేకుండాపోయింది. కేవలం రమేష్‌రెడ్డి మీద వున్న కోపంతో చంద్రబాబు నెల్లూరులో పార్టీ మనుగడనే దెబ్బతీసాడు. 1998, 2004 ఎన్నికలలో ఇక్కడ తెలుగుదేశం పార్టీనే ఆయన పోటీకి పెట్టలేదు. 2009 ఎన్నికలలో నెల్లూరురూరల్‌లో తెలుగుదేశంకు మంచి కేడర్ వున్నప్పటికీ సీపీఎంకు ఆ సీటు వదిలేసాడు. నెల్లూరు నగరంలో అవుట్‌డేటెడ్ అన్నట్లుగా వున్న రమేష్‌రెడ్డిని నిలబెట్టడంతో ఆయన మూడో స్థానంలోకి పోవడం జరిగింది. ఈ రెండు చోట్ల పార్టీ తలరాత ఇంత రోతగా తయారుకావడానికి ప్రధానకారకుడు చంద్రబాబే! ఇప్పటికీ ఈ రెండు నియోజకవర్గాలలో బాధ్యత తీసుకునే సరైన నాయకత్వం లేదు. మరి నాయకత్వమే ఇంత అధ్వాన్నంగా అఘోరిస్తే రేపు ఓట్లేమాత్రం వస్తాయో?

జిల్లాలో తెలుగుదేశంకు ఓటున్నా దానిని సద్వినియోగం చేసుకోగల నాయకత్వం కొరవడిందన్నది నిర్వివాదాంశం.

PDF Compressor Free Version





## బ్రదర్స్...
# అదుర్స్ అనిపిస్తారా!



- కాంగ్రెస్‌లో వారే కీలకం
- వారిదే టీఎస్సార్ భారం

*ప్రస్తుతం జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి వున్న పెద్ద నాయకులు, గట్టి నాయకులు ఆనం సోదరులే! జిల్లాలో కాంగ్రెస్‌పార్టీని ముంచినా, తేల్చినా ఇక ఆ ఘనత ఆనం బ్రదర్స్‌కే దక్కబోతుంది. కాంగ్రెస్‌లో ఇంతకుమించి కీలకమైన నాయకులు ఎవరూ లేరు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ప్రాభవానికి ఇక పూర్తిగా తెరపడ్డట్లే! జిల్లా కాంగ్రెస్ మొత్తం ఆనం హస్తాల్లోకి పోయింది. పార్టీపరంగా జిల్లాలో జరిగే ప్రతి కార్యక్రమం కూడా ఆనం సోదరుల కనుసన్నలలో జరగాల్సిందే!*

రాజకీయాలు ఆనం సోదరులకు గ్రైప్‌వాటర్‌తో తాగించిన విద్య. పసితనంలో అందరూ అమ్మా, అవు అనే పదాలు నేర్చుకుంటే, వీళ్లు మాత్రం రాజకీయాలు నేర్చుకున్నారు. వై.యస్. వుండగా ఆయనకు ముఖ్యఅనుచరులుగా మసలుకున్న ఈ సోదరులు ఆయన మరణానంతరం జగన్‌కు కొంతకాలం వెన్నుదన్నుగా నిలిచారు. వై.యస్. వారసుడిగా జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలంటూ నినదించిన వారిలో ఆనం వివేకానందరెడ్డి ముందువరుసలో నిలిచారు. ఆ తర్వాత ఏమైందో ఏమో గాని అదే ఆనం వివేకానందరెడ్డి ఇప్పుడు జగన్ మీద రాళ్లు విసరడంలో మొదటివరుసలో వుంటున్నారు. రాష్ట్రంలో జగన్ గాలి బలంగా వుందని తెలిసినా, జగన్‌ను కాదని, జగన్‌తోనే కయ్యానికి కాలు దువ్వారు ఈ సోదరులు. అంతేకాదు, తమ మనసుల్లో నుండి తమ కార్యక్రమాల్లో నుండి వై.యస్. జ్ఞాపకాలను సైతం తుడిచిపెట్టారు. కాంగ్రెస్ అధిష్టానానికి వీరవిధేయులుగా ముద్రపడ్డారు.

ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలలో కాంగ్రెస్‌కు చావుదెబ్బ తగిలింది. కాని నెల్లూరులో మాత్రం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వాకాటి నారాయణరెడ్డిని గెలిపించడంలో ఆనం సోదరులే కీలకపాత్ర పోషించారు. ఎమ్మెల్సీ ఎన్నికలంటే ప్రజాప్రతినిధులు ఓటర్లు. కాబట్టి ఆనం సోదరులు సక్సెస్ కాగలిగారు. కాని ప్రజలే ఓటర్లుగా వున్న కోవూరు ఉపఎన్నికలకొచ్చేసరికి ఆనం సోదరుల ప్రయత్నాలు ఫలించలేదు. కోవూరులో అభ్యర్థిని నిలబెట్టడం, ప్రచార బాధ్యతలు, ఇతర వ్యవహారాలంతా వాళ్లే చూసారు. అయితే పాతిక వేలకు దాటదనుకున్న ఓట్లు 40వేలకు దాటాయంటే అది కొంతవరకు ఆనం బ్రదర్స్ కృషి ఫలితమే!

ప్రస్తుతం నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీలలో కూడా పార్టీ బాధ్యతల్ని వాళ్లే చూస్తున్నారు. లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలుంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా నాలుగు అసెంబ్లీలకు వాళ్లే ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. కందుకూరులో వీళ్లు వేలుపెట్టరు. ఎందుకంటే అది మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి నియోజకవర్గం. కావలిలో కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఇన్‌ఛార్జ్‌గా వున్నప్పటికి ఎంతోకొంత ఆనం సోదరుల ప్రమేయం లేకుండా పోదు. కోవూరులో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డిలు బాధ్యతలు చూస్తున్నారు కాబట్టి వీళ్లు వేలుపెట్టేది తక్కువే! నెల్లూరు నగరంలో ఎమ్మెల్యేగా ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి వున్నప్పటికి పెత్తనం ఆనం వివేకాదే వుంటుంది. నగర కాంగ్రెస్‌కు ఆయన పాతకాపు. నగరంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇప్పటికీ వివేకా అధ్వర్యంలోనే నడుచుకుంటుంటారు. ఇక నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆయనే కాబట్టి, పెత్తనం మొత్తం ఆయనదే! ఆత్మకూరుకు రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే. కాబట్టి అక్కడ పార్టీ బాధ్యతలు ఆయనవే! ఉదయగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డే అయినా, పార్టీ ఇన్‌ఛార్జ్ మాత్రం ఆనం రామనారాయణరెడ్డే! కాబట్టి దాదాపు నెల్లూరు లోక్‌సభ నాయకత్వం అంతా ఆనం సోదరుల చేతుల్లో వుంది. కాంగ్రెస్ అభ్యర్థులను పాలముంచినా, నీటముంచినా ప్రధాన బాధ్యత వారిదే!

## ఆజాద్ రోడ్‌షోకు
# అనూహ్యస్పందన



నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డికి మద్దతుగా 4వ తేదీ కేంద్రమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జ్ గులాం నబీ ఆజాద్ నిర్వహించిన రోడ్‌షోకు ప్రజల నుండి ముఖ్యంగా మైనార్టీల నుండి అనూహ్యస్పందన లభించింది. నెల్లూరులోని డైకస్‌రోడ్డు సెంటర్ నుండి రోడ్‌షో మొదలై జెండావీధి, పెద్దబజార్, బార్కాస్ సెంటర్‌లలో సాగింది. ముస్లింసోదరులు ఎక్కువుగా నివసించే సందుల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు ముస్లిం సోదరులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులనుద్దేశించి ఆజాద్ మాట్లాడుతూ దేశంలో ఎన్ని పార్టీలున్నా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేసింది కాంగ్రెస్‌పార్టీ ఒక్కటేనన్నారు. ముస్లింలకు కర్నాటకలో 4శాతం రిజర్వేషన్లు వుంటే తాము 5శాతానికి పెంచడానికి కృషి చేసామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ మతోన్మాద బీజేపీతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుందని, వైయస్సార్ కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనన్నారు. మీకు సేవ చేసుకోవాలని వచ్చిన మంచి వ్యక్తి, నిజాయితీపరుడు సుబ్బరామిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

ఈ రోడ్‌షోలో ఆయన వెంట పీసీసీ అధ్యక్షులు బొత్స సత్యనారాయణ, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎంపీ లగడపాటి రాజగోపాల్, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అభివృద్ధి శూన్యం
## - వంటేరు

రాష్ట్ర ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు నెల్లూరు తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి. ఉపఎన్నికల నేపథ్యంలో ఆయన 4వ తేదీ ఆత్మకూరులో రోడ్‌షో నిర్వహించారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఆత్మకూరు ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో మంచినీరు దొరకటం లేదుకానీ, మద్యం మాత్రం ఏరులై ప్రవహిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఆత్మకూరు మేజర్ పంచాయితీ నుంచి పురపాలక హోదాకు పెంచి సంవత్సరం గడుస్తున్నా ఆ ఛాయలు పట్టణంలో ఎక్కడా కనిపించటంలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.



మేకపాటి సోదరులు అభివృద్ధి నిరోధకులన్నారు. కోటానుకోట్ల రూపాయల లావాదేవీలతో వ్యాపారం చేస్తూ, కాంగ్రెస్‌పార్టీతో విభేదించి వైయస్ జగన్‌తో మెలుగుతున్నారన్నారు. వీరి రాజకీయాలు వారి గ్రామానికి కూడా సరిపోవని, కేవలం తమ ఉనికిని నిలుపుకునేందుకు, జగన్ కంపెనీల్లో అనధికారికంగా పెట్టిన కోటానుకోట్ల రూపాయల పెట్టుబడుల కారణంగానే వైయస్సార్సీ తీర్థంపుచ్చుకొని, ఉపఎన్నికలకు కారకులయ్యారని తీవ్రంగా విమర్శించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి 60ఏళ్ల అనంతరం జన్మభూమి గుర్తొచ్చిందని, ఎందువల్లనో నెల్లూరుజిల్లా ప్రజలకు వివరించవలసిన అవసరంలేదు, వారికి అన్నీ తెలుసన్నారు. అభివృద్ధి నిరోధకులైన వైయస్సార్సీ పార్టీకి చెందిన మేకపాటి సోదరులను, ఎటువంటి అభివృద్ధి పనులూ చేయకుండా కాలం గడిపేస్తున్న కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీలో వున్న తిక్కవరపు సుబ్బరామిరెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించండని ప్రజలకు పిలుపునిచ్చారు.

రోడ్‌షోలో ఆయనతో పాటుగా తెలుగుదేశం ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌చార్జీ గూటూరి కన్నబాబు, సిపిఐ జిల్లా అధ్యక్షుడు వి.రామరాజు, ఆత్మకూరు మండల దేశంపార్టీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సిపిఐ రైతుసంఘం కార్యదర్శి బలిజపల్లి వెంకటేశ్వర్లు, ఏఐయస్‌యఫ్ జిల్లా అధ్యక్షుడు లీలామోహన్, దేశం సిపిఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# మేధావులు జోక్యంచేసుకోండి



సమావేశంలో ప్రసంగిస్తున్న వంటేరు వేణుగోపాలరెడ్డి


రాజకీయవ్యవస్థలో మార్పురావాలంటే ఓటువేసి గమ్మున కూర్చునకుండా మేధావులు వ్యవస్థలోకి చొచ్చుకువచ్చి జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు, తెలుగుదేశం నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 3వ తేదీన ఆయన వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చదువుకున్నవారు, మేధావులు కలిసికట్టుగా కృషిచేస్తే తప్ప ఎన్నికలలో సంస్కరణలు చోటుచేసుకొనే అవకాశం లేదన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రజలకవసరమైన, అనుసరణీయమైన, మంచి పాలననందించేందుకు కట్టుబడి వుందన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను, రాష్ట్ర సన్నచిన్నకారు రైతులను దోచుకున్న వారు ఇప్పుడు తిరిగి కంటినీటితో, కపటప్రేమతో వారినే ఓట్లు అడగటం ఎంత వరకు సమంజసమో మేధావులు, చదువుకున్నవారు, ఆలోచించగలిగిన వారు ఒక్కసారి ఆలోచించండని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్న వారిని సిబిఐ గుర్తించి జైలుకు పంపితే, రాష్ట్రబంద్ నిర్వహించి విధ్వంసాలు సృష్టించటం దారుణమని, ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రజలు గుర్తిస్తూనే వున్నారని ఆయన వివరించారు.

మద్యం లేకుండా ఎన్నికలు జరిగే పరిస్థితి లేదా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ మద్యం లేకుండా ఉపఎన్నికలలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వైయస్సార్సీ పార్టీలు మద్యం పంపిణీ చేయకుండా ఉపఎన్నికలలో పాల్గొనేందుకు సిద్ధంగా వున్నారా? అంటూ సవాల్ విసిరారు. ఉపఎన్నికలలో కోటీశ్వరులు డబ్బును నదిలా ప్రవహింపజేస్తున్నారని, మద్యం కూడా వరదలైపారుతుందని ఆయన వెల్లడించారు.

ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బెజవాడ ఓబులరెడ్డి, మోడరన్‌స్కూల్ అధినేత వాకాటి విజయకుమార్‌రెడ్డి, అసోసియేషన్ కార్యనిర్వాహక బాధ్యులు ఎస్.రాఘవేంద్రశెట్టి, నలుబోలు బలరామయ్యనాయుడు, డా॥ అంకిరెడ్డి, డి.రమణయ్య, పీరిశెట్టి హజరత్‌బాబు, మనోహరరెడ్డి, దొర్నాల హరిబాబు, జి.వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version






## ఇంత బరితెగింపా?

దేశంలో అవినీతిని చట్టబద్ధం చేసారనిపిస్తుంది. డబ్బులతో దేన్నయినా కొనవచ్చుననే పరిస్థితులొచ్చాయి. ఈ దేశంలో అన్ని వ్యవస్థలను కొనే పరిస్థితులొచ్చాయి. అంతో ఇంతో గౌరవమున్న న్యాయ వ్యవస్థపై కూడా ఇప్పుడు నమ్మకం పోయింది. గాలి జనార్ధన్‌రెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు 15కోట్లు లంచం తీసుకున్న న్యాయమూర్తి సంఘటన న్యాయవ్యవస్థకే కళంకం తెస్తుంది. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు.

సి.రాజీవ్, నెల్లూరు.

## నీచ సంస్కృతి

ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలను చూస్తుంటే రోతకలుగుతుంది. ప్రతి అంశాన్ని స్వార్థానికి వాడుకోవాలని చూస్తున్నారు. చనిపోయిన మనుషులను సైతం కుళ్ళు రాజకీయాల్లోకి లాగుతున్నారు. రాజకీయాలలో తామేం చేసాము, చేయబోతున్నామనేది ప్రధానంగా చెప్పుకోవాలి గాని, ఎప్పుడూ ఇతరులపై బురద చల్లే ప్రయత్నాలు మంచివి కావు.

పట్నం సుందరరావు, తడ.

## చిరుకు అంత సీన్ లేదు

జగన్‌ను అవినీతిపరుడంటూ చిరంజీవి విమర్శిస్తున్నారు. వందల కోట్ల రూపాయలకు, రాజ్యసభ పదవికి తన పార్టీని కాంగ్రెస్‌కు అమ్మేసుకున్న చిరంజీవికి జగన్‌ను వేలెత్తిచూపే అర్హతలేదు. 2009ఎన్నికలలో ప్రజారాజ్యం పార్టీ టిక్కెట్లను కోట్ల లెక్కన అమ్ముకున్న చిరంజీవి అవినీతి గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది.

భువనగిరి మధుసూదన్, నెల్లూరు.


## వింత పోకడ

రాష్ట్ర ప్రజలలో వింత పోకడ ఒకటి ఉంది. ఒకడు ఏదంటే ఇంకొకడు అదే అంటాడు. ఇప్పుడు జగన్ విషయంలో అదే జరుగుతుంది. జగన్ ఎంత ఆస్తి మింగితే మాకేంటి, తినని నాయకుడు రాజకీయాల్లో ఎవరన్నా ఉన్నారా? అనే వాదనలు ఇప్పుడు ఎక్కడబట్టినా వినిపిస్తున్నాయి. దొంగ ఎవరైనా దొంగే. కాకపోతే జగన్ మంచి దొంగ.

జె.యస్.కె, నెల్లూరు.

# 'ప్రభా'తం

## అంగట్లో (అ)న్యాయం



**న్యాయవ్యవస్థలోని వారే కాదు, న్యాయస్థానాలను నమ్ముకున్నవారు సైతం తలదించుకునే దుర్మార్గపు సంఘటన ఇది. డబ్బుంటే భారతదేశంలో ఏదైనా సాధ్యమేనని నిరూపించింది ఓ న్యాయమూర్తి తనను తానుగా అమ్ముడుపోయిన ఘటన. న్యాయవ్యవస్థపై వున్న నమ్మకాన్ని సన్నగిల్లేలా చేసింది.**

కంచె చేనును మేసింది... బిడ్డే తల్లిని అమ్మేసాడు... కాపలాదారుడే దొంగయ్యాడు... న్యాయాన్ని కాపాడుతానంటూ, రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటానంటూ, నిష్పాక్షికతతో తీర్పుచెబుతానంటూ ప్రమాణం చేసిన న్యాయమూర్తే న్యాయాన్ని నిలువునా అమ్మేసాడు. కోట్ల రూపాయలకు తన విద్యుక్త ధర్మాన్ని అమ్ముకున్నాడు. న్యాయదేవత చేతిలోని త్రాసులో ఓవైపు కరెన్సీ కట్టలను పేర్చగా రెండో వైపు న్యాయంకు మంచి రేటు వచ్చింది. ఇప్పుడు న్యాయం కూడా అంగట్లో వస్తువే! కోట్లు ఖర్చుపెట్టుకోగల స్తోమత వుంటేచాలు న్యాయదేవత కళ్లకు కట్టిన గంతలను మరింతగా బిగించి చట్టాలను మనకు అనుగుణంగా మలచగల చుట్టాలు న్యాయాన్ని కాపాడాల్సిన న్యాయమూర్తుల్లోనూ వున్నారనే కఠోర సత్యం రాష్ట్రాన్నే కాదు, భారతజాతినే నివ్వెరపోయేలా చేసింది. డబ్బుంటే భారతదేశంలో కొనలేనిది అంటూ ఏదీలేదనే నగ్నసత్యం మరోసారి వెల్లడైంది. కరెన్సీకట్టలకు కోర్టులోని న్యాయదేవతను సైతం అమ్మేసే న్యాయమూర్తి మహాశయులున్నారని లోకం తెలుసుకోవడానికి కారణమైన మైనింగ్ మాఫియా కింగ్ గాలిజనార్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు చెప్పుకోవచ్చు.

ఒక నిందితుడు... ఒక రౌడీ షీటర్... ఒక మీడియా వ్యక్తి... ఒక మాజీ న్యాయమూర్తి.... బాధ్యతలు నిర్వహిస్తున్న మరో న్యాయమూర్తి... ఇదొక ముఠా. జైలులో రిమాండ్‌ఖైదీగా వున్న నిందితుడికి బెయిల్ ఇవ్వడానికి కుదిరిన బేరం ఖరీదు 60కోట్లు. వీరిలో రిస్క్‌చేసి బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తి 15 కోట్లు తీసుకుంటే మిగతా డబ్బును ఈ ముఠాలోని మిగిలిన వాళ్లు పంచుకుంటారు. ఇదీ ఒప్పందం.

ఓబుళాపురం మైనింగ్ అక్రమాలలో ప్రధాననిందితుడు గాలి జనార్ధన్‌రెడ్డిని సిబిఐ అరెస్ట్‌చేసి సిబిఐ కోర్టులో హాజరుపరచడం, ఆయనకు రిమాండ్ విధించడం జరిగిపోయాయి. జైళ్లోవున్న తొలినాళ్లలో ఆయన బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నా న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ వచ్చారు.

అయితే ఇటీవల సిబిఐ కోర్టులను మూడుగా విభజించారు. గాలి జనార్ధన్‌రెడ్డి కేసు నడుస్తున్న సిబిఐ కోర్టుకు అంతకుముందున్న నాగమారుతీశర్మ బదిలీ కాగా ఏసిబి కోర్టు జడ్జిగా వున్న పట్టాభిరామారావు సిబిఐ కోర్టు న్యాయమూర్తిగా వచ్చారు. దీంతో ఇక్కడినుండే గాలి జనార్ధన్‌రెడ్డికి బెయిల్ ఇప్పించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. గాలి సోదరులు రంగంలోకి దిగారు. న్యాయాన్ని కొంటామంటూ బేరం పెట్టారు. న్యాయమూర్తులతో సీనియర్ న్యాయవాదులకు ఎప్పుడూ సన్నిహిత సంబంధాలుంటాయి. సీనియర్ న్యాయవాదుల ద్వారా పట్టాభిరామారావు వద్ద బేరం జరిగింది. మాజీన్యాయమూర్తి చలపతిరావు ఈ బేరం కుదర్చడంలో కీలకపాత్ర పోషించగా, హైద్రాబాద్‌కు చెందిన రౌడీషీటర్ యాదగిరి రావు కూడా తనవంతు సహకారం అందించారు. రాష్ట్రానికి చెందిన న్యాయశాఖ మంత్రి కూడా వీరికి సహకరించారనే ఆరోపణలున్నాయి కాని అదెంతవరకు నిజమో సిబిఐ విచారణలో తేలాల్సివుంది.

అయితే గాలి బెయిల్ ప్రయత్నాలపై సిబిఐ ముందుగానే పసిగట్టి నిఘావేసింది. గాలి అరెస్టయ్యాక బళ్లారి నుండి మన రాష్ట్రానికి లారీలో దాదాపు 4కోట్ల రూపాయలు తరలిస్తుండగా గుంతకల్ వద్ద పోలీసులు పట్టుకోవడం, అది గాలికి సంబంధించిన డబ్బేనని నిర్ధారించుకోవడం జరిగింది. అప్పటినుండి సిబిఐ తీవ్రంగా నిఘావేసింది. పట్టాభి రామారావు సిబిఐ జడ్జిగా వచ్చాక బెయిల్ ప్రయత్నాలు ముమ్మరమయ్యాయనే విషయాన్ని సిబిఐ పసిగట్టింది. పట్టాభిరామారావు కొడుకు టి.రవిచంద్ర, మాజీన్యాయమూర్తి చలపతిరావు, రౌడీషీటర్ యాదగిరిరావు, సీనియర్ న్యాయవాదులు హైద్రాబాద్‌లోని ఓ స్టార్ హోటల్ సమావేశంకావడం, బేరం కుదుర్చుకోవడం వంటి విషయాలన్నీ సిబిఐ దృష్టికి వచ్చాయి. ఈ విషయాలను సిబిఐ అధికారులు ఎప్పటికప్పుడు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి మదన్ బి లోకూర్ దృష్టికి తీసుకెళ్లారు. సిబిఐ అధికారులకు ఆయన పూర్తిగా సహకరించి ఆధారాలతో నిందితులను పట్టుకునేలా చూడమని చెప్పారు. అనుకున్నట్లే జడ్జి పట్టాభి రామారావుకు డబ్బు చేరింది. ఆయన కొడుకు రవిచంద్ర బినామీ పేర్లతో ఈ డబ్బును బ్యాంకు లాకర్‌లలో వుంచారు. గత నెల 11వ తేదీన గాలి బెయిల్ పిటిషన్ తన వద్దకు విచారణకు రాగా న్యాయమూర్తిగా వున్న పట్టాభి రామారావు బెయిల్ మంజూరు చేసారు.

వందలకోట్ల అక్రమమైనింగ్ కేసులో గాలికి బెయిల్ మంజూరు కావడంపై అప్పట్లో న్యాయ కోవిదులు విస్మయం వ్యక్తం చేసారు. అయితే గాలికి ఇక్కడ బెయిల్ వచ్చినా కర్నాటక సిబిఐ మాత్రం వెనువెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపింది. గాలికి బెయిల్ రాగానే సిబిఐ అధికారులు తమ దర్యాప్తు ముమ్మరం చేసారు. గత నెల 26వ తేదీకి ముందే అనుమానితులుగా వున్న వారందరి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వారి వద్ద వున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. 26వ తేదీన వీరందరిని సిబిఐ కార్యాలయానికి తీసుకెళ్లి విచారించడంతో మొత్తం వ్యవహారమంతా వెలుగులోకి వచ్చేసింది.

ఒక్క విషం చుక్క చాలు కడివెడు పాలను కలుషితం చేయడానికి... ఒక్క కళంకిత న్యాయమూర్తి చాలు... న్యాయవ్యవస్థనే అప్రతిష్టపాల్జేయడానికి. ఈ దేశంలో అన్ని వ్యవస్థలు పూర్తిగా పాడైపోగా, దారితప్పుతున్న వ్యవస్థలను కన్నెర్రజేసి గాడిలో పెడుతున్నది న్యాయవ్యవస్థే! ఇలాంటి న్యాయమూర్తుల వల్ల న్యాయవ్యవస్థపై వున్న గౌరవం, నమ్మకం కూడా పోయే ప్రమాదముంది.

## 'అంతర్'జాతీయం

- ఈజిప్ట్ మాజీ నియంత హోస్నీ ముబారక్‌కు కైరో క్రిమినల్ కోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. ముబారక్, ఆయన హయాంలో హోంమంత్రిగా పనిచేసిన హబీబ్ అల్ అల్డీలకు జీవితఖైదు విధించింది. ఈ శిక్ష క్రింద వీరిద్దరూ 25ఏళ్లు కారాగార వాసం అనుభవించాలి.
- అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో వున్న ఒబామా, మిట్ రోమ్నీల మధ్య హోరాహోరీ పోరు నడుస్తుందని సిఎన్ఎన్-ఓఆర్‌సి ఇంటర్నేషనల్ సంయుక్త సర్వేలో తేలింది. వారిద్దరి విజయావకాశాలు చెరిసమంగావున్నట్లు సర్వేలో తేలింది.
- క్రికెట్ కెరీర్ ముగిసిన తర్వాత ఆర్మీకి సేవలందిస్తానని భారత క్రికెట్ కెప్టెన్ ఎం.ఎస్.ధోనీ చెప్పారు. ఇటీవల ఆయన గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో జమ్మూ కాశ్మీర్‌లోని ఆర్మీక్యాంపులను సందర్శించారు.
- అవినీతికి వ్యతిరేకంగా ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సామాజిక ఉద్యమనేత అన్నాహజారే, యోగా గురువు బాబా రాందేవ్‌లు ఒకే వేదికపై ఒకరోజు దీక్ష నిర్వహించారు.
- నైజీరియాలోని లాగోస్ పట్టణంలో ఓ భవనంపై విమానం కూలి 150మంది మరణించారు. సాంకేతిక కారణాలతోనే ఈ విమానం కూలిపోయినట్లు తెలుస్తుంది.
- రాజ్యసభసభ్యుడిగా సచిన్ టెండూల్కర్ సోమవారం ప్రమాణస్వీకారం చేసారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ హమీద్ అన్సారీ ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది.
- యూపిఏ తరఫున రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపికచేసే బాధ్యతను సోనియాగాంధీకి అప్పగిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తీర్మానించింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నిర్ణయాన్ని కూడా సోనియాగాంధీకే అప్పగించారు.
- భారత్‌లో చైనాపౌరులు పర్యటించవద్దని ఆ దేశం తమ పౌరులకు హెచ్చరికలు జారీచేసింది. ఇటీవల చైనా వస్తువులను దిగుమతి చేసుకోవద్దని భారత ప్రభుత్వం వ్యాపారులకు హెచ్చరికలు జారీచేసింది. దీనికి ప్రతీకారంగానే చైనా ఈ హెచ్చరికలు చేసినట్లు తెలుస్తుంది.
- నౌకాదళ ప్రధానాధికారిగా దేవేంద్రకుమార్ జోషి నియమితులుకానున్నారు. ప్రస్తుతం ఆయన పశ్చిమ నౌకాదళ ముఖ్యఅధికారిగా వున్నారు. ఈ నెల 31న నౌకాదళ ప్రధానాధికారిగా వున్న నిర్మల్‌వర్మ పదవీవిరమణ చేయనుండడంతో ఆయన స్థానంలో జోషి పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- అత్యధిక స్థానాలు మావే! - చంద్రబాబు ధీమా.
*వ్యాఖ్య :- రెండో స్థానంలోనా? మూడో స్థానంలోనా?*

వార్త :- కాంగ్రెస్ పాలన అవినీతిమయం. - సిపిఐ నారాయణ.
*వ్యాఖ్య :- నీతివంతమైన పాలన ఇచ్చే పార్టీ ఏదన్నా వుంటే చెప్పండి.*

వార్త :- మాచర్లలో బోర్‌వెల్ నుండి కిరోసిన్.
*వ్యాఖ్య :- ఊరికో బోర్‌వెల్ ఇలాంటిది పడితే చాలు.*

వార్త :- పెట్రోల్‌పై రూ.2 తగ్గింపు.
*వ్యాఖ్య :- ఒంటి నిండా వాతలు పెట్టి ఒకచోట మందు రాసినట్లుంది.*

వార్త :- ప్రజల్లో అసహనం పెరుగుతుంది. - ప్రధాని.
*వ్యాఖ్య :- మీ పాలనలోనే అది మరీ ఎక్కువైంది.*

వార్త :- ప్లీజ్... ప్రచారానికి రావొద్దు. - కాంగ్రెస్ పెద్దలకు అభ్యర్థుల విజ్ఞప్తి.
*వ్యాఖ్య :- కాంగ్రెస్ నాయకులు ఎంత ఎక్కువగా తిరిగితే జగన్‌కు అంత మేలన్న మాట!*

వార్త :- ఐదుగురు మంత్రులను తొలగిస్తారా... లేదా? - సీఎంకు శంకరరావు హెచ్చరిక.
*వ్యాఖ్య :- పదవిలోంచి తీసేసినా ఆయనకు మీ పోరు తప్పలేదే... పాపం.*

వార్త :- రూ.36కి పెరిగిన హెరిటేజ్ పాలధర.
*వ్యాఖ్య :- తెలుగుదేశం ఎన్నికల ప్రచారం కోసం పెనాల్టీ ఏమో!*

వార్త :- పార్టీలు మారితే చరిత్రహీనులే! - చంద్రబాబు.
*వ్యాఖ్య :- ఈ లెక్కన మీరు చరిత్రహీనులైనట్లేనా?*

వార్త :- కాంగ్రెస్‌లో వుంటే సీఎం అయ్యేవాడే! - జగన్‌పై ఆజాద్ సంచలన ప్రకటన.
*వ్యాఖ్య :- కాంగ్రెస్‌లో లేదుకాబట్టేనా ఈ కేసులు?*

వార్త :- పెట్రోల్ భారం రాష్ట్రాలదే. - ప్రణబ్.
*వ్యాఖ్య :- పెంచేది మీరు... బాధ్యతవారికా?*

వార్త :- వై.యస్. కష్టంతోనే కాంగ్రెస్‌కు అధికారం. - విజయమ్మ.
*వ్యాఖ్య :- కష్టం ఆయనది... అదృష్టం మన్మోహన్‌సింగ్, కిరణ్‌లది.*

PDF Compressor Free Version



## నెల్లూరు కబుర్లు

### అగ్రనేతలను దించిన టీఎస్సార్!

ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో కేంద్రమంత్రిగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా పనిచేసిన యం.వెంకయ్యనాయుడు ఈ జిల్లాకు జాతీయ స్థాయి అగ్రనేతలను తీసుకువచ్చారు. వాజ్‌పేయి, అద్వానీ, నరేంద్ర మోడీ, యశ్వంత్ సిన్హా, రమణసింగ్, శివరాజ్‌సింగ్‌చౌహాన్, యడ్యూరప్ప... ఇలా ఒకరేమిటి అటు రాజకీయనాయకులు, పారిశ్రామిక, క్రీడా, సినీ దిగ్గజాలనెందరినో ఆయన నెల్లూరుకు తీసుకురావడం జరిగింది.

ఇప్పుడు నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా టి.సుబ్బరామిరెడ్డి వచ్చినందువల్ల కాంగ్రెస్ అగ్రనాయకులు నెల్లూరుకు తరలివచ్చారు... వస్తున్నారు. ఆజాద్, కిరణ్, బొత్స, రేణుకాచౌదరి, పురంధరేశ్వరి, ఉండవల్లి అరుణ్‌కుమార్, లగడపాటి రాజగోపాల్, వి.హెచ్.హనుమంతురావు... ఇలా ఎందరో కాంగ్రెస్ నాయకులు నెల్లూరును చుట్టారు.

### సభ పుణ్యమా అని స్థలం బాగయ్యింది

ఈ నెల 3వ తేదీన సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, గులాంనబీ ఆజాద్, చిరంజీవి వంటి నాయకులు పాల్గొన్న బహిరంగ సభను నెల్లూరు మినీబైపాస్‌లోని శ్రీహరినగర్ వద్ద ఏర్పాటు చేయడం తెలిసిందే! మామూలుగా అయితే వి.ఆర్.సి గ్రౌండ్‌లో ఇలాంటి బహిరంగసభలు నిర్వహించేవాళ్లు. కాని ప్రస్తుతం విఆర్‌సి గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నందువల్ల మినీబైపాస్‌లో బహిరంగసభ పెట్టారు. ఇక్కడ శ్రీహరినగర్ లేఅవుట్‌లోని స్థలంతో పాటు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంకు చెందిన స్థలాన్ని చదునుచేసి దీన్ని పెద్ద మైదానంగా మార్చారు. అంతకుముందు ఈ ప్రాంతం కరకంపచెట్లతో చిట్టడివిని తలపిస్తుండేది. సీఎం సభ పుణ్యమా అని ఈ ప్రాంతం క్లీనయ్యింది. వేణుగోపాలస్వామి ఆలయం స్థలంలో కల్యాణమండపాల నిర్మాణానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. పనిలో పనిగా అందుకోసమే ఈ స్థలాన్ని చదును చేయించారనిపిస్తుంది.

### జైన్ ఉత్సవాలు

నెల్లూరు మండపాలవీధిలో గల జైన్ దేవాలయంలో 14వతేదీ నుండి 23వతేదీ వరకు భారీగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవకమిటీ అధ్యక్షులు శాంతిలాల్‌జైన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు జైన్ ఆధ్యాత్మిక గురువులు 10వతేదీ నగరానికి విచ్చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 22వతేదీ ఉత్సవాలలో ముఖ్యమైన విగ్రహాప్రతిష్ట, కుంభాభిషేకంలు ఘనంగా జరుగుతాయన్నారు. నెల్లూరు నగరంలోని భక్తుల కుటుంబాలే కాకుండా దేశవ్యాప్తంగా వున్న వారంతా విచ్చేయాలని కోరారు.

### వాత్సల్యలో ముగిసిన "యోగా" శిక్షణ

నెల్లూరులోని జనహిత వాత్సల్య భారతీయ విద్యా వికాస్ ఇంగ్లీషుమీడియం స్కూలులో మండలం రోజులుగా యోగా శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. ముగింపురోజు కార్యక్రమంలో రవి దయాబెటిస్ రీసెర్చిసెంటర్ డాక్టర్ బి.వి.ఎస్ రవిశంకర్ పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు సూర్యరశ్మి తగలకపోతుండడంతో విటమిన్ డి లోపం ఏర్పడుతుందని, ఎండ తగిలే చోట ఆటలు, వ్యాయామం వారికి అవసరమని తెలిపారు. యోగా, వ్యాయామం ఆటలతో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. విద్యార్థుల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలిగేందుకు యోగా తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆదిశేషారెడ్డి, జయప్రకాష్, సాయిశివరావు, జె.పి.జైన్ మొదలగువారు పాల్గొన్నారు.

### అల్లాడుతున్న గుజరాత్ దళాలు

ఎన్నికల బందోబస్తు కోసం నెల్లూరుకు వచ్చిన గుజరాత్, ఇండోటిబెటిన్ బోర్డర్ సాయుధదళాలు ఇక్కడ కాస్తున్న ఎండలధాటికి తారెత్తిపోతున్నారు. సరిహద్దుల్లో శత్రువులను పటికించే ఈ సాహసవీరులు 45డిగ్రీల ఎండధాటికి భయంతో వణుకుతున్నారు. సరిహద్దుల్లో ఎండవున్నా ఉక్కపోత తక్కువ. వడగాలుల దెబ్బకు రాత్రిళ్లు సెగ తగ్గడంలేదు. రాత్రివేళల్లో కూడా చల్లగాలి లేక, ఉక్కపోతతో ఈ పోలీసులు బాగా అవస్థపడుతున్నారు.

# పార్టీల పోరు... పందేల జోరు!




భాగ్యలక్ష్మి బంపర్ లాటరీలు పోయాయి... సింగిల్ నెంబర్ లాటరీలు పోయాయి... మట్కా డైమండ్ డబ్బా వంటి జూదాలు కనుమరుగయ్యాయి. ఇప్పుడు జూదం అంటే క్రికెట్, ఎన్నికలే! ముంబయిలోని ప్రధాన వాణిజ్యకేంద్రంలో ఎన్ని కోట్ల ట్రేడింగ్ జరుగుతుందో ఏమోగాని, క్రికెట్ క్రీడలో, ఎన్నికల ఫలితాలతో వందలకోట్ల పందేలు మాత్రం జరుగుతున్నాయి. పందేలకు ఈ రెండు అంశాలు అవకాశమిస్తూనేవున్నాయి.

ఆమధ్య కోవూరు ఉపఎన్నికల మీద రాష్ట్ర వ్యాప్తంగా 800కోట్ల రూపాయల దాకా పందేలు సాగినట్లు అంచనా! అభ్యర్థుల గెలుపోటముల మీద కాకుండా మెజార్టీల మీదే ఆరోజు వందలకోట్ల పందేలు నడిచాయి. ఇటీవల వరకు ఐపిఎల్-5 క్రికెట్ మీద వందలకోట్ల పందేలు నడిచాయి. ఐపిఎల్ టోర్నీ అంటే రోజూ పందేలే! దాదాపు రెండు నెలలపాటు పందేలరాయుళ్లకు పండుగలాగానే వుండింది.

ఐపిఎల్ అయిపోగానే రాష్ట్రంలో ఇపిఎల్ (ఎలక్షన్ ప్రీమియర్‌లీగ్) మొదలైంది. రాష్ట్రంలో ఒక లోక్‌సభ, 18 అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీ ఎన్నికలు, 15వ తేదీ ఫలితాలు. ఆరోజు కోసం రాష్ట్రవ్యాప్తంగా చాలామంది వందలకోట్లలో పందేలు కాసి ఎదురుచూస్తున్నారు. ఆయా పార్టీల గెలుపోటముల మీద పందేలు జరగడం లేదు. ఈ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎన్ని స్థానాలను గెలుచుకుంటుందనే దానిమీద పందేలు జరుగుతున్నాయి.

వైయస్సార్ కాంగ్రెస్‌కు 14సీట్లు మించి రావని కొందరు, వస్తాయని మరికొందరు, అలాగే 12సీట్ల మీద, 15సీట్ల మీద కూడా వందలకోట్లలో పందేలు జరుగుతున్నాయి. కొన్ని స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులకొచ్చే మెజార్టీ మీద పందేలు జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లాలోనూ ఈ పందేలు కోట్ల రూపాయల్లో నడుస్తున్నాయి.

### నటుడు సుమన్‌కు హరివిల్లు ఆత్మీయసత్కారం




అందాల సినీనటుడు సుమన్ 30 సంవత్సరాల చలనచిత్ర జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు టౌనుహాలులో ఈనెల 10న హరివిల్లు క్రియేషన్స్ ఆయనకు ఆత్మీయ పురస్కారం అందచేయనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు దొర్నాల హరిబాబు తెలిపారు. ఆరోజు గాయకులు యన్.వి.వరదాచారి ఆధ్వర్యంలో సంగీతవిభావరి, గిన్నీస్‌బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత మాస్టర్ ఆదర్శ్ శాస్త్రీయ నృత్యప్రదర్శన, అంజనీ డ్యాన్స్ అకాడమీ నేతృత్వంలో జానపద, సినీ నృత్యప్రదర్శనలు వుంటాయని పేర్కొన్నారు.

300పైగా చిత్రాలలో వివిధ భాషలలో నటించిన సుమన్ తొలి తెలుగు సినిమా ఇద్దరు కిలాడీలు అని, తరంగిణి, సితార, నేటిభారతం, అమెరికాఅల్లుడు సినిమాల ద్వారా మంచి నటుడుగా గుర్తింపు పొందాడని తెలిపారు. అన్నమయ్య చిత్రంతో శ్రీ వెంకటేశ్వరస్వామి పాత్రలో జీవించి నంది స్పెషల్‌జ్యూరీ అవార్డు పొంది సినీ ప్రేక్షకుల నీరాజనాలందుకున్న సుమన్‌ను "హరివిల్లు" ఆత్మీయంగా సత్కరిస్తుందని తెలిపారు.

### మా ఓట్లు వారికే

ఎవరైతే దళితుల సమస్యలు పరిష్కరిస్తారో? వారికే మా ఓట్లని నిర్ణయించుకున్నామని ప్రకటించారు దళిత విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు అరవ పూర్ణప్రకాష్. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా దళిత ఓటర్లకు పిలుపునిచ్చారు.

### హైద్రాబాదు ఏ ఒక్కరి సొత్తుకాదు



తెలంగాణా రాష్ట్రసమితి బాధ్యుడు కేసీఆర్ తెలంగాణలోనూ, వైయస్‌ఆర్సీ అధ్యక్షుడు జగన్ సీమాంధ్రలోనూ చక్రం తిప్పేందుకు ఒక లోపాయికారీ ఒప్పందానికి వచ్చి వున్నారన్నారు విజయవాడ యం.పి లగడపాటి రాజగోపాల్. ప్రజాహిత పాదయాత్రను నెల్లూరులో 4వతేదీ నిర్వహించిన అనంతరం ఇందిరాభవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదు ఏ ఒక్కరి సొత్తుకాదు. రాష్ట్రం రెండు ముక్కలుగా విడిపోతే ఆంధ్రప్రదేశ్ తన ఉనికినే కోల్పోతుంది. వైయస్ రాజశేఖరరెడ్డి సమైక్యవాది, మరి జగన్ అందుకు బద్ధవ్యతిరేకం. సమైఖ్యం అయితే తాను చక్రం తిప్పలేడు. కేసీఆర్ ఒక ప్రక్క జగన్‌తోనూ, మరొక ప్రక్క భారతీయ జనతాపార్టీతోను లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకొని తెలంగాణంను ఆలపిస్తున్నాడు. రాష్ట్రం ఇంకా సమైక్యంగా వుందంటే తాము చేసిన పోరాటాల ఫలితమే. రాష్ట్రంలోని యం.పిలను ఎమ్మెల్యేలను కూడగట్టి కేంద్రంపై వత్తిడి తీసుకొస్తాం. రాష్ట్రం సమైఖ్యంగా వుండాలంటే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవటం తప్పనిసరి. వై.యస్.విజయమ్మ తమిళనాడు తరహాలో ప్రచారం కొనసాగిస్తుంది. ఆమె మరో జానకీ రామచంద్రన్‌గా మిగిలిపోనుంది.

సమావేశంలో శాసనసభ్యుడు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, చాట్ల నరసింహారావు, పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సి.వి.శేషారెడ్డి, రంగయ్యనాయుడు, టి.బాలసుధాకర్‌లు పాల్గొన్నారు.



PDF Compressor Free Version



# చట్టం తనపని తాను చేసుకుపోతుంది

**- సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి**



రోడ్‌షోలో ప్రసంగిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పక్కన వంటేరు వేణుగోపాలరెడ్డి

చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కన్నీళ్లు పెట్టుకుంటే చట్టం పని మానుకోదు. కొడుకు అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కంటినీటితో ప్రచారం నిర్వహిస్తే ప్రజలు ఓటెయ్యరు. కుమారుడు తప్పుచేస్తే, తల్లిగా దండించాలేగానీ సమర్థించటం సరికాదు. ఈ మాటలన్నది ఎవరోకాదు తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి. అన్నది ఎవరినో గురించికాదు వైయస్సార్సీ అధ్యక్షుడు జగన్‌కు ప్రచారం నిర్వహిస్తున్న ఆపార్టీ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి వైయస్.విజయమ్మ గురించి. మంగళవారం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి ప్రచారపర్వంలో భాగంగా మండల కేంద్రమైన చేజర్లలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా పలుసంచనల వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి ఎప్పుడూ ఢిల్లీ పెద్దల మెప్పు సంపాదించుకునే పనిలోనే వున్నాడు. ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రినని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనే లేదు. అందుకు కృషిచేయటం కూడాలేదు. ఇక రాష్ట్ర ఆర్థికశాఖమంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి మూడేళ్లుగా కొనసాగుతున్నా ఆయన స్వంత నియోజకవర్గానికన్నా కనీస వసతులు ఏర్పాటుచేసుకున్న దాఖలాలులేవు.

మంత్రి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లాలన్నా ముందు రహదారి సమస్య ఎదురౌతుంది. కనీస బస్సుల సౌకర్యం కూడాలేదు. ప్రతి గ్రామంలోనూ త్రాగడానికి మంచినీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖను 40సంవత్సరాలుగా అభివృద్ధి చేసిన వ్యక్తి తన జన్మభూమి అభివృద్ధి చేయటం కోసం మీ ముందుకు వచ్చాడని డప్పువాయిస్తూ తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి ఓట్లు వేయమని మంత్రి ఆనం ప్రజలను వేడుకుంటున్నాడు. మరి 40సంవత్సరాల పాటు టీయస్సార్‌కు జన్మభూమి గుర్తుకురాలేదా? విశాఖపట్నం 40సంవత్సరాలలో దేశంలోనే మోడల్ సిటీగా ఏమన్నా పేరుపొందిందా? ప్రజలు ఆలోచించాలి. ప్రజలను మభ్యపెట్టే ఇటువంటి ప్రకటనలు చేయటం సరికాదు.

వైయస్సార్సీ అభ్యర్థి మేకపాటి విషయం. ప్రజలు ఐదుసంవత్సరాలు తమ సమస్యలు లోక్‌సభలో వినిపించి పరిష్కారం చేయమని యం.పిగా గెలిపించి పంపించారు. ఆయనేం చేశాడు. వారి ఆశల మీద ఐస్‌నీళ్లు చల్లాడు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వ్యక్తితో జోడీకట్టి అడ్డగోలుగా రాజీనామాచేసి ప్రజలనెత్తిమీద ఉపఎన్నికల ఉపద్రవం తెచ్చిపెట్టాడు. ఇట్లాంటి వ్యక్తికి పార్లమెంటు నియోజకవర్గంలో తిరిగి ప్రజలను ఓటు అడిగే హక్కు ఏ మాత్రం లేదు. అభివృద్ధికి కేరాఫ్ చిరునామా తెలుగుదేశంపార్టీయే. తెలుగుదేశంపార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్‌పార్టీ హయాంలోజరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోండి. అభివృద్ధికంటే, ఆర్థిక దోపిడి జరిగింది కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే అన్నది స్పష్టం. ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనించి ఉపఎన్నికల్లో వైయస్సార్సీ, కాంగ్రెస్‌పార్టీలకు బుద్ధి చెప్పండి. ఎప్పుడూ మీవెంట వుండే వంటేరుకు ఓటువేసి ఆశీర్వదించండన్నారు.

రోడ్‌షోలో సోమిరెడ్డితో పాటు గూటూరు కన్నబాబు, రావి పెంచలరెడ్డి, గోనుగుంట రాంబాబు, రావి లక్ష్మీనరసారెడ్డి, కొమ్మి తిరుపతినాయుడు, కొమ్మి వెంగయ్యనాయుడు, తెల్లపాటి వెంకటకృష్ణ, చీర్ల వెంకటేశ్వర్లు, కిలారి చంద్రమౌళినాయుడు, యన్.టి.ఆర్. బాలకృష్ణ, జూనియర్ యన్‌టిఆర్ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ప్రజామద్దతు వైయస్సార్సీకే

**- మేకపాటి రాజమోహనరెడ్డి**



ఏఐసిసి కార్యదర్శి గులాంనబీ అజాద్ ప్రసంగమే వైయస్సార్సీ విజయాన్ని సూచిస్తుందన్నారు నెల్లూరు పార్లమెంటు వైయస్సార్సీ అభ్యర్థి మేకపాటి రాజమోహనరెడ్డి.

మంగళవారం ఆయన నెల్లూరులోని వారి అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రకాశం, నెల్లూరుజిల్లాలలో వైయస్సార్సీ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి వై.యస్ విజయమ్మ పర్యటనకు ప్రజల నుండి అనూహ్యామైన స్పందన వచ్చింది. ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చారు. జగన్‌కు వున్న జనబలం స్పష్టంగా అర్థం అయింది. కాంగ్రెస్, టిడిపిలు గల్లంతవక తప్పదు. కాంగ్రెస్, తెలుగుదేశంలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ప్రజామద్దతు వైయస్సార్సీకే ఉందనే విషయం విజయమ్మ, షర్మిలల ప్రచార పర్యటనలో నిజమని ప్రజలు నిరూపించారు. తమ ప్రియతమ దివంగతనేత వైయస్ రాజశేఖరరెడ్డి సతీమణి విజయమ్మకు, ప్రియకుమార్తె షర్మిలకు నెల్లూరుజిల్లాలో ప్రజలు మంగళహారతులతో నీరాజనాలిచ్చారు. తమ ఓటు జగనన్న పార్టీకేనంటూ ఏక కంఠంతో నినదించారు.

జగన్ కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొనే వుంటే మొదట కేంద్రమంత్రి పదవి వచ్చివుండేది. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యుండేవాడని ఏఐసిసి కార్యదర్శి గులాం నబీ ఆజాద్ ప్రసంగాల్లో పేర్కొనటం కాంగ్రెస్‌వారు జగన్‌పై జరుపుతున్న కుట్రకు నిదర్శనం. కాంగ్రెస్‌పార్టీని ఎదిరించి వైయస్సార్సీని స్థాపించటంవల్లే జగన్‌పై అక్రమకేసులు బనాయించారనేందుకు ఆజాద్ వ్యాఖ్యలకంటే ఇంకేమీ సాక్ష్యాలుకావాలి. 12వతేదీ జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు ఫ్యానుగాలితో కాంగ్రెస్, తెలుగుదేశంలు తూర్పుసముద్రంలో కలువనున్నాయి. మరోసారి నెల్లూరులో ప్రచార పర్యటనకుగాను ఈనెల 9వతేదీన వైయస్.విజయమ్మ, షర్మిలలు రానున్నారు. ఈ విషయం పార్టీశ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపిందన్నారు.

పాత్రికేయుల సమావేశంలో మేకపాటితో పాటు, కాకాణి గోవర్ధనరెడ్డి, ఎల్లసిరి గోపాలరెడ్డి, బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.


# దేశవ్యాప్తంగా శ్రీసిటీ నుంచి రైళ్లు

నెల్లూరుజిల్లా తడ మండలంలోని శ్రీసిటీలో ఆల్‌స్టామ్ మెట్రోరైల్ తయారీ కంపెనీ ఉత్పత్తులు ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమూర్తి ఆయన సతీమణి 4వ తేదీ నిండుపౌర్ణమి రోజున పూజలు నిర్వహించారు. సెజ్ ప్రతినిధి సన్నారెడ్డి సనత్‌కుమార్‌రెడ్డి కృష్ణమూర్తి దంపతులను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆల్‌స్టామ్ కంపెనీ నిర్మాణపనులు పూర్తయ్యాయన్నారు. ఈ క్రమంలో చెన్నైలో వున్న తమ కంపెనీ ప్రధాన కార్యాలయాన్నీ కంపెనీ ప్రాంగణంలోనికి మార్చామని పేర్కొన్నారు.

ఈ కంపెనీ ద్వారా ఏర్పాటుచేసిన పరిశ్రమలో మెట్రోరైళ్ల తయారీ చేపట్టున్నామన్నారు. ప్రస్తుతం లాంఛనంగా ఉత్పత్తి ప్రారంభించామని అధికారిక ప్రకటనను సెప్టెంబరు 27వ తేదీన విడుదల చేయనున్నామని వివరించారు.

తమిళనాడు ప్రభుత్వంతో మెట్రోరైళ్ల ఒప్పందంకుదిరిందని, చెన్నై మెట్రో ప్రాజెక్టుకు ముందుగా తమ తయారీ రైళ్లను అందిస్తామన్నారు. చెన్నై మహానగరానికి తొలివిడతగా 42రైళ్లను ఇస్తున్నట్లు మూర్తి ప్రకటించారు. ఒక రైలుకు నాలుగు బోగీల వంతున తమిళనాడు వరకూ 168 బోగీలను అందించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వివరించారు. ఆ తర్వాత కొచ్చి, హైదరాబాదు, బెంగుళూరు, ఢిల్లీ నగరాలకు కూడా మెట్రోరైళ్లను సరఫరా చేయనున్నామని అన్నారు. నెల్లూరు జిల్లా నుండి దేశవ్యాప్తంగా మెట్రోరైళ్లను తయారీ చేసి పంపేందుకు ఆల్‌స్టామ్ కంపెనీ సర్వం సిద్ధంచేసుకుంది. ఒక భారీ పరిశ్రమ జిల్లాలో ఉత్పత్తి తయారుకు సిద్ధంకావటం, ఒప్పందాలు కుదరటం అందుకు ప్రాంగణం శ్రీసిటీకావటం గర్వకారణం. పూజా కార్యక్రమంను వేదపండితులు నిర్వహించారు. కార్యక్రమంలో కంపెనీ సైట్ ఇన్‌చార్జ్ బాలమురుగన్, భరత్, ఇతర కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలపోరు-మద్యంజోరు



ఎన్నికలొచ్చాయంటే మద్యం వ్యాపారులకు పండుగే. ఈనెల రోజుల్లో కొన్ని సంవత్సరాలకు సరిపడా ఆదాయాన్ని వాళ్లు వెనకేసుకుంటారు. ఇది జగమెరిగిన సత్యం. అధికారులు మాత్రం అంతా పద్ధతి ప్రకారం జరగాలి. బెల్టుషాపులుండకూడదు. ఎక్సైజ్‌శాఖ తగు చర్యలు తీసుకోవాలి అని చెబుతుంటారు. కాని మద్యం వ్యాపారులు వారిపని వారు చేస్తూనే వుంటారు. బెల్టుషాపులు నడుస్తుంటాయి. మద్యం ఏరులై పారుతుంటుంది. ఎక్సైజ్ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తుంటారు. కారణం మద్యం వ్యాపారమంతా అధికార పార్టీ అనుచరగణానిదో, పలుకుబడిగల పెద్దల అనుయాయులదో అయ్యుంటుంది. నెల్లూరు రూరల్‌లో అధికారికంగా 29 మద్యం దుకాణాలుండగా బెల్టు షాపులు సుమారు 600దాకా వున్నాయి. అయితే నరసింహకొండలోని ఐఎంఎల్ పాయింట్ నుంచి మద్యం అధికంగా తెచ్చుకుంటున్న వ్యాపారులు బెల్టు దుకాణాలకు చేర్చి మిగిలిన మద్యాన్ని రహస్యగోడౌన్లలో భద్రపరుస్తున్నారు. అయితే ఈ ఎన్నికల పుణ్యమా అని మందు ధర అమాంతం పెరిగిపోయింది. యంఆర్‌పి ధరకే లభిస్తుండిన మద్యం ఇప్పుడు చుక్కలు చూపిస్తుంది. అయినా అమ్మకాల జోరు ఆగడం లేదు. ఏదో వైపు నుంచి మందు తాగే వారికి మద్దతు లభిస్తూనే వుంది. దానికి కావలసిన ఏర్పాట్లు మద్యం వ్యాపారులు చేస్తూనే వున్నారు. ఎక్సైజ్ అధికారులు అన్నీ "సర్దుకు"పోతుంటారు. అభ్యర్థులు వారికి కావలసిన అండదండలు అందిస్తుంటారు.

## కాలధర్మం

### చిల్లకూరు సుదర్శనమ్మ



ఒక విషాదం జరిగి 24గంటలు గడవకముందే చిల్లకూరు ఇంట రెండో మరణం సంభవించింది. తమ కుటుంబంలో అగ్రజుడు రమణారెడ్డి మే30వ తేదీ మరణించగా ఆయన సోదరుడు దయాకరరెడ్డి సతీమణి సుదర్శనమ్మ(76) మే 31న చెన్నైలో కన్నుమూసారు. డాక్టర్ సి.యం.కె.రెడ్డికి సుదర్శనమ్మ వదిన అవుతారు. గూడూరులోని డాక్టర్ సి.ఆర్.రెడ్డి, కావలిలోని డాక్టర్ లక్ష్మీనరసారెడ్డి, చెన్నైలోని డాక్టర్ మోహన్‌రెడ్డి వీరంతా దయాకరరెడ్డి సోదరులే.

సుదర్శనమ్మకు ఇద్దరు కుమార్తెలు. జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు పందిళ్లపల్లి అరుణమ్మకు సుదర్శనమ్మ స్వయానా సోదరి. స్వల్ప వ్యవధిలో ఇద్దరు కుటుంబసభ్యులను కోల్పోయిన చిల్లకూరు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతోంది 'లాయర్'.

### చల్లా సూర్యప్రకాశరావు



నాటక, గేయ రచయిత, దర్శకుడు, పాత్రికేయుడు చల్లా సూర్యప్రకాశరావు మే నెల 31న మృతిచెందారు. మూడుదశాబ్దాలకు పైగా నాటక రంగంలో రచయితగా, దర్శకుడిగా, 'లాయర్'తో పాటు మరికొన్ని పత్రికల్లో జర్నలిస్టుగా ఈయన సేవలందించారు. కొంతకాలంగా అస్వస్థతకులోనై జయభారత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ముత్తుకూరు బస్టాండు సమీపంలోని ఆయన స్వగృహంలో ఈనెల 1న జరిగిన అంత్యక్రియలకు నగరంలోని ప్రముఖులు, పాత్రికేయులు, కవులు, రచయితలు హాజరై ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన మరణంతో శోకతప్తులై వున్న కుటుంబసభ్యులకు "లాయర్" ప్రగాఢసానుభూతి తెలుపుతోంది.

PDF Compressor Free Version



## రాష్ట్రంలో
# రాక్షస పాలన నడుస్తోంది


ప్రజలకు అభివాదం చేస్తున్న వంటేరు, సోమిరెడ్డి

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సోనియాగాంధీ దయ వల్ల కిరణ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో రాక్షసపాలన నడుస్తోందని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి వంటేరు వేణుగోపాల్‌రెడ్డికి మద్దతుగా ఆయన నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కాకుపల్లి, మాదరాజుగూడూరు పెనుబర్తి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ చిన్న కాంగ్రెస్ వైయస్సార్సీనీ, పెద్దకాంగ్రెస్ సోనియాకాంగ్రెస్‌ను ఈ ఉపఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశం లోక్‌సభ అభ్యర్థి వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ధనమదంతో మేకపాటి సోదరులు ఈ ఉపఎన్నికల్ని తీసుకొచ్చి ప్రజలనెత్తిన భారం మోపారని ఆరోపించారు. తమ అక్రమాస్తులు కాపాడుకోవడానికి మళ్లీ ఈ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారిని చిత్తుగా ఓడించి బుద్ధిచెప్పాలని కోరారు.

కార్యక్రమంలో సోమిరెడ్డి, వంటేరులతో పాటు నెల్లూరురూరల్ ఇన్‌చార్జ్ చిరమన శ్రీనివాసులురెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి మానె మల్లిఖార్జునయాదవ్, బిసి సెల్ అధ్యక్షులు అన్నం దయాకర్‌గౌడ్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు దోర్నాదుల హరిబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు అంచెల వాణి, గున్నయ్య, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో...
# ఒక్కరోజు కూడా మాట్లాడని వ్యక్తి మేకపాటి
### - కేంద్రమంత్రి పురంధరేశ్వరి


రోడ్‌షోలో చిన్నారినెత్తుకుని లాలిస్తున్న పురంధరేశ్వరి, టిఎస్సార్

రెండుసార్లు పార్లమెంటుసభ్యునిగా ప్రజలు ఎన్నుకున్న మేకపాటి రాజమోహనరెడ్డి ఒక్కసారి కూడా పార్లమెంటులో మాట్లాడిన దాఖలా లేదన్నారు, కేంద్రమానవ వనరుల శాఖ మంత్రిణి శ్రీమతి దగ్గుపాటి పురంధరేశ్వరి.

నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డి ప్రచారం కోసం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆమె మంగళవారం తూర్పు నగర ప్రాంతాలైన లక్ష్మీపురం, రైస్‌మిల్ సెంటర్, స్టోన్‌హౌస్‌పేట, శెట్టిగుంటరోడ్డు, వీవర్స్‌కాలనీ, మైపాడుగేటుసెంటర్, కిసాన్‌నగర్, తదితర ప్రాంతాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలుగుదేశం, వైయస్సార్సీలు మోసపూరిత విధానాలతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని కొల్లగొట్టాడనే విషయం నేడు అందరికీ తెలిసిపోయింది. ఆ పార్టీ అభ్యర్థిగా వున్న మేకపాటి రాజమోహనరెడ్డి పార్లమెంటు సభ్యుడిగా ఒక్క పని కూడా ప్రజలకు చేసిన సందర్భంలేదు. ఇక తెలుగుదేశం విషయం నేను చెప్పాల్సిన అవసరంలేదు. బాబు పాలన ద్వారా పడిన ఇబ్బందులవల్లే ప్రజలు మార్పుకోరుకొని రాష్ట్రంలో రెండుసార్లు కాంగ్రెస్‌పార్టీని గెలిపించారు. ఇప్పటివరకూ విశాఖపట్నంను అన్నిరంగాలలో సర్వతోముఖాభివృద్ధి చేసిన తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, ప్రస్తుతం నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా మీ ముందు నిలుచున్నాడు. సమర్థుడు, ప్రజల సంక్షేమం అభివృద్ధికోసం నిరంతరం కృషిచేసే వ్యక్తి. పేదప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. మీలో ఒకరు. నెల్లూరీయుడు. ఆయనకు ఓటువేసి మీ అభివృద్ధికి మీరే రాచబాట వేసుకోండి. పదవులుపొంది మీప్రాంత అభివృద్ధిని మరచిన వారిని గుర్తించండి. వారికి ఓటుతో బుద్ధి చెప్పండి. పదవీకాలం ఉండగానే స్వార్థంతో రాజీనామాలు చేయించిన వ్యక్తికి సంబంధించి రాజీనామాలు చేసిన వారందరినీ రాష్ట్రప్రజలు ఓటుతో ఇంటికి పంపించేందుకు సిద్ధపడండి. కాంగ్రెస్ గెలుపు మీ అభివృద్ధికి మలుపు. తిక్కవరపు సుబ్బరామిరెడ్డి అసామాన్యుడు. ఆయనను గెలిపించండి అని కోరారు.

రోడ్‌షోలో నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, సుబ్బరామన్న అభిమానులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.


## • కష్టకాలంలో ఆదుకున్న ఎన్నికలు
## ఇసుకతో పనిలేకున్నా...
# ఎలక్షన్‌తో మనీ వచ్చింది!



రాష్ట్రంలో ఇసుక తవ్వకాల మీద హైకోర్టు నిషేధం విధించడం తెలిసిందే! దాని ప్రభావం ప్రజలపై తీవ్రంగా పడింది. భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జిల్లాలో వేలాదిమంది కార్మికులున్నారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, సిమెంట్‌రోడ్లు, వంతెనలు, కాలువ లైనింగ్‌పనులు... ఈ పనులే రోజుకు వేలాదిమందికి ఉపాధి చూపుతుంటాయి. ప్రతిరోజూ ఈ పనులకు వెళితేనే వాటిని నమ్ముకున్న వాళ్ల కుటుంబాలు నడుస్తాయి. రెక్కాడితేగాని డొక్కాడని కష్టజీవులకు ఇసుక నిషేధం రూపంలో కష్టం ముంచుకొచ్చింది. ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగిపోయాయి. దీంతో కార్మికులకు రోజుగడవడమే కష్టంగా మారింది. ఈ దశలో జిల్లాలో ఉపఎన్నికలొచ్చాయి. ఏ పార్టీ సభ పెడుతున్నా, ఏ నాయకుడు రోడ్‌షో నిర్వహిస్తున్నా జనం కావాలి. ఒక్కో మీటింగ్‌కు ఒక్కో మనిషికి 200 నుండి 300రూపాయల దాకా ఇస్తున్నారు. ప్రస్తుతం పనులు లేకపోవడంతో చాలామంది కార్మికులకు ఈ ఎన్నికలు భలే కలిసొచ్చాయి.

# ఆగని దొంగతనాలు

నెల్లూరులో పట్టపగలే జరుగుతున్న దొంగతనాలకు అడ్డూ అదుపూ లేకుండాపోయింది. అందులో మహిళల మెడల్లో సరుళ్ళు, చైన్‌లు దొంగిలించడం విపరీతమయ్యింది. ఏ పక్క నుంచి ఎవడొస్తాడో ఏమో, కన్ను తెరిచి మూసేలోపు మెడలో గొలుసు లాక్కొని పారిపోతున్నాడు. మహిళలు కలదెలుసుకొని అరిచే సరికి మోటారుబైకుపై పరారవుతున్నాడు. ఇది ప్రతిదినం నగరంలో ఏదో ఒక చోట జరుగుతూనే వుంది. మరి పోలీసులుండారో లేరో తెలియడం లేదు. ఈనెల 4న హరనాథపురం రెండో వీధిలో మధ్యాహ్నం మూడుగంటలప్పుడు ఓ మహిళ మెడలో సరుడు, చైను లాక్కొని ఒకడు మోటారుసైకిల్‌పై పరారయ్యాడు. ఇందుకూరుపేట మండలం నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శివదాసం వెంకటసుబ్బమ్మ ఉదయం పాఠశాలకెళ్ళి మధ్యాహ్నం 3గంటలప్పుడు ఇంటికి తిరిగివచ్చి గేటు తీస్తున్న సమయంలో వెనుక నుంచి ఓ యువకుడు మెడలోని సరుడు, చైను లాగాడు. ఆమె అప్రమత్తమై ప్రతిఘటించినా లాభం లేకపోయింది. వాడు మెడలోని ఆరు సవర్ల సరుడు, నాలుగు సవర్లచైను లాక్కొని మోటారుబైక్‌పై పరారయ్యాడు. ఆమె లబోదిబో మంటూ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా నాల్గోనగర ఎస్సై మల్లిఖార్జున పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించాడు.

## కదంబం

### పొలికేక

చిన్ని నారాయణరావు
94402 02942.

ఈ మాయామేయ జగత్తులో
అందరూ అభినయ
అభినవ చక్రవర్తులే.
ఇక్కడ శిల్పులసలు
కన్పించరు.
అందరూ వంచనాశిల్పులే.
పాలకులే నయవంచకులై
ప్రజా కంటకులైన వేళ
కంచే చేను మేస్తున్నది.
తొలినాస్తికుడు
దేవాలయంలో పూజారైనట్లు
న్యాయదేవత అవినీతనం
తెల్సినవాడే కదా జడ్జి.
అందుకే అతగాడికి
జనం మీద అంతులేని గ్రడ్జి.
మనిషికి ఊపిరిపోసే
అపరబ్రహ్మలు డాక్టర్లయితే
న్యాయానికి ఊపిరిలూదే
న్యాయమూర్తులే కదా దేవుళ్లు
కోర్టులంటే దేవాలయాలు కావా?
నల్లకోటు నీడలో
న్యాయం బ్రతికి బట్టకడ్తుందను
కొన్నాం గాని
అదీ ధనవైరస్ 'గాలి'కి
సత్తాలేనిదై సతాలేని
దవుతుందనుకోలేదు.
ఇక ఈ మనిషి కథ కంచికే
ఈ భువి వ్యథ అంతులేని తీరాలకే!

# కాంగ్రెస్‌ది హిట్లర్ పాలసీ

## భేతాళకథ

### గళ్పిక

పట్టువదలని హైటెక్ విక్రమార్కుడు ఎర్లీ మార్నింగ్ ఎయిట్‌ఫోర్టీకల్లా అలారం పెట్టుకుని మరీ నిద్రలేచాడు. ఆకలిగా వుందనిపించడంతో వెంటనే మద్రాసుబస్టాండ్ సెంటర్‌లోని మురళీ కృష్ణ హోటల్‌కెళ్లి రెండు బకెట్ల సాంబార్‌తో రెండు ఇడ్లీలు తినేసి తాను పళ్లుతోమలేదన్న విషయం గుర్తుకొచ్చి మళ్లీ హోటల్‌కొచ్చాడు. కాల కృత్యాలు తీర్చుకుని నీట్‌గా ముస్తాబై పెద్దాసుపత్రికి చేరుకున్నాడు. అక్కడ మార్చురీలో 45 డిగ్రీల ఎండదెబ్బకు వడదెబ్బ తగిలి చనిపోయిన ఓ వృద్ధుడి బాడీని భుజాన వేసుకుని రోటరీక్లబ్ శ్మశానవాటిక వైపు నడవసాగాడు. విక్రమార్కుడు నాలుగడుగులు వేసాడోలేదో... బాడీలోని భేతాళుడు... రాజా! మనిషి రోడ్డు మీదకొస్తే మటన్ ఫ్రైలా మారే ఈ మండుటెండల్లో కూడా నువ్వు నడిచిపోవాల్నా? ఈ ఎండలు తగ్గేవరకు ఏదన్నా ఏ.సి.కారు బాడుక్కి తీసుకోకూడదు? అని అడిగాడు. దానికి విక్రమార్కుడు... ఎండల్లో తిరగడం జగన్ మాదిరిగా నాకు సరదానా? ఏంటి! ఆ ప్రయత్నం కూడా చేసాను. నెల్లూరు నగరంలో వున్న సగం కార్లను ఎన్నికలకోసమని రాజకీయ పార్టీలు బాడుగకు తీసేసుకుంటే, మిగిలిన సగం కార్లను పోలీసు బలగాల కోసమని రవాణాశాఖ వాళ్లు లాగేసుకున్నారట... అందుకే నాకీ నడక పాట్లు తప్పడంలేదని వంట్లో నుండి వరదప్రవాహంలా వస్తున్న చెమటను తుడుచుకుంటూ చెప్పాడు. అప్పుడు భేతాళుడు... నువ్వు జగన్... ఎన్నికలు... అంటే నీకు చెప్పాల్సిన స్టోరీ గుర్తొచ్చింది రాజా! గట్టిగా కిలోమీటరు నడిస్తే నాలుగు లీటర్ల చెమటకారే ఎండలో నువ్వు పడుతున్న కష్టాన్ని మర్చిపోయేందుకు ఆ రియల్‌స్టోరీ ఒకటి చెబుతాను విను...

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ దెబ్బకు కాంగ్రెస్ కుదేలయ్యింది. 1994, 1999లలో వరుసగా తెలుగుదేశమే గెలవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నిరుత్సాహం అలుముకుంది. 2003లో వై.యస్.రాజశేఖరరెడ్డి మండుటెండల్లో 1470కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్‌లో జవసత్వాలు నింపాడు. 2004, 2009ఎన్నికలలో ఆయన ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించడమేకాక కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎక్కువ లోక్‌సభ సీట్లను కూడా ఈ రాష్ట్రం నుండే అందించారు. 2009సెప్టెంబర్ 2వ తేదీన హెలికాఫ్టర్ ప్రమాదంలో ఆయన మరణించారు. ఇక్కడితో స్టోరీలో ఒక పార్ట్ పూర్తయ్యింది. రెండో పార్ట్‌లోకి వచ్చేసరికి వై.యస్. మరణం తర్వాత ఆయన తనయుడు జగన్‌ను సీఎంను చేయాలని సంతకాలు చేసిన ఎమ్మెల్యేలంతా కూడా అధిష్టానం ఆదేశాలతో మాటమార్చేసారు. జగన్‌ను అవినీతిపరుడు, అక్రమ ఆస్తులు సంపాదించాడంటూ ఆడిపోసుకోసాగారు. ఓదార్పుయాత్ర విషయంలో పేచీలొచ్చి కాంగ్రెస్ నుండి బయట కొచ్చిన జగన్ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించారు. తమ మాట కాదని తమకే అడ్డం తిరిగిన జగన్‌పై కాంగ్రెస్ అధినేత్రి గుర్రుమంది. కాంగ్రెస్ పార్టీలో వున్నప్పుడు వారి కంటికి చాక్లెట్ బాయ్‌లా కనిపించిన జగన్, తమ పార్టీ వదిలి పోయాక బ్యాడ్‌బాయ్‌లా కనిపించసాగాడు. ఆయన అక్రమ ఆస్తుల గురించి వారికి అప్పుడే తెలిసినట్లు కేసులు పెట్టి సిబిఐ చేత దర్యాప్తు చేయించసాగారు... అని భేతాళుడు చెప్తుకుంటుండగా... గుర్రర్... గుర్... అనే శబ్దం వినిపించింది... భేతాళుడు చూస్తే విక్రమార్కుడు గురకపెట్టి నిద్రపోతున్నాడు. భేతాళుడికి చిర్రెత్తుకొచ్చి... ఏంటి విక్రమార్క... నేను సీరియస్‌గా కథ చెబుతుంటే... నువ్వు అంతకంటే సీరియస్‌గా నిద్రపోతున్నావని అడిగాడు. అందుకు విక్రమార్కుడు... ఈ స్టోరీ ఆంధ్రప్రదేశ్‌లో ఆరేళ్ల పిల్లోడికి కూడా తెలిసిందే కదా... విన్నస్టోరీలనే ఎన్నిసార్లు వింటాం... లేటెస్ట్ డెవలప్‌మెంట్ వుంటే చెప్పి అఘోరించు అని కసురుకున్నాడు. దానికి భేతాళుడు... జగన్ మీద కక్షతో ఆయనను జైలుకు పంపారు. ఆయన తల్లి విజయమ్మ ప్రజల్లోకెళ్లింది. 1983లో ఎన్టీఆర్ కంటే, 2004లో వై.యస్.రాజశేఖరరెడ్డి కంటే కూడా విజయమ్మ సభలకు జనం పోటెత్తినట్లు వస్తున్నారు. వై.యస్. వున్నప్పుడు ఆయనను మహానాయకుడంటూ కీర్తించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు ఈరోజు వై.యస్. కుటుంబంపై తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడుతున్నారు. ఈ లోకంలో లేని వై.యస్.పైనే పరోక్ష విమర్శలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే ప్రతి విమర్శ, చేసే ప్రతిపని ప్రజలలో జగన్ పట్ల సానుభూతిని పెంచుతోంది. వై.యస్.కుటుంబాన్ని విమర్శిస్తే ప్రజలలో వ్యతిరేకత వస్తుందని తెలిసినా చిరంజీవి, బొత్స సత్యనారాయణ, లగడపాటి రాజగోపాల్, ఆనం రామనారాయణరెడ్డి వంటి నాయకులు ఒకరితో ఒకరు పోటీపడుతూ వై.యస్. కుటుంబాన్ని తిట్టడంలో అందరికంటే తాము ముందున్నామని పించుకోవాలనుకుంటున్నారు. వై.యస్. మీద ఆరోపణలు చేసేకొద్దీ, జగన్ మీద వేధింపులు పెంచేకొద్దీ ప్రజలలో కాంగ్రెస్‌పార్టీ మీద వ్యతిరేకత పెరుగుతుంది. మరి ఈ విషయం తెలియని అజ్ఞానులు కాదు సోనియాగాంధీ గాని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాని! అయినా కూడా నిద్రలేచింది మొదలు జగన్ మీద, వై.యస్. కుటుంబం మీద వీళ్లు పదేపదే ఆరోపణలెందుకు చేస్తున్నట్లు? ఈ ప్రశ్నకు సమాధానం తెలిసి కూడా చెప్పకపోయావో ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికవేత్తగా మారి సిబిఐ కేసుల్లో ఇరుక్కుంటావని హెచ్చరించాడు. అప్పుడు విక్రమార్కుడు... ఇందులో పెద్ద సస్పెన్స్ ఏముంది భేతాళ... కాంగ్రెస్‌ది రెండో ప్రపంచయుద్ధానికి కారణమైన అడాల్ఫ్ హిట్లర్ పాలసీ. అంత పెద్ద నియంత కూడా తనను తాను కాల్చుకుని చని పోయాడేగాని ఎవరి చేతుల్లోనూ చావలేదు. కాంగ్రెస్‌పార్టీ కూడా అంతే... ఎవరూ ఆ పార్టీని అంతం చేయలేరు. ఎందుకంటే ఆ పార్టీవాళ్లు ఇతరులకు ఆ అవకాశమివ్వరు! ఆ పనేదే వాళ్లే చేసుకుంటారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే జరుగుతుందని చెప్పడంతో సంతృప్తి చెందిన భేతాళుడు, బాడీని విక్రమార్కుడి భుజాన్నే వదిలేసి డి.ఆర్.బార్‌లో తేలాడు.

## గూడూరు డివిజన్ వార్తలు

### లాయర్ వదాన్యత



జర్నలిస్ట్ గౌస్‌బాషాను పరామర్శిస్తున్న తుంగా శివప్రభాత్‌రెడ్డి

గూడూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు షేక్ గౌస్‌బాషా ఇటీవల హైదరాబాదులో మెడిసిటీ హాస్పిటల్‌లో గుండెకు ఆపరేషన్ చేయించుకొన్నారు. జూన్ 1న "లాయర్" పత్రిక అధినేత తుంగా శివప్రభాత్‌రెడ్డి ఆయనను ఇంటి వద్ద పరామర్శించారు 15వేల రూపాయలను ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట గూడూరు జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు అనిమెళ్ళ శివకుమార్ ఉన్నారు.

### జాతీయ సదస్సులు విద్యార్థులకు ఉపయోగకరం

జాతీయ సదస్సుల వల్ల అధ్యాపకులు, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరుస్తామని వరంగల్ ఎన్ఐటి విభాగం సిఎస్ఇ ప్రొఫెసర్ డివిఎల్ఎన్ సోమయాజులు అన్నారు. గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో జూన్ 2న జాతీయసదస్సు ముగింపుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. మరోఅతిథి తిరుపతి శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ ఇసిఇ విభాగం ప్రొఫెసర్ డా॥ఎస్.వరదరాజన్ మాట్లాడుతూ కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, విద్యుత్‌రంగాల్లో నిర్వహించే జాతీయసదస్సులు అధ్యాపకులు, విద్యార్థుల్లో అవగాహన, చైతన్యం కలిగిస్తాయన్నారు. తిరుపతి ట్రిపుల్ ఇ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ బివి మారుతీశ్వర్ మాట్లాడుతూ యువ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధ్యాపకులు ప్రత్యామ్నాయశక్తి వనరులపై దృష్టి కేంద్రీకరించాలని, విద్యుత్ ఉత్పత్తి వినియోగం మధ్య వ్యత్యాసాన్ని తగ్గించే మార్గాలను అన్వేషించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంకి పెంచలయ్య, డా॥ ఎవివిఎస్ ప్రసాద్, కె.ధనుంజయ, సి.రాజేంద్ర, జె.సురేష్, ఈవెంట్ మేనేజర్ కిషింధర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు గౌస్‌బాషాకు ఆర్థికసాయం



గౌస్‌బాషాను సన్మానిస్తున్న జర్నలిస్టులు

సీనియర్ పాత్రికేయుడు, పత్రికా సంపాదకుడు షేక్ గౌస్ బాషాకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు తమవంతు సాయంగా 3వతేదీ 5వేలరూపాయల ఆర్థిక సాయం అందించారు. ఇటీవల ఆయన గుండెకు ఆపరేషన్ చేయించు కోవడంతో గూడూరులోని ప్రింట్ మరియు ఎక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆయనను సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనిమెళ్ళ శివకుమార్, సభ్యులు వెంకటయ్య, మల్లిఖార్జునరావు, గిరి, శివప్రసాద్, రమేష్, మునీంద్రారెడ్డి, సుబ్బరామరాజు, నన్నూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### నెల్‌క్యాస్ట్‌లో పర్యావరణ దినోత్సవం




నెల్‌క్యాస్ట్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 5న నెల్‌క్యాస్ట్ ఉద్యోగులు పర్యావరణ దినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉద్యోగులు అందరూ మోటారువాహనాలు వదలి కాలి నడకన, సైకిళ్లమీద డ్యూటీకి హాజరైనారు. నెల్‌క్యాస్ట్ జనరల్ మేనేజర్ అడ్మినిస్ట్రేషన్ ఎస్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ నెల్‌క్యాస్ట్ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మేనేజ్‌మెంట్ వారు తమవంతు సహకారం అందిస్తారని తెలిపారు. ఉద్యోగులు అందరూ వాతావరణాన్ని రక్షించేందుకు తగు జాగ్రత్తలు, నియమాలను పాటిస్తానని ప్రతిజ్ఞ చేశారు. చెట్లునాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నెల్‌క్యాస్ట్ జనరల్ మేనేజర్ ఫైనాన్స్ డి.రవీంద్రనాథ్‌రెడ్డి, జిఎమ్‌లు డి.మునిచంద్రయ్య, పి.కోటిరెడ్డి, సిహెచ్ శ్రీనివాసరావు, బ్రహ్మానందరెడ్డి, పర్సనల్ మేనేజర్ టి.మురళీకృష్ణ, డి.గజపతి కంపెనీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ అనిమెళ్ళ శివకుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు

ఈనెల 12వ తేదీన జరగనున్న ఉపఎన్నికల నేపథ్యంలో 3వతేదీ స్థానిక దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో డిఆర్‌డిఎ పిడి యుగంధర్ ఆధ్వర్యంలో స్టేట్, సెంట్రల్ ఉద్యోగులకు సంబంధించి ఎన్నికల నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి యుగంధర్ పోలింగ్ బూతుకు సంబంధించి ఓటరుగుర్తింపుకార్డు, జాబితాలో ఓటరుపేరు నమోదు, ఓటరునమోదుపత్రం, పోలింగ్ కేంద్రాల్లో గుర్తింపు కలిగిన ఏజంటు నియామకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పోస్టల్ సిబ్బంది, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మేషం



అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

ఉద్యోగులపై అధికారుల అభిమానం ఉంటుంది. పోటీపరీక్షలను విజయవంతంగా పూర్తిచేస్తారు. గృహోపకరణాలు క్రొత్త వస్తువులు సమకూర్చుకొంటారు. ఆర్థికంగా బలపడి, వ్యాపారవృద్ధికి చేసే కృషి ఫలించి ఆదాయం పెరుగుతుంది. వృత్తిపరంగా తీరికదొరకని పని ఉంటుంది. సమయానుకూల ప్రవర్తన తెలివితేటలతో పనులు జరుపుకొంటారు.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

బంధువర్గంలో అనారోగ్య వార్తలు వినడం, హఠాత్తుగా ప్రయాణాలు చేయడం జరుగుతుంది. కొందరు బంధుమిత్రవర్గంలో వారికి సహాయపడతారు. వృత్తిపరంగా విశ్రాంతి ఉండదు. ఆర్థికస్తోమత, వసరులు, పెట్టుబడులను గూర్చిన ఆలోచనలు ఎక్కువగా ఉంటాయి. వృత్తివ్యాపారాలలో సామాన్య ఆదాయం ఉంటుంది. ఖర్చులు తగ్గించుకొనే ప్రయత్నాలు జరపాలి.


## మిథునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

పిల్లల విద్యా, వివాహ విషయాలలో మధనపడతారు. చేపట్టిన పనులు నిదానంగా సాగడంతో టెన్షన్ ఉంటుంది. ఆర్థికపరమైన నిర్ణయాలు, స్థిరాస్తుల లావాదేవీలలో తొందరపడవొద్దు. వృత్తి వ్యాపారాలలో ఆదాయం సంతృప్తిగా ఉండినా ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటాయి. ఉద్యోగప్రయత్నాలలో అవకాశాలు దొరుకుతాయి. దైవక్షేత్ర సందర్శనాలు, ప్రయాణాలుంటాయి.


## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

క్రొత్తస్థలాలు, స్థిరాస్తుల లావాదేవీలకు అవకాశాలు దొరుకుతాయి. రావలసిన బాకీల వసూలుపై వత్తిడి పెంచుతారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత, తీర్థయాత్రలు, క్షేత్ర సందర్శనలకై ప్రయాణాలుంటాయి. ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని క్రొత్త పథకాలతో వృత్తి, వ్యాపారాలలో ముందుకుసాగుతారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది.


## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

కుటుంబసభ్యుల మధ్య ముఖ్య విషయాలు చర్చకు వస్తాయి. గృహోపకరణాలు కొంటారు. పెట్టుబడులపై ఆదాయం పెరుగుతుంది. క్రొత్తకాంట్రాక్టులు, నిర్మాణాలకు అనుమతులు దొరుకుతాయి. ఆర్థికంగా సాహస నిర్ణయాలు చేసి మేలుపొందుతారు. వృత్తిపరంగా తీరిక ఉండదు. వ్యాపారవర్గాలకు ఆదాయము సామాన్యంగా ఉంటుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

అవసరాలకు అప్పులు చేయకతప్పని పరిస్థితి, కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం, ప్రభుత్వ కార్యాలయాలలో పనులు జరగకపోవడం ఉంటుంది. వృత్తి ఉద్యోగ నిర్వహణలో శ్రమ ఇబ్బందులుంటాయి. వ్యాపారవర్గాలకు ఆర్థికావకాశాలు చేజారిపోవచ్చును. బంధువులు సహచరుల నుండి విమర్శలు ఎదుర్కొనవలసి ఉంటుంది. ఒక ముఖ్యకార్యానికి వనరులు సమకూర్చుకొనే పనిలోపడతారు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది 08.06.2012 నుండి
తేది. 14.06.2012 వరకు.

ఈ వారం మకరకుంభమీనమేషరాశులలో చంద్రుడు, వృషభంలో రవిగురుశుక్రకేతువులు, మిథునంలో బుధుడు, సింహంలో కుజుడు, కన్యలోశని, వృశ్చికంలో రాహువు సంచరిస్తారు.

### పంచాంగము:

తేది 11 సోమవారము శుక్రమౌఢ్యమి సమాప్తి.

### ముహూర్తములు :

తేది 14 గురువారము ఉదయం గంట 8 నుండి 10లోగా కర్కాటకలగ్నమున వ్యాపార, విద్యారంభ, అన్నప్రాశన ఉపనయనములు.

### జ్యేష్ఠమాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 08 | శుక్ర | చతుర్థి | ఉ॥గం.9.20ని॥ |
| తేది. 09 | శని | పంచమి | ఉ॥గం.8.20ని॥ |
| తేది. 10 | ఆది | షష్ఠి | ఉ॥గం.7.44ని॥ |
| తేది. 11 | సోమ | సప్తమి | ఉ॥గం.7.34ని॥ |
| తేది. 12 | మంగళ | అష్టమి | ఉ॥గం.7.57ని॥ |
| తేది. 13 | బుధ | నవమి | ఉ॥గం.8.50ని॥ |
| తేది. 14 | గురు | దశమి | ఉ॥గం.10.13ని॥ |


## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వ్యాపారవర్గాలకు రోజువారి లావాదేవీలు సామాన్యంగా ఉండి ఆశించిన ఆదాయం ఉండదు. అనుకున్న పనులకు ఆటంకాలుండగలవు. పెట్టుబడులు షేర్లపై ఆదాయము అసంతృప్తి కలిగిస్తుంది. క్రొత్త ఆర్థికావకాశాలు వెనుకబడగలవు. కొన్ని ముఖ్య విషయాలందు నిర్ణయాలు చేయలేక ఆందోళన పొందుతారు. వృత్తి, ఉద్యోగనిర్వహణలో చిన్నచిన్న ఇబ్బందులు ఎదురుకాగలవు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

గతించిన విషయాలపై ఆరోపణలు, కోర్టు కేసులు ప్రారంభం కావచ్చును. బంధుముఖ్యులందు అనారోగ్య బాధలుంటాయి. కుటుంబంలో సహకారం లోపించి, చికాకులు కలిగించవచ్చును. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. వృత్తివ్యాపారాలలో శ్రమకు తగ్గ ఫలితం ఉండదు. వ్యాపార భాగస్వామ్య అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు చేజారిపోగలవు.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

షేర్లు పెట్టుబడుల మీద ఆశించినస్థాయిలో లాభాలుండవు. కుటుంబసభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగార్థుల కృషి ఫలించే స్థితి ఉంది. వస్తు వాహన గృహారిపేర్లు చేపట్టగలరు. వృత్తివ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. వ్యాపారవృద్ధి పథకాలు ప్రణాళిక ఏర్పాటుచేసి చర్చించగలరు. స్థిరాస్తుల క్రయవిక్రయాలు కొద్ది రోజులు వాయిదా వేసుకొనడం మంచిది.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వాహనాలు నడిపేటప్పుడు, కరెంటు యంత్రాల పనులు చేసేవారు జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగులకు అధికారుల సహకారం, సహచరుల ప్రశంసలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలలో ఒప్పందాలలో సముచిత నిర్ణయాలు తీసుకొంటారు. వృత్తిపరంగా విశ్రాంతి ఉండదు. కొందరు మిమ్మల్ని ప్రలోభ పెట్టే ప్రయత్నాలు చేస్తారు. కావున జాగ్రత్త అవసరం.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

నిక్కచ్చిగా వ్యవహరించడం వల్ల మీ పై విమర్శలు వస్తాయి. వృత్తి వ్యాపార వర్గాలకు ఆదాయం పెరుగుతుంది. బంధువుల రాకపోకలు, ప్రముఖులను కలుసుకోనడం జరుగుతుంది. బిడ్డల విద్యావృద్ధి, వివాహ ప్రయత్నాలపై దృష్టి పెడతారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత, రావలసిన బాకీలు కొంత మేరకు వసూలు కాగలవు. ఇంటర్వ్యూ అవకాశాలు దొరుకుతాయి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

వృత్తి వ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. నిర్మాణాలకు, ఇతర ఆర్థికావసరాలకు ఋణాలు చేయవలసిరావచ్చును. రావలసిన బాకీలు వాయిదాపడగలవు. వ్యవహారాలలో విజయం, అనుకున్న పనులు సక్రమంగా జరగడం ఉంటుంది. వాణిజ్యపరంగా క్రొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాలు లభిస్తాయి. పోటీపరీక్షలలో ప్రతిభ కనబరుస్తారు. ఆరోగ్యలోపం స్వల్పంగా బాధిస్తుంది.

# ఉక్కపోతతో గుండెకోత

వద్దు బాబోయ్! ఈ ఎండాకాలం! ఎప్పుడూ చూడలేదు. ఇంత ఎండ అని ప్రతి ఏటా మనమనుకుంటూనే వుంటాం. అలాగని ఎండాకాలం రాకుండా వుంటుందా? మండే ఎండలు మన మీద దాడి చేయకుండా వుంటాయా? కాని ఈ ఏడు ఎండాకాలాన్ని అలా అనుకోవడానికి వీల్లేని పరిస్థితి కనిపిస్తోంది. మండే ఎండ మాత్రమే అయితే ఫర్వాలేదు. ఎండతో పాటు ఊపి రాడనివ్వని ఉక్కపోతనే భరించలేకున్నాం. ఈసారి ఉక్కపోత విశ్వరూపం ప్రదర్శిస్తుండడంతో వయోవృద్ధులు, పిల్లలు భరించలేకున్నారు. వడదెబ్బ తగలడంతో కొంత మంది ప్రాణాలొదిలేస్తున్నారు. దానికి తగ్గట్టు వడదెబ్బ తగలకుండా, ఉక్కపోత నుంచి ఉపశమనం పొందుదామన్నా కరెంటుకోత ఒకటి. ఆ అవకాశం ఇవ్వడంలేదు. పెరిగే జనాభాకు తగినంత విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పట్ల ప్రభుత్వం జాగ్రత్తలు చేపట్టకపోవడంతో ఈ కరెంటుకోతను ప్రజలు భరించాల్సి వస్తుంది. మే నెల మొదట్లో కరెంటుకోత వుండదని ప్రకటించారు విద్యుత్‌శాఖ అధికారులు. కాని అది ఆచరణలో వారం రోజులు మాత్రమే నిలిచింది. ఉత్పత్తి కేంద్రాల్లో సాంకేతిక వైఫల్యాలని, డిమాండు ఎక్కువైందని ఇలా రకరకాల కారణాలు చెబుతూ నగరంలో రెండుగంటలు, పట్టణాల్లో మూడుగంటలు, మండలాల్లో నాలుగుగంటలు విద్యుత్‌కోత న్నారు. కాని వాస్తవానికి నగరంలో నాలుగు గంటలు, పట్టణాల్లో తొమ్మిదిగంటలు, గ్రామాల్లో 12గంటలు విద్యుత్ సరఫరా వుండడంలేదు. దారుణమేంటంటే గ్రామాల్లో రాత్రి 8గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు, తెల్లవారుజామున మరో గంట విద్యుత్ సరఫరా వుండడం లేదు. అంటే గ్రామాల్లో విద్యుత్ కోతకాదు, సరఫరా ఎన్ని గంటలు వుంటుందో ప్రకటిస్తే సరిపోతుంది. ఇక ఈ కరెంటు కోతతో రైతుల పరిస్థితి మరీ దయనీయంగా వుంది. పంటలకు నీరందక, కరెంటు ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ కంటి మీద కనుకులేకుండా గడపాల్సి వస్తుంది. సౌకర్యాలు మనిషి సృష్టించాడేకాని వాటిని క్రమబద్ధంగా వినియోగించుకోవడం మాత్రం చేయడంలేదు. ఈ వైపరీత్యాలకు అదే కారణంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజలు, అధికారులు సమష్టి ఆలోచనతో సమన్వయంగా స్పందిస్తే ఈ సమస్యకు పరిష్కారం కనిపిస్తుంది.

# కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు కష్టాలు

విద్యను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ కళాశాలలను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా విద్యాశాఖ మరో ఉత్తర్వు జారీచేసింది. జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్‌కు ఇదొక ప్రతిబంధకం. నెల్లూరు జిల్లాలో సుమారు 176 కళాశాలల్లో 26మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా వీటిలో 252 మంది కాంట్రాక్టు లెక్చరర్స్ పనిచేస్తున్నారు. ఆ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టే వారి కాంట్రాక్టు రెన్యువల్ చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మౌలిక వసతుల కల్పన, సబ్జెక్టువారీగా లెక్చరర్స్‌ను నియమించడం చెయ్యకపోవడం ద్వారా విద్యార్థులు ప్రైవేటు కళాశాల వైపు మొగ్గుచూపేలా ప్రభుత్వమే చేస్తుంది. ఆ వెంటనే ఇలా విద్యార్థుల సంఖ్యతో కాంట్రాక్టు లెక్చరర్స్ రెన్యువల్‌కు ముడివేస్తోంది. అంటే వారిని అయోమయస్థితిలోకి నెట్టి అరాకొరా నిధులతో ఆ కళాశాలలను కొనసాగిస్తూ క్రమేణా వాటిని మూసివేయడానికి మార్గం సుగమం చేస్తోంది. ఇప్పటికే విద్యార్థులు ఆసక్తిచూపని గ్రూపులను మూసేస్తూ వస్తోంది. పొమ్మనకుండా పొగబెట్టడం అంటే ఇదేనేమో! ప్రపంచబ్యాంకుతో ఎప్పుడైతే చంద్రబాబునాయుడు ఒప్పందాలు కుదుర్చుకున్నాడో అప్పుడే ప్రభుత్వవిద్యకు చరమగీతం మొదలయ్యిందన్న విషయం తెలిసిందే. మ్యాజిక్ నెంబరు 2020కి ప్రభుత్వవిద్య ప్రైవేటుపరం అయ్యే సూచనలు ఈ చర్యల ద్వారా అవగతమవుతున్నాయి.


# పెళ్లి సంబంధాలు



## వధువు కావలెను

1. 1984 జూలై 27 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ(ఇ.సి.ఇ) మద్రాసు. ఉద్యోగం టి.సి.యస్(బెంగుళూరు) కంపెనీ మీద లండన్‌లో 31/2సం॥ ఉద్యోగం. ప్రస్తుతం జీతం 75,000/- నెలకు. ఆస్తి విలువ 21/2కోట్లు. ఉన్నతమైన మధ్యతరగతి రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1980 జనవరి 2 జననం. ఎత్తు 5'9". చదువు యం.టెక్(ఆర్.ఇ.సి) కాలికట్. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(సి.టి.యస్) చెన్నై, జీతం 60.000/- నెలకి. ఆస్తివాటా 75లక్షలు. ఉన్నతమైన మధ్యతరగతి రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1984 జనవరి 14 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(ఇ.సి.ఇ), యం.యస్(ఇ.సి.ఇ) అమెరికా. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(నెట్ నెంబర్ ఇంక్) అమెరికా ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం అనంతపూర్‌జిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్. ఆస్తివిలువ 20కోట్లు.
4. 1983 సెప్టెంబరు 25 జననం. ఎత్తు 5'10". చదువు బి.టెక్(ఐ.టి) యం.బి.ఎ(అమెరికా) వ్యాపారం హైదరాబాద్. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివాటా 30కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
5. 1984 ఆగష్టు 28 జననం. ఎత్తు 5'10". చదువు యం.సి.ఎ(ఆర్.యం.కె కాలేజ్, చెన్నై). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంపెనీ ఐ.పిస్టాఫ్. బెంగుళూరు. జీతం నెలకు 50.000/-. ఆస్తివిలువ 25లక్షలు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.

## వరుడు కావలెను



6. 1982 జనవరి 12 జననం. ఎత్తు 5'4". చదువు యం.బి.బి.ఎస్(నారాయణ మెడికల్ కాలేజి). ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివాటా 11/2కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1986 జూలై 28 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఇ(ఐ.టి). ఉద్యోగం టి.సి.యస్(బెంగుళూరు). జీతం నెలకు 40,000/-. ఆస్తివిలువ 9కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా.
8. 1990 జూలై 4 జననం. ఎత్తు 5'31/2". చదువు బి.టెక్(ఇ.ఇ.ఇ) నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, హైదరాబాద్. ఆస్తివాటా 15కోట్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
9. 1986 జూలై 3 జననం. ఎత్తు 5'41/2". చదువు బిఫ, యం.బి.ఎ. ఉద్యోగం చెన్నై, ఆస్తివాటా 10కోట్లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం మద్రాసు.
10. 1985 మార్చి 2 జననం. ఎత్తు 5'3". చదువు యం.బి.బి.యస్(మద్రాసు). యం.డి(1సం॥) రేడియాలజీ, కర్నాటక. స్వస్థలం నెల్లూరుజిల్లా. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 10కోట్లు.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ఫ్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



ఇదీ నా కథ - 53
(1924 - 2011)

# నా విదేశీయానం




ముఖ్యమంత్రి అంజయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీరామమూర్తి గారు తెలుగు భాష ప్రాముఖ్యాన్ని గురించి, తెలుగు సంస్కృతి విశిష్టతను గురించి మాట్లాడి కృష్ణారావు గారు రాని లోటు తీర్చారు. సుప్రసిద్ధ నటీమణులు జమున, కాంచన ఎవ్వరూ ఊహించని విధంగా తెలుగు పాటలు పాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. రెండవరోజు సమావేశంలో నేను వక్తగా పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి తెలుగు సంస్కృతిని గురించి సంప్రదాయాల గురించి పద్యగద్యాత్మకంగా ప్రసంగించాను. తర్వాత మలేషియా తెలుగు సంఘం తరఫున కొందరు ప్రసంగించారు. సాయంత్రం కొందరు గాయనీ గాయకులు పాడిన పాటలు అందర్నీ ఆనందార్ణవంలో ముంచేశాయి. మూడవరోజు తెలుగు భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవలసిన అంశం మీద చర్చా గోష్ఠులు జరిగాయి. తర్వాత ఉభయ దేశాల వారు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిల్చి సభలకు చక్కని ముగింపునిచ్చాయి.

మనదేశంతో పోల్చుకుంటే జనాభాపరంగాను భౌగోళికంగా మలేషియా చాలా చిన్నదేశం. కాని అభివృద్ధిపరంగా మనకంటే ఎంతో ముందున్న దేశం. నాల్గవరోజు నేనూ, పేకేటి మరికొందరు మిత్రులం కలిసి ఒక టూరిస్టు బస్సులో బయలుదేరి మలేషియా నలుమూలలా పర్యటించాం. ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టయిన ఆ దేశం సాధించిన ప్రగతిని తనివితీరా తిలకించే భాగ్యం మహాసభల మూలంగా మాకు కలిగింది.

తర్వాత నేనూ, పేకేటి శివరాం రోడ్డుమార్గన సింగపూర్ వెళ్ళాం. సింగపూర్ పేరు మోసిన వాణిజ్యకేంద్రం. ప్రపంచంలో కొత్తగా ఉత్పత్తి అయ్యే ఏ వస్తువైనా వాయువేగంతో వచ్చి సింగపూర్ ఒడిలో వాలుతుంది. కారణం ఆ దేశంలో దిగుమతి సుంకం లేకపోవడం. అందువలన అన్ని వస్తువులు ఇతర దేశాలకంటే చౌకగా లభిస్తాయి. అక్కడ వర్తక వాణిజ్యాల పైన ప్రభుత్వ ఆధిపత్యం ఉండదు.

సింగపూర్ ఒక మినీ ప్రపంచం. అక్కడ స్థానిక జనాభాకంటే రోజూ వచ్చిపోయే టూరిస్టుల సంఖ్య ఎక్కువ. సింగపూరొక నగరం మాత్రమే కాదు. ఆ పేరుతో పిలువబడే చిన్న దీవి. అక్కడ రహదారులు అద్దాలను మరిపిస్తుంటాయి. ఇక భవన సముదాయాలను గురించి చెప్పనే అక్కరలేదు. పరిశుభ్రత ప్రతి అంగుళంలోనూ ప్రతిబింబిస్తుంది. నేనూ, పేకేటి అక్కడ రెండు రోజులు గడిపి కౌలాలంపూర్‌లో రూపొందించిన డాక్యుమెంటరీ ఫిలిం తీసుకొని ఇండియా వచ్చాం. హైదరాబాద్ చేరుకోగానే ఆ డాక్యుమెంటరీని మండలి వెంకట కృష్ణారావుగారికి చూపించాం. నేను కౌలాలంపూర్ సభల్లో పాల్గొనలేకపోయినా ఆ వైభవాన్నంతా కళ్ళకు కట్టినట్లు చూపించారని మా ఇద్దరినీ అభినందించారు కృష్ణారావుగారు.

## అమెరికా పర్యటన

అప్పట్లో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట శాసనసభ్యుడుగా ఉన్న నా చిరకాల మిత్రుడు బి.రామారావు ఒక రోజు నా వద్దకు వచ్చి ఈ సంవత్సరం (1981) మే నెల 23, 24 తేదీలలో అమెరికాలోని చికాగో నగరంలో తానా(తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) మహాసభలు జరుగుతున్నాయి. మీరూ వస్తే ఇద్దరం కలిసి వెళ్దామన్నాడు. నాకూ రావాలనే ఉంది. కాని ప్రేక్షకుడుగా మాత్రం రాను. ఆ వేదిక మీద నేను మాట్లాడే అవకాశముంటేనే వస్తాను అన్నాను. ఆ ఏర్పాట్లన్నీ నేను చూస్తాను. మీ ఖర్చు కూడా నేనే భరిస్తాను అన్నాడు రామారావు.

> సింగపూర్ ఒక మినీ ప్రపంచం. అక్కడ స్థానిక జనాభాకంటే రోజూ వచ్చిపోయే టూరిస్టుల సంఖ్య ఎక్కువ. సింగపూరొక నగరం మాత్రమే కాదు. ఆ పేరుతో పిలువబడే చిన్న దీవి.

మరొకసారి అంత మంచి అవకాశం రాదని రామారావుతో కలిసి అమెరికా బయలుదేరాను. మాతో పాటు అనేక మంది కళాకారులు, గాయకులు, కొందరు రాజకీయ నాయకులు వచ్చారు. మేం ప్రయాణించిన విమానం అమెరికా కాలమానం ప్రకారం 22వ తేది రాత్రి తొమ్మిది గంటలకు 'చికాగో' ఏర్‌పోర్టు చేరింది. విమానంలో నుండి క్రిందికి చూస్తే ఆ నగరం భూతల స్వర్గంలా నాకనిపించింది. 23వ తేది ఉదయం 9.30నిమిషాలకు మహాసభలు ప్రారంభమయ్యాయి. ఆ సభలకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన తెలుగువాళ్ళు సుమారు పదివేల మంది వుంటారు.

'చికాగో' నగర మేయర్ మహాసభలను ప్రారంభించారు. వేదిక మీద వారితో పాటు 'తానా' అధ్యక్షులు, మన రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి ఎ.మదన్‌మోహన్, అమెరికాలోని మరో తెలుగు అసోసియేషన్ 'ఆటా' అధ్యక్షులు, మరి కొందరు ప్రముఖులు ఆసీనులయ్యారు. మొదటిరోజు నేను ప్రేక్షకుడుగా కూర్చొని అందరి ప్రసంగాలను శ్రద్ధగా విన్నాను. రెండవ రోజు నాకు మూడు నిమిషాలు మాట్లాడే అవకాశమిచ్చారు. అంత కొద్ది వ్యవధిలో నా మనో భావాలను పూర్తిగా వెల్లడించడం సాధ్యం కాదని నా ప్రసంగాన్ని ఇలా ప్రారంభించాను.

సభకు నమస్కారం. భారతదేశం నుండి ఆధ్యాత్మిక రాయబారిగా విచ్చేసిన స్వామి వివేకానంద ప్రసంగించిన వేదిక ఇది. ఈ సందర్భంగా వారిని మనసారా స్మరిస్తూ తెలుగుభాష ఔన్నత్యాన్ని గేయరూపంలో వినిపిస్తానంటూ...

ఎంత కమ్మని భాష మనది
ఎదను కదిపే భాష మనది
అన్ని భాషలలోని అందాలు చవిచూసి
వెన్ను మీరిన భాష మనది
వన్నె కెక్కిన భాష మనది!
విన్న కొద్దీ రుచులు పెరిగి కరిగే భాష
విరజాజి పూవులా పరిమళించే భాష
చిదిమిన పాల్గారు సొదుగు కల్గిన భాష
సెలయేటి ఊటలా సేదతీర్చే భాష
పడుచు రాయంచలకు నడక నేర్పిన భాష
కదలి అంచులు దాటి కదను త్రొక్కిన భాష
సరిగమల నవ్వడికి విరిసి కురిసే భాష
సాగినా ఆగినా సొగసు తరగని భాష
శాతవాహనులింట- చివురు తొడిగిన భాష
కాకతీయుల సిరికి - గంధమలదిన భాష
నన్నయ్య నానుడికి నాణె మద్దిన భాష
తిక్కన్న శైలిని తీర్చిదిద్దిన భాష
॥ఎంత॥

(ఇంకా వుంది)




నివాళి

మంచికి, మానవతకు ప్రతిరూపం
ప్రేమానురాగాలతో మా ఇంట వెలిగే దీపం
మా అందరికీ ప్రేమను పంచిన అమృతమూర్తి

**శ్రీమతి సి. సుదర్శనమ్మ**

తేది 31.05.12 గురువారం స్వర్గస్తురాలైనారు.

వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ...

సి.దయాకర్‌రెడ్డి - భర్త
డా॥ సి.మోహన్‌రెడ్డి, చెన్నై
డా॥ సి.యం.కె.రెడ్డి - నిర్మల, చెన్నై
డా॥ సి.యం.కిషోర్‌రెడ్డి - లీలాదేవి, చెన్నై
డా॥ కె.ఆర్.రెడ్డి - హరిత, కాకినాడ
కుమార్తెలు
శ్రీమతి జయమ్మ - కె.జగన్మోహన్‌రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం
శ్రీమతి కామమ్మ - పి.రాఘవరెడ్డి, వావిళ్ల
మనవళ్ళు, మనుమరాండ్రు
శ్రీమతి సుప్రియ, డా॥ వై.సుబ్బారెడ్డి, కుమారి శ్రీజ, విజయవాడ,
కె.సందీప్, చెన్నై

PDF Compressor Free Version





## ఎట్టెట్టా...?

రెడ్డా...ఇన్ని రోజులూ వున్న ఒకే ఒక నమ్మకం ఇయ్యాలతో పోయిందయ్య. ఏదన్నా అన్యాయం జరిగితే కోర్టులో న్యాయం జరుగుద్దిలే అనే నమ్మకం ఉండేది ఇప్పుడు జడ్జీలు కూడా కోట్లు తీసుకుని వాళ్ళేసుకునే నల్లకోటుకు అన్యాయం చేస్తున్నారంటకదా రెడ్డా... నిన్న మా పెద్దోడు చెప్పాడు, ఆ గాలాయన అందరికీ బెయిలు కోసం జడ్జీలతో 60 కోట్లతో బేరం పెట్టాడంటకదా. ఇట్టయితే ఇక ఎవరికైనా న్యాయం జరిగే అవకాశమే లేదా...?

అలా ఎందుకనుకుంటావురా... ఇపుడు గాలి జనార్ధనరెడ్డి చేసిన వెధవపనులకు తోడుగా ఈ బెయిలు వ్యవహారంతో వాడి కథ ముగిసిపోయినట్లే ఇంక ఈ జన్మలో అతను బయటకి రాడు. నిజంగా తప్పుచేసినవాడు సాక్ష్యాలతో దొరికితే ఎట్టి పరిస్థితుల్లో బయటకొచ్చే ప్రసక్తిలేదు.

1992 ఏప్రెల్ 23వ తేదీ టైమ్స్ అవ్ ఇండియా పేపర్లో హర్షద్‌మెహతా గురించి మొదటిసారిగా సుచేతా దలాల్ అనే జర్నలిస్టు సంచలనాత్మక కథనాన్ని రాసింది. భారతీయ స్టాక్ మార్కెట్‌లో హర్షద్‌గాడు చేసిన గోల్‌మాల్‌లను సమాజానికి ఆమె తెలియజేసింది. ఆ కథనాల ఆధారంగా రంగంలోకి దిగిన సిబిఐ 92నవంబర్ 9వ తేదీన హర్షద్‌ని అరెస్టు చేసింది. ముంబైలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ వేలకోట్ల రూపాయలకు పడగలెత్తిన హర్షద్‌మెహతా అప్పటి నుండి బయటకేరాలేదు. కేసు విచారణలో వుండగానే 2001 డిసెంబర్ 31వతేదీ జైల్లోనే చచ్చిపోయాడు. తప్పుచేసినవాడు ఆధారాలతో దొరికితే ఇవాళ బయటకొచ్చినా రేపు లోపలకు వెళ్లాల్సిందే అనడానికి ఇదే పెద్ద ఉదాహరణ.

రెండో విషయానికొస్తే స్టాంపుల కుంభకోణంలో జైలు పాలైన అబ్దుల్ కరీంతెల్గి ఇంతవరకూ బయటకే రాలేదు, ఇక ఇప్పట్లో రాలేడు కూడా. ఇక 35సంవత్సరాలకే అతి చిన్న వయస్సులోనే 2006లో జార్ఖండ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2008 వరకు రెండేళ్ల పదవిలో కొనసాగిన మధుకోడా అక్రమ మైనింగ్ విధానంలోనూ, విదేశాల నుండి అడ్డదారిలో డబ్బు తరలించిన మనీ లాండరింగ్ కేసులోనూ 2009 అక్టోబర్ 10వతేదీ అరెస్టయ్యాడు. జార్ఖండ్ ప్రభుత్వ అనుమతితో 2011జూలైలో మధుకోడాని తీహార్ జైలుకు తరలించి ఇప్పటికీ విచారిస్తూనే వున్నారు. దాదాపు 4వేల కోట్లరూపాయలు అక్రమంగా విదేశాల నుండి అడ్డదారిలో భారతదేశానికి తరలించినట్లుగా అతనిపైన ఆరోపణలున్నాయి.

ఎక్కడో తులసివనంలో గంజాయి మొక్కలాగా పట్టాభిరామరావులాంటి జడ్జీలు వున్నారని మొత్తం న్యాయ వ్యవస్థనే తప్పుబట్టడం మంచిది కాదురా...!

ఎట్టెట్టా...!

# ప్రజాభిమానాన్ని మరువను

(మొదటిపేజీ తరువాయి)

ఇంట్లో మనిషిలాగా నన్ను ఆదరించారు... అభిమానించారు. నాకు తెలిసి నేను ఎవరికీ అపకారం చేసి ఎరుగను. చేతనైనంతవరకు ఉపకారమే చేస్తుంటాను. ఆ మంచితనమే ఈరోజు ప్రజలు నన్ను ఇంతగా ఆదరించేలా చేసిందేమోననిపిస్తుంది. పట్టణాలలో, గ్రామాలలో ప్రజల నుండి వస్తున్న స్పందన, వారి అభిమానం చూస్తుంటే శాశ్వతంగా ఈ ప్రజలమధ్యే వుంటూ వారి సేవకే అంకితమైపోవాలనిపిస్తుంది.

లాయర్ :- ఈ ఎన్నికలలో మీకు గెలుపు అవకాశాలు ఎలా వున్నాయి?

టీఎస్సార్ :- నెల్లూరుజిల్లా ప్రజలు ఎంతో విజ్ఞులు, మేధావులు. రాష్ట్ర రాజకీయాలలోనే నెల్లూరుజిల్లాకు ప్రత్యేకగుర్తింపు వుంది. రాష్ట్ర రాజకీయాలనే ప్రభావితం చేయగల ప్రజలు ఈ జిల్లాలో వున్నారు. ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారని ఆశిస్తున్నాను. ఈ దేశంలోగాని, ఈ రాష్ట్రంలో గాని, ఈ జిల్లాలోగాని పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వాలలోనే. కాబట్టి ప్రజలు కాంగ్రెస్‌కే ఓట్లేస్తారనేది నా గట్టి నమ్మకం.

లాయర్ :- జిల్లాలో కాంగ్రెస్ నాయకులు సహకరిస్తున్నారా?

టీఎస్సార్ :- మా నాయకులను చూస్తుంటే నా బదులు వాళ్లే పోటీ చేసినట్లుగా వుంది. నేనన్నా కొంచెం విశ్రాంతి తీసుకుంటున్నానేమోగాని, మా నాయకులు, కార్యకర్తలు తీరికలేకుండా శ్రమిస్తున్నారు. ఒక మంచి సైన్యం నాకు దొరికింది. వారి సహకారం, నా కోసం వారు పడుతున్న కష్టం మరువలేను.

లాయర్ :- మీరు ప్రచారంలో విమర్శలజోలికి పోవడం లేదు. ఎందుకని?

టీఎస్సార్ :- మొదటినుండి కూడా నాకు ఎదుటివారిని వేలెత్తిచూపే అలవాటు లేదు. నేను చేయగలిగింది చెప్పడమే నాకు తెలుసు. ప్రస్తుతం నెల్లూరు జిల్లా ప్రజలకు నేను చేయగలిగినదే చెబుతూ వారి అభిమానాన్ని సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తున్నాను... అని చెప్పి ఆయన ముగించారు.

# 'సెమీ'పోరులో అమీతుమీ

(మొదటిపేజీ తరువాయి)

లోకానికి తేటతెల్లమవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి నెలకొంది. సిబిఐ కేసులు, అవినీతి ఆరోపణలు, జైళ్లు, బెయిళ్లు, ఈడి దర్యాప్తులు, మంత్రుల వివాదాస్పద కేసులు... రాష్ట్రంలో ఇవి తప్పితే పరిపాలన గురించి వినపడడం లేదు. కనపడడం లేదు. రాష్ట్రంలో జగన్నామస్మరణ జరుగుతుంది. జగన్ జైలు నుండి బయట కొస్తాడా? రాడా? అనేది ఒక ప్రశ్నయితే, జగన్ పార్టీకి ఉపఎన్నికలలో ఎన్ని సీట్లు వస్తాయనేది? మరో ప్రశ్న. రాష్ట్రంలో ఒక లోక్‌సభ, 18అసెంబ్లీలకు ఉపఎన్నికలు జరుగుతున్నాయి. తెలంగాణలో పరకాలలో మాత్రమే ఎన్నికలున్నాయి. ఇక సీమాంధ్రలో ప్రతి జిల్లాలోనూ ఉపఎన్నికలున్నాయి. కాంగ్రెస్ పెద్ద ప్రజాస్టార్ అనుకుంటున్న మెగాస్టార్ చిరంజీవి రాజీనామా వల్ల చిత్తూరుజిల్లా తిరుపతి అసెంబ్లీకి ఉపఎన్నిక జరుగుతుంది. మిగిలినవి జగన్‌కు మద్దతుగా రాజీనామా చేసిన వారి స్థానాలే!

నెల్లూరు లోక్‌సభను పక్కనపెడితే 18అసెంబ్లీలలో ఎవరెన్ని గెలుస్తారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 18స్థానాలలో 17మంది జగన్ కోసం రాజీనామాచేసినవాళ్లే కాబట్టి వాళ్లంతా గెలిస్తేనే రాష్ట్రంలో జగన్ హవా నడుస్తున్నట్లు లెక్క. కనీసం 15కిపైగా సీట్లు వస్తే జగన్ నిలదొక్కుకుంటాడని ఏ మాత్రం పది, పన్నెండు సీట్లొచ్చినా క్రమక్రమంగా ఆయన ఇమేజ్ తగ్గిపోవచ్చునేది ఒక విశ్లేషణ. జగన్ జైలుకు వెళ్లకముందు కొన్ని స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు గట్టి పోటీని ఎదుర్కొంటుండినారు. ఆయన జైలుకెళ్లడం, విజయమ్మ ప్రజల్లోకి రావడంతో ప్రజలలో సానుభూతి పెరిగి వాళ్లు కూడా గెలుపుబాట పట్టారనేది ఒక టాక్! తెలంగాణ సెంటిమెంట్ వల్ల పరకాలలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ సమస్యలెదుర్కొంటున్నారు. పత్తివాడ, నర్సాపురం నియోజకవర్గాలలో ఈ పార్టీ అభ్యర్థులు గట్టిపోటీని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది.

ఉపఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్‌కే అత్యధిక సీట్లు వస్తాయని కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు సైతం ఒప్పుకుంటున్నారు. కాకపోతే వీళ్ల టార్గెట్ జగన్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయకుండా కనీసం ఐదారు సీట్లనైనా తమ ఖాతాలోకి లాక్కోవడం. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులకు భారీమెజార్టీలు రాకుండా చూడడం.

2014సాధారణ ఎన్నికలకు ఈ ఉపఎన్నికలు సెమీఫైనల్స్ వంటివే! ఇప్పుడొచ్చే ఫలితాలను బట్టే 2014ఫలితాలు కూడా వుంటాయి. కాబట్టే ఈ ఉపఎన్నికలలో కాంగ్రెస్, తెలుగుదేశంలు సర్వశక్తులు ఒడ్డి పోరాడాయి. తమ పార్టీ ప్రస్థానానికి కూడా ఈ ఎన్నికలు ప్రారంభం కాబట్టే జగన్ జైలులో వున్నా ఏనాడు బయటకురాని తన తల్లి విజయమ్మను తాను లేని లోటును తీర్చేలా ప్రజలమధ్యకు పంపాడు. మరి ఇన్ని పార్టీలు నమ్ముకున్న ప్రజలు ఎవరి నమ్మకాన్ని నిలబెడతారో. ఎవరి ఆశలను తుడిచిపెడతారో?



ఈ నెల 3వ తేదీన నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన మోచర్ల రామకృష్ణయ్య కవి జయంతోత్సవాలలో పాపిశెట్టి నాగరాజును సత్కరిస్తున్న డి.వి.రమణయ్య, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, బి.వి.నరసింహం

# జోరు పెంచిన నేతలు
# జనం చేతిలో రాతలు

## ప్రచారంహోరు ఆగింది.. పోరు మిగిలింది!



**ఉపఎన్నికల రంగంలో వున్న అభ్యర్థుల తలరాతలను నిర్ణయించే పోలింగ్ తేదీ తరుముకొస్తుంది. ఈ నెల 12వ తేదీ ఉదయం 8గంటల నుండీ ఓటర్లు తమ తీర్పు చెప్పడం మొదలవుతుంది. ఆయా పార్టీల తరపున రంగంలోవున్న అభ్యర్థులు మాత్రం పదో తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులలాగా తెగ కష్టపడ్డారు. ఇప్పుడు ఫలితాల కోసం ఎదురుచూసే విద్యార్థులవుతున్నారు.**

జిల్లాలో ఉపఎన్నికల పోరు తారాస్థాయికి చేరింది. నెల్లూరు లోక్‌సభ, ఉదయగిరి అసెంబ్లీ రెండు ఉపఎన్నికలకు ముస్తాబయ్యాయి. అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమైంది. పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి.

ఇక బరిలోవున్న మూడు ప్రధానపార్టీలు ప్రచారాన్ని పతాకస్థాయిలో నిర్వహించాయి. నెల్లూరు లోక్‌సభలో కాంగ్రెస్ అభ్యర్థిగా వున్న టి.సుబ్బరామిరెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ఢిల్లీ నుండి, హైదరాబాద్ నుండి కాంగ్రెస్ అగ్రనేతలను నెల్లూరుకు దించి గల్లీల్లో తిప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి సుబ్బరామిరెడ్డి కాబట్టే కాంగ్రెస్ పార్టీలో ఊపు, ఉత్సాహం కనిపిస్తుంది. కాంగ్రెస్ శ్రేణులన్నీ కూడా సుబ్బరామిరెడ్డి విజయం కోసం ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి రాజమోహన్‌రెడ్డి పూర్తిగా సెంటిమెంట్ ఓట్లనే నమ్ముకుని వున్నాడు. జగన్ జైలులో వుండడంతో, జిల్లాలో విజయమ్మ ఒక విడత ప్రచారం నిర్వహించింది. 9వ తేదీ మరోసారి ప్రచారానికి రానుంది. జిల్లాలో ఆమె పర్యటనకు ప్రజల నుండి విశేషస్పందన లభించింది. సిటింగ్ ఎంపీగా ప్రజలలో ఆయనపట్ల వ్యతిరేకత వున్నా జగన్ పట్ల జనంలోవున్న అభిమానమే తమకు గెలుపునే కాక భారీ మెజార్టీని అందిస్తుందనేది వారి నమ్మకం. తెలుగుదేశం అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి శాయశక్తులా పోరాడుతున్నాడు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు జిల్లాలో ఒకటికి రెండుసార్లు తిరిగాడు. పార్టీలో అందరు నాయకులు కష్టపడుతున్నారు. మరి ఫలితం ఆశాజనకంగా వుంటుందా? అన్నదే ప్రశ్న.

ఉదయగిరి అసెంబ్లీలో ముక్కోణపుపోటీ నెలకొంది. ఇక్కడ జగన్ ఇమేజ్‌తో పాటు కులప్రభావం కూడా కనిపిస్తుంది. కాంగ్రెస్, వైయస్సార్‌కాంగ్రెస్ అభ్యర్థులుగా వున్న కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిల మధ్య ఒక వర్గం వారి ఓట్లు చీలుతున్నాయి. తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేస్తున్న బొల్లినేని రామారావుకు బలమైన కమ్మ సామాజికవర్గం ఓట్లు అండగా వున్నాయి. దీనికితోడు వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పట్ల కొంత వ్యతిరేకత వుంది. అయితే జగన్ గాలి బలంగా వుంటే ఇవన్నీ పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు.

మొత్తానికి జిల్లాలో ఎన్నికల సందడి బాగానే వుంది. అయితే మొన్న కోవూరులో లాగా ఈసారి ఓటర్లకు ఓటుకు నోట్ల పంపిణీ లేకపోవడం ఆనందించాల్సిన విషయం. ఇది ఓట్లమ్ముకునే వాళ్లకి బాధకలిగించే విషయం కూడా!


## నివాళి



మాకు అమ్మ ప్రేమను పంచిన అమృతమూర్తి
మమతానురాగాలనందించిన ప్రేమమూర్తి

**శ్రీమతి సి. సుదర్శనమ్మ**

తేది 31.05.12 గురువారం స్వర్గస్తురాలైనారు.

వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ...

చెల్లెల్లు - మరిది
పందిళ్లపల్లి అరుణమ్మ - పట్టాభిరామిరెడ్డి

కొడుకు - కోడలు
పందిళ్లపల్లి హేమంత్‌రెడ్డి - సింధు

కూతురు - అల్లుడు
నిరూప - చెర్లో కోటారెడ్డి


మనుమరాలు
కామాక్షి (హాని)

PDF Compressor Free Version



# అద్భుతవ్యక్తి... సుబ్బార

## • కాంగ్రెస్ అగ్రనేతల కితాబు •



కాంగ్రెస్‌పార్టీకి గతంలో ఎంతోమంది వెన్నుపోటు పొడిచారు. చరిత్రను పరిశీలిస్తే అటువంటి వాళ్లంతా కాలగర్భంలో కలిసిపోయారు. చరిత్రహీనులుగా మిగిలారు. అంతేగాని మేరు పర్వతం లాంటి కాంగ్రెస్‌పార్టీని ఏమీ చేయలేకపోయారు. ఎంతమంది నాయకులు వేరుపడి సొంతకుంపట్లు పెట్టుకున్నా కాంగ్రెస్‌పార్టీకి ఏమీ కాదు. కాంగ్రెస్ నీడలో పెరిగిపెద్దయిన నాయకులు ఈరోజు ఆ కాంగ్రెస్‌పార్టీ మీదే విషం కక్కుతుండడం విచారకరం. జగన్మోహన్‌రెడ్డి తండ్రి వై.యస్.రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ వ్యక్తిగా పనిచేసాడు. కాంగ్రెస్ నాయకుడిగానే మరణించాడు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మాతో కలిసి ఆయన ఎంతగానో కృషి చేసారు. ఈరోజు ఆయన కొడుకు జగన్మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారు. చరిత్రలో ఇటువంటి వారినెంతోమందిని చూసింది కాంగ్రెస్‌పార్టీ. తనపై సిబిఐ కేసులు పెట్టారని, జైలుకు పంపారని జగన్ సానుభూతి ఓట్లకోసం కన్నీళ్లు కారుస్తుండడం దుర్మార్గం. అవినీతి, అక్రమాలకు పాల్పడితే కేసులు లేకుండా చేయాల్నా? చట్టం దృష్టిలో అక్రమాలకు పాల్పడితే జగన్ అయినా ఒకటే సామాన్య జనం అయినా ఒకటే! 600 కోట్లతో పెద్దభవంతి కట్టావు, ఆ ఆస్తి ఎలా సంపాదించావంటే నీ వద్ద సమాధానం లేదు. వేలకోట్ల పెట్టుబడులను అతికొద్దికాలంలో ఎలా తెచ్చుకున్నావని సిబిఐ ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పాల్సిందిపోయి కాంగ్రెస్‌పార్టీ మీద నిందలు మోపడం జగన్‌కు తగదు.

కాంగ్రెస్‌పార్టీ మీ నెల్లూరుకు ఓ మంచి అభ్యర్థిని అందించింది. సుబ్బరామిరెడ్డి అద్భుతమైన వ్యక్తి. అభివృద్ధి శక్తి. అనుకున్నది సాధించే తత్వమున్న మనిషి. ఆయనను గెలిపించండి, నెల్లూరును అభివృద్ధిపథంలో నడిపించండి.

– *గులాంనబీ ఆజాద్*

కాంగ్రెస్‌పార్టీ గంగాప్రవాహాన్ని తలపించే జీవనది. తరాలు మారుతుంటాయి... కాలాలు మారుతుంటాయి... నాయకులు మారుతుంటారు... కాని కాంగ్రెస్ అనే వటవృక్షం అలానే వుంటుంది. ఆ పార్టీ పట్ల ప్రజల్లోవున్న అభిమానం అలాగే నిలిచిపోయి వుంటుంది. దీనికి నిదర్శనమే ఈ నెల 2వ తేదీ ఆదివారం సాయంత్రం నెల్లూరు రాజీవ్ మార్గ్‌లోని విశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ బహిరంగసభ.

నెల్లూరు లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డికి మద్దతుగా జరిగిన భారీబహిరంగసభలో కాంగ్రెస్ అగ్రనేతలు, కేంద్రమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ గులాం నబీ ఆజాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొత్స సత్యనారాయణ, కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, రాజ్యసభసభ్యులు, మెగాస్టార్ చిరంజీవి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్, ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీమంత్రి మాదాల జానకిరాం వంటి నాయకులు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా కాంగ్రెస్‌పార్టీయే అధికారంలో వుంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌పార్టీ తరపున బహిరంగసభలు





నెల్లూరులోని రాజీవ్‌మార్గ్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తు... గులాంనబీ ఆజాద్, టి.సుబ్బరామిరెడ్డి, ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి, చిరంజీవి, ...

వై.యస్. మరణంపై ఆయన కుటుంబసభ్యులు రోజుకో రకంగా మాట్లాడుతున్నారు. ఆ రోజు వాతావరణం బాగాలేదు, వద్దని చెప్పినా తన భర్త హెలికాప్టర్‌లో వెళ్లి దుర్మరణం చెందాడంటూ ఇడుపులపాయలో వై.యస్. విజయమ్మ కన్నీళ్లు పెట్టుకుంది. అదే విజయమ్మ ఈరోజు తన భర్త మరణంపై అనుమానాలున్నాయని ఎలా అనగలుగుతుంది. హిందూ సంస్కృతిలో ఏ స్త్రీ కూడా తన భర్త మరణాన్ని రాజకీయం చేయదు. జగన్, గాలి జనార్థన్‌రెడ్డిలు అవినీతి సోదరులు. గాలి డబ్బుతో న్యాయమూర్తినే కొన్నాడు. గాలి, జగన్‌లు రాష్ట్రాన్ని కొనడానికయినా బేరమాడుతారు.

– బొత్స సత్యనారాయణ



కా... కా... వె... గా... వ... మంత్రి కావాలనే ఆశతో ... ఇది ధర్మానికి అధర్మానికి ... సమరంలో ధర్మం పక్షాన ... రామిరెడ్డిని గెలిపించండి.





2004కు ముందు సంవత్సరానికి 15లక్షల వార్షికాదాయం చూపించిన జగన్, అతికొద్దికాలంలోనే అడ్వాన్స్ టాక్స్‌గా వందలకోట్లు కట్టాడు. ఆయన అక్రమసంపాదన ఏ స్థాయిలో వుందనేదానికి ఇదే ఉదాహరణ. తన బిడ్డ జైలుకెళ్లాడని విజయమ్మ ఈరోజు వీధుల్లోకొచ్చి కన్నీళ్లు పెడుతుంది. తన బిడ్డ వేలకోట్ల మూటలు తెచ్చి ఇంట్లో వేస్తున్నప్పుడు... ఎక్కడిదిరా? నీకింత డబ్బు... ఏం పాడు పనులు చేసి తెస్తున్నావని ప్రశ్నించివుంటే ఈ పరిస్థితి వచ్చివుండేదా? జగన్ జైలుకెళితే విజయమ్మకు కన్నీళ్లు





PDF Compressor Free Version



# ...భివృద్ధి శక్తి...

# ...మిరెడ్డి


## ...ల్లూరులో కాంగ్రెస్‌సభ దిగ్విజయం



...గ్రెస్ అగ్రనేతలు (ఎడమ నుండి కుడికి) పనబాక లక్ష్మి, ఆనం రామనారాయణరెడ్డి, షబ్బీర్ అలీ, ...త్యనారాయణ, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, లగడపాటి రాజగోపాల్

పెడితే జనం పలుచగా కనిపిస్తారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపట్ల ప్రజల్లోవున్న అభిమానమో, లేక అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డి పట్లవున్న ప్రేమాభిమానానికి సంకేతమో గాని ఈ బహిరంగసభకు జనం పోటెత్తి వచ్చారు. సాయంత్రం 5గంటల నుండే సభకు జనప్రవాహం మొదలైంది. నెల్లూరు నగరంలోకి వచ్చే అన్ని దారుల్లోనూ కాంగ్రెస్ జెండాలను ఊపుతూ వాహనాలలో జనం ఎంతో ఉత్సాహంగా తరలి వచ్చారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ గ్రామాల నుండైతే ప్రజలు డప్పులు వాయించుకుంటూ ఆనందంతో నృత్యాలు చేస్తూ సభాస్థలికి వచ్చారు. తిరుపతిలో సభ ముగించుకుని గులాం నబీ ఆజాద్, కిరణ్‌కుమార్‌రెడ్డి, చిరంజీవిలు హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్నారు. వాళ్లు సభాప్రాంగణానికి వచ్చేసరికి ఆ ప్రాంతం ప్రజలతో కిక్కిరిసిపోయింది. ఆ జనాన్ని చూసిన కాంగ్రెస్ అగ్రనేతలు సైతం తమ ప్రసంగాలతో రెచ్చిపోయారు.

సభకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అధ్యక్షత వహించారు. తన అధ్యక్ష ఉపన్యాసంలో ఆయన జగన్‌పై నిప్పులు చెరిగారు. సభాప్రారంభానికి ముందు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సభలో చిరు అభిమానులు భలే సందడి చేయగా, కార్యకర్తలు టీఎస్సార్, చిరు మాస్కులు తగిలించుకుని సభలో సందడి చేసారు.





వై.యస్.రాజశేఖరరెడ్డి మరణించాక ఆయన చేపట్టిన పథకాలు ఆగిపోయాయని జగన్మోహన్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారు. నిజమే... వై.యస్.హయాంలో ఆయన చేపట్టిన పథకాలకు డబ్బులు చెల్లించక పథకాలు ఆగిపోతే ఆ బకాయిలు మేం చెల్లిస్తూ వచ్చాం. వై.యస్. హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీకి 250కోట్లు చెల్లిస్తే మేం 2007 నుండి ఇప్పటివరకు 3వేల కోట్లు చెల్లించాం. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మేమే చెల్లించాం. 2రూపాయల కిలో బియ్యాన్ని రూపాయి చేసాం. గతంలో కంటే మిన్నగా సంక్షేమపథకాలను అమలు చేస్తున్నాం. ఇవన్నీ చేయడమేనా మేం చేసిన తప్పు! జగన్ మీద వున్నది దొమ్మికేసో, దౌర్జన్యం కేసో కాదు, వేలకోట్ల అక్రమాస్తుల కేసు. ఆయనపై పెట్టిన కేసులు చిన్నవి కాదు. సిబిఐ స్వతంత్ర దర్యాప్తు సంస్థ. ఆయన అవినీతి కేసులకు మాకు సంబంధమేంటి. జగన్ కడిగిన ముత్యం లాంటివాడైతే సిబిఐ విచారణలోనే ఆ విషయం తేలుతుంది. జగన్ జనం కోసమో, రైతుల కోసమో జైలుకు వెళ్లలేదు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేసాడు కాబట్టే జైలుకెళ్లాడు. తన అక్రమాల కోసం పారిశ్రామికవేత్తలను, అధికారులను బలిపశువులను చేసిన ఆయన, తన తండ్రి మరణాన్ని కూడా వివాదాస్పదం చేసి రాజకీయస్వార్థానికి వాడుకుంటుండడం క్షమించరాని నేరం. పరిటాల హత్య కేసులో జగన్‌పై ఆరోపణలు వస్తే, ఆరోజు ముఖ్యమంత్రిగా వున్న వై.యస్.రాజశేఖరరెడ్డి ఆ ఆరోపణలపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించారు. మరి ఆరోజు సిబిఐని ఆయన తప్పుబట్టలేదు. నెల్లూరులో 150కోట్లతో మెడికల్ కళాశాల, 450కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, 700కోట్లతో సోమశిల హైలెవల్ కెనాల్ పనులు జరుగనున్నాయి. నెల్లూరు అభివృద్ధి కోసం సుబ్బరామిరెడ్డిని గెలిపించండి.

**- కిరణ్‌కుమార్‌రెడ్డి**

...యన్. కుటుంబానికి ...పార్టీ ఎంతో చేసింది. ...రోజు జగన్ ఆ పార్టీకే ...యి పొడిచాడు. సోనియా ...ప్రధాని పదవిని సైతం ...ంది. కాని జగన్ ముఖ్య...స్‌పార్టీని వదిలిపెట్టాడు. ...గుతున్న యుద్ధం. ఈ కాంగ్రెస్‌అభ్యర్థి టి.సుబ్బ...

**- పనబాక లక్ష్మి**

ధనం అశాశ్వతం. అభిమానం శాశ్వతం. నేను మీ అభిమానం కోసం వచ్చాను. మీ సేవలో తరిస్తాను. మనిషి ఎంతకాలం జీవించాడన్నది ముఖ్యంకాదు. ఎంతకాలం ప్రజలగుండెల్లో వుంటాడన్నదే ముఖ్యం. మీ ఆశీస్సుల కోసం వచ్చాను... మీరు దీవిస్తే ఎల్లకాలం మీ సేవలో తరిస్తాను. 16సంవత్సరాలు ఎంపీగా వున్నాను. కేంద్రమంత్రిగా, టిటిడి ఛైర్మన్‌గా ఎన్నో పదవులు నిర్వహించాను. విశాఖపట్నం అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డాను. ఇప్పుడు నా నెల్లూరుకు సేవచేసుకునే భాగ్యం కల్పించమని మిమ్మల్నందర్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**- టి.సుబ్బరామిరెడ్డి**



వచ్చాయి. మరి జగన్ మూలంగా జైలుకెళ్లిన వాళ్లకు కుటుంబసభ్యులు లేరా? వారికి కన్నీళ్లు రావా? జగన్ జైలుకెళ్లింది అక్రమాస్తులు కూడబెట్టుకుని, అంతేగాని ప్రజల తరపున ఉద్యమాలు చేసి కాదు. ఇలాంటి అవినీతి పరులను ప్రోత్సహిస్తే రాష్ట్రాన్నే అమ్మేస్తారు. అందుకే ప్రతిఒక్కరూ ఒక్కో ఠాగూర్‌లా మారి అవినీతిని అరికట్టాలి. జగన్‌కు ఓటేస్తే సుతోన్మాదానికి మారుపేరైన బీజేపీకి, వేర్పాటువాదానికి కారణమైన టీఆర్‌ఎస్‌కు ఓట్లేసినట్లే! ప్రజలు ఈ విషయం గుర్తించి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి.

**- చిరంజీవి**









# ఉదయగిరిని ఉద్యానవనం చేస్తా - టి.సుబ్బరామిరెడ్డి

మేకపాటి సొంత కోట ఉదయగిరి నియోజకవర్గంలో నెల్లూరు లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి టి.సుబ్బరామిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బుధవారం కేంద్రమంత్రి దగ్గుపాటి పురంధరేశ్వరితో కలిసి ఆయన ఉదయగిరి, సీతారాంపురం, కాంచెరువు, గండిపాలెం, జడదేవిలలో జరిగిన రోడ్‌షోలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి బాగా వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి మేకపాటి సోదరులు చేసింది శూన్యమన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఉదయగిరిని ఉద్యానవనంలా తీర్చిదిద్దుతానన్నారు. ఉదయగిరి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న తాగునీటి, సాగునీటి సమస్యను తీరుస్తానని, మెట్టప్రాంతానికి ప్రయోజనం కలిగించే నడికుడి రైల్వేలైన్‌ను సాధిస్తానని చెప్పారు. ఈ రోడ్‌షోలో ఉదయగిరి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కంభం కూడా పాల్గొన్నారు.




# లాయర్


## విద్యా వేదిక



అది ఏ రంగమైనా అగ్రభాగాన రాణించగల సమర్థులు నెల్లూరీయులు. ఏ రంగానికైనా వన్నెతేగల ప్రతిభావంతులు సింహపురి గడ్డ ముద్దుబిడ్డలు. రాజకీయ రంగంలో చూస్తే జాతీయ రాజ కీయాలను శాసించగల నాయకులు... పారిశ్రామి కరంగాన్ని పరిశీలిస్తే ప్రపంచంలోనే మేటి పారి శ్రామికదిగ్గజాలు... సినీరంగంలోకి తొంగిచూస్తే వెండితెరపై వెలిగే మారాజులు... వ్యవసాయం, వ్యాపారం, కళారంగం... ఇలా అదీ ఇదనికాకుండా దేంట్లోనయినా నెల్లూరీయులదే మొదటిస్థానం.

అలాగే విద్యారంగంలో కూడా! ఉపాధి కోసం ప్రజలు పల్లెల నుండి పట్టణాలకు వలసపోతుంటారు. కాని మంచి విద్య కోసం మహానగరాల నుండి సైతం విద్యా ర్థులు నెల్లూరుకు తరలివస్తుంటారు. అదీ నెల్లూరు నేల గొప్పతనం. ఇక్కడ లేని చదువంటూ లేదు. లేని విద్యాలయ మంటూ లేదు.

(మిగతా 20వ పేజీలో)



# నాక్ ఎ గ్రేడ్‌లో నెంబర్ 1 ఆదిశంకర

## - ఛైర్మెన్ వంకిపెంచలయ్య



అనంతపురం జెఎన్‌టియు పరిధిలో నాక్ ఎ గ్రేడ్‌లో 176 కాలేజీల్లో గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజి నెంబర్ వన్‌గా ఎంపిక అయ్యిందని కళాశాల ఛైర్మెన్ వంకి పెంచలయ్య వెల్లడించారు ఆయన "లాయర్"తో మాట్లాడారు. విద్యార్థుల పట్ల అనుసరిస్తున్న విధి విధానాలు, అధ్యాపక బృందం, అంకితభావం, విద్యార్థుల క్రమశిక్షణవల్లే తమ కళాశాల నేడు ఈ స్థాయికి చేరుకుందన్నారు. ఎప్పుడూ అకడమిక్ సిలబస్సే కాకుండా నేటి అవసరాలు తీర్చే విధంగా విద్యాబోధన చేయడంలో ఆదిశంకర ముందుంటుందన్నారు. ఎక్కడా లేని విధంగా లైబ్రరీని సెంట్రలైజ్‌డ్ ఎ.సి చేయడం జరిగిందన్నారు. ఐఐటీ ఆడియో వీడియో లైసెన్సులు, లైవ్ లెక్చరర్లను చెన్నై ఐఐటీ నుండి తీసుకొన్నామన్నారు. విద్యపై దృష్టిసారించి రోజుకు నాలుగుగంటల సమయం విద్యనభ్యసిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. నేటి విద్య కుటుంబపోషణకు ఆర్థికవనరులు మెరుగుపరచు కొనేందుకు ఉపయోగపడాలన్నారు. ప్రతిభకల పేద విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ఉచిత ఇంజనీరింగ్ విద్యతో పాటుగా మేనేజ్‌మెంట్ కోటాలో మెరిట్‌స్టూడెంట్స్‌కు 10శాతం రాయితీలూ కల్పిస్తున్నామన్నారు. కళాశాల ఏర్పాటైన 11ఏళ్ల కాలంలో 4, 5దశాబ్దాల ముందున్న కాలేజీలకన్నా తమ కళాశాల అన్నిరంగాలలో ముందున్నదన్నారు.

# ఫీజురీయింబర్స్‌మెంట్‌కు వ్యతిరేకం

నేతాజీ పైలెట్ హైస్కూల్ అధినేత
యం.వి.సుబ్బారెడ్డి



ప్రభుత్వం చేపట్టిన కార్పొరేట్ స్కూల్స్‌లో 25 శాతం పేదవిద్యార్థులకు విద్య విషయంను అన్‌ఎయిడెడ్ స్కూల్స్ యాజమాన్య సంఘం వ్యతిరేకిస్తుందన్నారు నెల్లూరు నేతాజి పైలెట్ హైస్కూల్ (యం.యస్.ఆర్) కరస్పాండెంట్, మరియు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.వి.సుబ్బారెడ్డి.

"లాయర్"తో ఆయన మాట్లాడుతూ తన మనోభావాలు పంచుకున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు 25శాతం పేద విద్యార్థుల చదువు పేరుతో ప్రభుత్వం ఫీజురీఇంబర్స్‌మెంట్ చేసే మొత్తాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మళ్లించటం మంచిది. ఈ రకంగా చేయటంవల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చవచ్చు. గ్రామాలలోని విద్యార్థులకు కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించవచ్చు. తద్వారా పట్టణాలలో, నగరాలలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ విద్యా సంస్థల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటుంది.

ప్రభుత్వం అధికంగా బిఇడి కళాశాలలకు ఆమోదాలు ఇచ్చేసింది. కళాశాలల్లో సరైన బోధనా సిబ్బందిలేరు. కళాశాలలకు పోకుండానే, హాజరువేసేసి సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్నారు. దీనివల్ల బోధన చేయలేని ఉపాధ్యాయులు చాలామంది తయారవుతున్నారు. ఇదే సందర్భంలో ప్రైవేటు స్కూల్స్‌వారు డిగ్రీ, పిజీ చేసిన అనుభవమున్న వారిని బోధనా సిబ్బందిగా ఎంపిక చేసుకోవటం వల్ల విద్యార్థులకు సరైన శిక్షణ ఇవ్వటంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మా సంస్థను 1988లో 60మంది విద్యార్థులతో ప్రారంభించాము. ప్రస్తుతం 1400మంది పిల్లలతో సాగుతుంది. 400 మందికి హాస్టల్ వసతి కలిగిస్తున్నాం. మా విద్యార్థులందరికీ, వారి ప్యాకెట్ మనీ నుంచి సేవా కార్యక్రమాల కోసం ప్రతినెలా ఒక రూపాయి వెచ్చించేలా తీర్చిదిద్ది, సేవా ప్రాధాన్యతను వారిలో కల్పిస్తున్నాము.


శ్రీ జి.వి.యస్. శంకరయ్య మెమోరియల్ హైస్కూల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ), మాలవ్యానగర్, గూడూరు. ఫోన్: 253761.
గూడూరు పట్టణములో అత్యధిక A గ్రేడ్‌లతో ముందుకు దూసుకెళ్తున్న ఏకైక విద్యాసంస్థ
SSC 2011-12 పరీక్షా ఫలితాలలో A గ్రేడ్‌లు సాధించిన మా విద్యా కుసుమాలు




A Grade: 99, B Grade: 37, C Grade: 8
శ్రీమతి.జి.వి.విజయసుమవవన్‌కుమార్
కరస్పాండెంట్

లాయర్ జాతీయ వారపత్రిక 3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
VIKAS
ENGLISH MEDIUM HIGH SCHOOL
(Recognised by the Govt. of A.P.)
BALAJI NAGAR, NELLORE-2.
Ph.: 2336897, Cell : 98662 10771, 81212 10678, 94404 11563




Vikas knows the children
More than the mother does and cares even More

డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఉమెన్స్ అకాడమి



(మహిళల డిగ్రీ కళాశాల, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంతో అనుసంధానం)
ఇంగ్లీష్ మీడియం మాత్రమే
కస్తూరిదేవి విద్యాలయం ప్రాంగణం, దర్గామిట్ట, నెల్లూరు - 524003.
ఫోన్: 0861 - 2326461, 0861 - 2321270, సెల్: ప్రిన్సిపల్: 9492200461, మేనేజర్: 9492691019

అత్యుత్తమం

- ప్రత్యేకంగా మహిళల కోసమే ఏర్పాటు చేయబడిన ప్రైవేట్ కళాశాల.
- మహిళల విద్యాభ్యాసానికి ఎన్నదగిన కళాశాల.
- మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందగలిగే అవకాశం.
- మహిళా విద్యార్థులకు అత్యంత భద్రతకలిగిన ప్రాంగణం.
- వివిధ పరిశ్రమలకు కావలసిన సాంకేతిక మరియు నైపుణ్యాలలో శిక్షణ.
- జె.కె.సి వారి కాంపస్ ప్లేస్‌మెంట్(సిపిఎం)లో శిక్షణ.
- మహిళా విద్యార్థులలో దాగిన నైపుణ్యాన్ని పూర్తిస్థాయిలో వెలికి తీయగలిగిన సంస్థ.
- నాయకత్వ లక్షణాలను పెంపొందించగలిగే "రొటరాక్ట్ క్లబ్".

Courses:
Maths - Physics - Computer Science (M.P.Com)
Maths - Statistics - Computer Science (M.S.Com)
Bio-Technology - Zoology - Chemistry (Bi.Z.C)
Bio-Technology - Chemistry - Computer Applications (Bio.C.Com)
B.Com Computer Applications (B.C.A)

అడ్మిషన్లు జరుగుచున్నవి.
ముందుగా రండి...
మొదటి శ్రేణిలో నిలవండి.

సెక్రటరీ & కరస్పాండెంట్
జె.వి.రెడ్డి

పరిపూర్ణ విద్యావికాసం
సంపూర్ణ అక్షర సమాజం
డా॥ గోపాలరెడ్డి గారి ఆశయం.

మీ కలలకు సాకారం : శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ప్రాంగణం, నెల్లూరు - 3.

PDF Compressor Free Version





# అనతికాలంలో అనూహ్య గుర్తింపు

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గొట్టిపోలు రాజారామిరెడ్డి

*"Since Learning and being are inalienable as Essence and Existence"*

- Famous Chinese Philosopher TAO.

తత్వవేత్తల ప్రబోధాలను పుక్కిటపట్టిన మన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి గొట్టిపోలు రాజారామిరెడ్డి "లాయర్" కోసం మాట్లాడారు....

రానున్న విద్యాసంవత్సరంలో నూతన భవనాలను ఏర్పాటుచేసుకోనున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు కాకుటూరు గ్రామంలో విశ్వవిద్యాలయానికై కేటాయించిన 85ఎకరాల రెండవ ప్రాంగణంలో అన్ని హంగులతో భవన నిర్మాణాలు చేపట్టేందుకు దాదాపుగా 20కోట్ల రూపాయల నిధులు వాగ్దానంచేశారు. ఈనెలలో 80జి– కూడా మనకు అందుతుంది. వదాన్యతకు మారుపేరైన మన జిల్లాలోని దాతలు ఎంతో మంది ముందుకు వచ్చి యూనివర్శిటీని రాష్ట్రంలో ప్రథమంగా నిలువుతారనే విశ్వాసం వుంది. మన విశ్వవిద్యాలయానికి రెండు భారీ ప్రాంగణాలున్నాయి. అన్ని వసతులతో కావలి పిజిసెంటర్, రెండవది కాకుటూరు గ్రామంలో అధునాతనంగా త్వరలో రూపుదిద్దుకోనుంది. రాయలసీమలో వున్న ఐదు విశ్వవిద్యాలయాలలో, రెండు పెద్ద ప్రాంగణాలున్న యూనివర్శిటీ మనదే. ప్రభుత్వం నుండి, వదాన్యుల నుండి కావాల్సినంత ప్రోత్సాహం ఉంది. నేషనల్ అక్రిడిటేషన్ అండ్ అసెస్‌మెంట్ కౌన్సిల్ గుర్తింపు పొందిన యూనివర్శిటీ పరిధిలో నెంబరు వన్ కళాశాలలు మనకే స్వంతం. ఇది విద్యా విషయకంగా జిల్లావాసులందరూ గర్వించదగ్గ విషయం.

డా॥వై.యస్.రాజశేఖరరెడ్డి ఆలోచనకు వాస్తవరూపమే జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటుకావటం. వంద మంది విద్యార్థులలో 10నుంచి 12శాతం లోపు టెక్నాలజీ అనుబంధ కోర్సులను చేస్తున్నారు. 40 నుంచి 45 శాతం ఆర్ట్స్ కోర్సులు. 30 నుంచి 35శాతం సైన్స్ కోర్సుల వైపు మొగ్గుచూపుతున్నారు. 2శాతం మంది వైద్యకోర్సులవైపు. ఒక శాతంకంటే తక్కువ మంది న్యాయ కోర్సులను చదువుతున్నారు. నేటి విద్యార్థుల ఆలోచనా విధానం ఇలా వుంది. గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులలో హైయ్యర్ ఎడ్యుకేషన్ చదివే విద్యార్థుల సంఖ్య మనదేశంలో బాగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా గమనిస్తే హైయ్యర్ ఎడ్యుకేషన్ కోర్సులు చేస్తున్న విద్యార్థులతో అమెరికా ఒకటవ స్థానంలో ఉంది. చైనా రెండవ స్థానంలో వుండగా మనదేశం మూడవ స్థానంలో వుంది. 100 నుండి 150 కళాశాలలున్న ప్రాంతంలో విశ్వవిద్యాలయం వుండాలనే నిర్ణయం యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ పాలసీ. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పరిధిలో 126 కళాశాలలున్నాయి. మన రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల సంఖ్య ఇంకా పెరిగే పరిస్థితి వుంది. 2008లో ప్రారంభమైన విశ్వవిద్యాలయం నాకంటే ముందుండిన ఉపకులపతి ఆచార్య విశ్వేశ్వరరావు, ఇప్పటికీ నాతోనే వున్న రిజిస్ట్రార్ ఆచార్య నారాయణరెడ్డి, తదితరుల కృషిమూలంగా మూడు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందింది. ప్రస్తుతం ఇంకా అభివృద్ధి చెందాల్సివుంది. అభివృద్ధి వైపే సాగుతున్నాం.

పిహెచ్‌డి పరిశోధనను 2010లోనే ప్రారంభించాం. 20మంది స్కాలర్స్ ప్రస్తుతం పరిశోధన కొనసాగిస్తున్నారు. అనుబంధ కళాశాలల నుంచి కూడా పరిశోధన చేసేందుకు విద్యార్థులను ఈ విద్యాసంవత్సరంలో ఆహ్వానిస్తున్నాం. పార్ట్‌టైం పిహెచ్‌డిలు చేసే వారిలో రెగ్యులర్ పిహెచ్‌డిల క్వాలిటీరావటంలేదు. గౌరవ డాక్టరేట్ ఇచ్చేందుకు యూనివర్శిటీ ఆలోచిస్తుంది.

మన జిల్లా పారిశ్రామికంగా బాగా ఎదిగినజిల్లా ఇంకా ఎంతో అభివృద్ధి చెందుతూ వుంది కూడా. ఈ క్రమంలో యూనివర్శిటీ, పరిశ్రమలతో అనుసంధానమై వ్యవహరిస్తుంది.

విదేశీ విశ్వవిద్యాలయాలతో యంఓయు కుదుర్చుకొని ఎడ్యుకేషనల్ స్కిల్స్ ఎక్స్ఛేంజ్ చేసుకొనే దిశలో సాగుతున్నాం. త్వరలో ఐదురోజుల ఇన్‌స్పైర్ ప్రోగ్రామ్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీతో కలిసి విశ్వవిద్యాలయం నిర్వహించనుంది.

ఆఖరుగా ఒక్కమాట. మన జిల్లా విద్యార్థులు మన యూనివర్శిటీని వదలి మరో యూనివర్శిటీకి వెళ్లకుండా వుండేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటాం. ఇప్పుడు మనతో కూడా వున్న రిజిస్ట్రార్ వి.నారాయణరెడ్డి అన్ని విషయాలలో మంచి సమన్వయకర్తగా విశ్వవిద్యాలయ స్థాపన నుంచి వ్యవహరిస్తూరావటం జరుగుతుంది. యూనివర్శిటీ బోధనా, బోధనేతర సిబ్బందికి, విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలల కరస్పాండెంట్లకు, ప్రిన్సిపాల్స్‌కు, ఆచార్యులకు, అధ్యాపకులకు, విద్యార్థినీ,విద్యార్థులకు, ముఖ్యంగా నా జిల్లా ప్రజలందరికీ, నా అభినందనలు.

# విద్య విషయంలో..
# చిత్తశుద్ధిలేని ప్రభుత్వాలు




మన దేశంలో ప్రజలందరూ సమానం. అందరికీ సమాన అవకాశాలు కల్గించాలి. అటువంటప్పుడు 6 నుండి 14సంవత్సరాల వయసుగల బాలబాలికలందరికీ విద్యను అందించేందుకు వివిధ యాజమాన్యాలు, వివిధ స్థాయిల్లో విద్యాసంస్థలు ఉండటం ఎంతవరకు? సమంజసం. ఇది సరికాదు. మన సంవిధాన్(రాజ్యాంగం) సవరణ 21ఎ అధికరణం ద్వారా విద్యా హక్కు చట్టం ఎంత మందికి వర్తిస్తుంది? మన చట్టం విషయం అలా వుంచితే అనాదిగా బ్రిటీష్‌వారి కాలం నుండి, మన దేశంలో ప్రభుత్వాలు పిల్లలకు చదువునందించే బాధ్యతను స్వీకరించి వున్నాయి. కానీ ఈ ఈడు పిల్లలందరికీ ప్రభుత్వమే ఇతరుల ప్రమేయం లేకుండా విద్యను అందించాల్సి వుండగా అటువంటి ప్రయత్నం చాలా తక్కువగా జరుగుతుంది. విద్య నేటి బిడ్డలహక్కు. ఇందులో ఎటువంటి ఉల్లంఘనలు, లోపాలు వుంటే ఎవరైనా పిల్లలహక్కుల పరిరక్షణ సమితికి ఫిర్యాదు లేదా విన్నపం చేసుకోవచ్చు. వీటిని స్వీకరించిన సమితి పరిశీలించి సరిచేస్తుంది. కానీ అది వాస్తవంగా జరగటంలేదు. ఎంత మంది పిల్లల తల్లిదండ్రులు కోర్టులకు వెళ్లగలరు.

దేశంలోని అన్ని రాష్ట్రాలలో దాదాపు 1000 కేంద్రీయ విద్యాలయాలు పిల్లలకు విద్యనందిస్తున్నాయి. వీటిలో బిడ్డలను చేర్చేందుకు డిఫెన్స్‌లో పనిచేసేవారు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అనంతరం సీట్లు మిగిలివుంటే జిల్లా కలెక్టర్ సిఫార్సు మీద ఇతరుల పిల్లలను చేర్చుకుంటారు. ఈ విద్యాలయాలు, ప్రైవేట్ విద్యాలయాలకు ధీటుగా పనిచేస్తున్నాయి. పిల్లలకు ఉత్తమస్థాయి విద్యనందించటంలో కేంద్రీయ విద్యాలయాలు ప్రభుత్వపరంగా మంచిస్థాయి గలవని అంగీకరించకతప్పదు. 2009లో విద్యవిషయంలో కేంద్రప్రభుత్వం మరో ప్రకటనచేసింది. అదేమిటంటే నమూనా పాఠశాలల ఏర్పాటు. దాదాపు 6000నమూనా పాఠశాలలు ఏర్పాటుచేసేందుకు ఒక ఆలోచన అయితే చేయటం జరిగింది. అది ఇంకా కార్యాచరణలోకిరాలేదు. కేంద్రీయ విద్యాలయాలు, కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా

(మిగతా 18వ పేజీలో)

దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల
గూడూరు - నెల్లూరుజిల్లా.
Re-accredited by NAAC with 'A' Grade. Recognised by UGC as (CPE) (Autonomous)
విద్యార్థినీ లోకానికి శుభవార్త ...!
యు.జి.సి ఇన్నోవేటివ్ కోర్సులను రాష్ట్రస్థాయిలో సాధించి తమ కళాశాలలో కొనసాగిస్తున్న ఏకైక విద్యాసంస్థ.
M.A
కార్పొరేట్ తెలుగు
ప్రవేశ అర్హతలు:
డిగ్రీలో తెలుగు ద్వితీయ భాషగా కలిగినవారు
SVURPG CET లో అర్హత పొందినవారు
కోర్సు ప్రత్యేకతలు:
తెలుగు ఎం.ఎ కోర్సులో నూతన ఒరవడి సృష్టించి వివిధ రంగాలలో ఉద్యోగఅవకాశాలు కల్పించే విధంగా రూపొందించిన కోర్సు
ఫీజు: Rs. 8,940/-
M.Sc.,
హ్యూమన్ న్యూట్రిషన్ & న్యూట్రాసిటికల్ కెమిస్ట్రీ
ప్రవేశ అర్హతలు:
B.Sc., కెమిస్ట్రీ/హోమ్‌సైన్స్/లైఫ్ సైన్స్
SVURPG CETలో అర్హత పొందినవారు
కోర్సు ప్రత్యేకతలు:
హాస్పిటల్స్, ఇండస్ట్రీలు, రీసర్చ్ లేబరేటరీలు వంటి వివిధ రంగాలలో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా రూపొందించబడిన నూతన కోర్సు
ఫీజు: Rs. 14,940/-
పరిమితమైన ఫీజుతో యు.జి.సి. వారు అందిస్తున్న ఈ ఉపయుక్తమైన కోర్సులలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.
వివరములకు: కె.మెహర్మణి, ప్రిన్సిపాల్
ఫోన్: 08624 - 251296, 9492737753.




veda vyāsa
వేదవ్యాస school
(Recognised by the Govt. of A.P.)
లెక్చరర్స్‌కాలని, మాగుంట లే అవుట్, నెల్లూరు.
ఫోన్ : 2302228 2341818 98492 81870
Target IIT - JEE, Medicine, CA...
LKG To 10th smart class అడ్మిషన్లు జరుగుచున్నవి.
చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యత.
Adopted Educomp smartclass
23 Years of Excellence వేదవ్యాస
School Re-opens on 6-6-2012

PDF Compressor Free Version



# శిక్షతో కాకుండా శిక్షణతో విద్య

మోడరన్ స్కూల్ అధినేత
వాకాటి విజయకుమార్‌రెడ్డి



కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25శాతం విద్యార్థులను చేర్పి వారికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయటం వల్ల ఫలితాలు అనూహ్యంగా ఏమి ఉండవు. మాడరన్‌స్కూల్ అధినేత వాకాటి విజయకుమార్ రెడ్డి "లాయర్"తో మాట్లాడుతూ ఆయన భావాలను ఇలా పంచుకున్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలలో 25శాతం పిల్లలను చేర్పి వారికి ఫీజు రీఇంబర్స్ చేసే మొత్తాన్ని ప్రభుత్వపాఠశాలల కోసం వ్యయం చేసినట్లయితే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వరంగ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాల విద్యను అందించవచ్చు. ప్రభుత్వరంగ పాఠశాలలకు, ప్రైవేటు పాఠశాలలకు మధ్య ఆరోగ్యవంతమైన పోటీ కూడా ఏర్పడి విద్యార్థులు విద్యాపరంగా లాభపడతారు.

విద్యాబోధనలో ఆధునికమైన సాంకేతికమార్పులు రోజురోజుకు నూతనబోధన కల్గించేందుకు తోడ్పడుతున్నాయి. అదే సమయంలో బోధనా పద్ధతులలో విప్లవకరమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రైయివేట్ విద్యాసంస్థలలో, కార్పొరేట్ సంస్థలు తమకు గల అన్ని రకాల హంగులను ప్రజలకు తెలిసేలా చేస్తూ ఆకర్షిస్తున్నాయి. సేవాదృక్పథంతో పనిచేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై కార్పొరేట్ విద్యాసంస్థలు ఉక్కుపాదం మోపుతున్నాయనేది వాస్తవ దూరంకాదు. ప్రభుత్వం ఈ కార్పొరేట్ సంస్థలను నియంత్రించటంలో సఫలంకాలేకపోతుంది. మారుతున్న కాలంతో పాటు ఉపాధ్యాయులలో స్కిల్స్ పెంపొందించేందుకు ప్రభుత్వపరంగా ట్రైనింగ్ సెంటర్లులేవు. ప్రైయివేట్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా ఉపాధ్యాయులకు మేమే శిక్షణ ఇప్పించుకోవాల్సి వస్తుంది.

డబ్బు సంపాదించటమే ధ్యేయంగా కొంతమంది ప్రైయివేట్ విద్యాసంస్థల యాజమాన్యం, ర్యాంకులు, మార్కుల విషయంలో అడ్డత్రోవ తొక్కుతున్నారు. ఈ విధమైన పద్ధతుల వల్ల నిజంగా, బాగా చదవగలిగే విద్యార్థులలో ఒక నిరుత్సాహభావం, నిస్తబ్దత ఏర్పడుతుంది. తద్వారా విద్యపట్ల వారికి ఆసక్తి తగ్గుతుంది. సృజనాత్మకత శక్తి వున్నా వెలుగులోకి రాకుండా ఆ విద్యార్థులు కునారిల్లుతున్నారు. విద్యాసంస్థలు కేవలం ర్యాంకులు, మార్కులు, గ్రేడ్‌లు ప్రజలకు చూపించుకొనేందుకు విద్యార్థులలోని సహజ సృజనాత్మకతను తొక్కిపెట్టి, బట్టీ విధానాన్ని అమలుచేయటం దారుణం.

కొన్ని విద్యాసంస్థలలో ర్యాంకులశాతం పెంచేందుకుగాను అదనపు స్టడీ అవర్స్ ఏర్పాటుచేసి పిల్లలకు విద్యను బట్టీపట్టడం తప్పించి మరో వ్యాపకం వైపు వారి దృష్టిని మళ్లనీయకుండా చేస్తున్నారు. విద్యార్థులలో ఆత్మన్యూనతాభావం కలిగేందుకు ఇలాంటివన్నీ కారణాలవుతున్నాయి.

పిల్లలకు క్రీడలు అస్సలు లేకుండాపోయాయి. శారీరక ధృఢత్వం, మనోవికాసం పొందలేని పరిస్థితి. క్రీడామైదానాలేకాదు, ఆవరణలు 'సైతం'లేని ఇరుకిరుకు విద్యాలయాలు విద్యార్థులకు శరణ్యమౌతున్నాయి. తల్లిదండ్రులు కూడా పోటీ విద్యావిధానాన్నే కోరుకుంటున్నారు కానీ, నిజమైన శాస్త్రీయమైన విద్యను తమ పిల్లలు నేర్చుకోవాలనే దృక్పథానికి ఏనాడో దూరమైపోయారు. కొత్తగా వస్తున్న పాఠశాలలు కొత్తకొత్త పేర్లు, ట్యాగ్‌లు తగిలిస్తున్నాయి. వాటి అర్థాలు తిరగేసి చెప్పుకోవాల్సి వస్తుంది. ఇది ఒకరకంగా ప్రజలను మభ్యపెట్టే చర్యే. ఇటువంటి సంస్థలపై ప్రభుత్వం దృష్టి సారించలేకపోవటం ఒక లోటు.

మా పాఠశాల మోడరన్‌స్కూల్‌ను స్థాపించి ఇప్పటికి 33సంవత్సరాలు పూర్తయింది. కంప్యూటర్ విద్యను నెల్లూరులో పిల్లలకు అందించిన మొదటి పాఠశాల మాదే. "ఇండియా టుడే" జరిపిన సర్వేలో రాష్ట్రస్థాయిలో బెస్టుస్కూల్ అవార్డు అందుకుంది మా సంస్థే. భారతదేశం తరపున జపాన్‌కు వెళ్లి సెమినార్‌లో పాల్గొన్న విద్యార్థుల బృందంలో మా మోడరన్‌స్కూల్ విద్యార్థి కూడా ఉండటం మా విద్యాబోధనకు ఒక మైలురాయిగా భావిస్తున్నాం. నెల్లూరు జిల్లా స్థాయిలో లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రథమస్థానాన్ని మా సంస్థ కైవసం చేసుకుంది. వ్యాపారపరంగానే కాకుండా, విద్యాపరంగా కూడా శిక్షతో కాకుండా శిక్షణతో నాణ్యమైన విద్యనందించేందుకు కృషిచేస్తున్నాం. చేస్తూనే వుంటాం.

మన పిల్లలు

# ప్రపంచపటంపై గరీబోళ్లు



ప్రస్తుతం నడుస్తున్న విద్యా విధానంలో లార్డ్ మెకాలే గురించి తెలిసినవారు చాలా తక్కువ. మెకాలే ఎవరో? మీకు తెలుసా? అని గ్రాడ్యుయేషన్ పాస్ అయిన విద్యార్థిని అడిగితే సమాధానం దొరకదు. బ్రిటీష్‌వారికి క్లరికల్ సేవలందించేందుకు తగ్గట్టుగా భారతదేశంలో ఇంగ్లీషు విద్యా విధానాన్ని రూపకల్పన చేసిన బ్రిటీష్ ప్రభువే మెకాలే. విద్యావేత్తలు, మేధావులు మాత్రమే అప్పుడప్పుడూ విద్యాసదస్సులో, లేదా విద్యా విషయక వ్యాసాల్లో ఆయనను గూర్చి మాట్లాడుతూ, అనర్థక విద్యావిధానాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టిన వ్యక్తిగా విమర్శించటం చేస్తుంటారు. మన దేశంలో కాంగ్రెస్‌పార్టీ ఎక్కువకాలం పాలించింది. అయినా బ్రిటీష్ ఛాయలను విద్యావిధానం నుండి తొలగించలేకపోవటం మన విద్యావ్యవస్థకు పట్టిన దౌర్భాగ్యం.

మరో విషయం మనం మర్చిపోగూడనిదేమంటే ఒక్క కాంగ్రెస్‌పార్టీనే కాదు, మిగిలిన పార్టీలు, నాయకులు కూడా అంతగా పట్టించుకోకపోవటం. ఎన్నికల్లో వారు ఓటర్లకు ఇచ్చిన హామీల విషయంలో బిజీబిజీగా వుంటున్నారు. రామసేతు, శ్రీరామ మందిరం, ఫోఫోర్స్, యం.పిల ముడుపులు, 2జి స్పెక్ట్రమ్ కుంభకోణాలు, గడ్డి కుంభకోణం వంటివి, నాయకులకు ఎక్కువ ప్రాధాన్యత కలిగిన అంశాలు. దేశంలోని రాష్ట్రాలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో విద్యా విషయకమైన తీర్మానాలు, డిమాండ్లు వున్నప్పుడు శాసనసభ్యుల హాజరు చాలా తక్కువగా వుంటుంది. హాజరైన వారు కూడా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. మెకాలే మన మీద రుద్దిన విద్యావ్యవస్థను మార్చాలనే ఆలోచన వీరికెందుకుకలగదో? అర్థంకాదు. నాయకులు తమ తమ నియోజకవర్గాలలో నూతన పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. అదీ రాజకీయంగా లబ్ధిపొందడానికి మాత్రమే, ఏదైనా రాజకీయంగా ఎదిగే దానికే తప్ప భావిభారతపౌరులను తీర్చిదిద్దే విధంగా విద్యావ్యవస్థను మార్పుచేస్తామనే ఆలోచన మన నాయకులలో తక్కువశాతం మందికి మాత్రమే ఉంది.

1974-75 ప్రాంతంలో ఇంగ్లీషు వ్యతిరేక ఉద్యమం దేశం మొత్తాన్ని గజగజలాడించింది. ఆనాడే కోటానుకోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు బుగ్గిపాలయ్యాయి. ఉద్యమాల అంతిమ తీర్పు ఆస్తులను బూడిదగా మార్చటమే అయితే అవి ఉద్యమాలా?

హిందీని దేశ భాష చేయాలనే నినాదంతో ఇంగ్లీషు వ్యతిరేక ఉద్యమం మొదలైంది. నిజమైన జాతీయతా, హైందవంను పాటించే సరస్వతి శిశుమందిరం పాఠశాలల్లో కూడా గత కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లీషును కూడా పాఠ్యాంశంగా జోడించారు. మరి ఇంగ్లీషు వ్యతిరేక ఉద్యమం, ఉద్యమకారులు ఏమైనట్లు. కొంతమంది చైనా, జపాన్, రష్యావంటి ఇంగ్లీషు భాషా ప్రాధాన్యంలేని దేశాలను గురించి చెప్తుంటారు. ఇది కొంత వరకే. కానీ మనదేశంలో అటువంటి పరిస్థితి హిందీభాషకులేదు. అంతరిక్ష పరిశోధన, ఐటి, డిఫెన్స్ తదితర రంగాలలో నిపుణత్వంను చేకూర్చేంత స్థాయికి హిందీ భాష చేరుకోలేదు. అందువల్ల మనకున్న ప్రత్యేకమైన భాషా పరిస్థితులను బేరీజు వేసుకోవటం ద్వారా ప్రపంచవ్యాప్తంగా వ్యక్తీకరించగలిగిన ఇంగ్లీషును ఖచ్చితంగా ఆమోదించాల్సిందే.

మెకాలేని విమర్శించటంలో తప్పులేదు, కానీ మనదేశ మెకాలేలు మన విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న విషయాన్ని విస్మరించకూడదు. మధ్యాహ్నం భోజన పథకం పాఠశాలల్లో ఏర్పాటుచేసి ప్రపంచకుటుంబంలో మనం భిక్షగాళ్లంగా నిరూపితులమైనాము. ప్రపంచ సమాజంలో భారతీయులు తమ బిడ్డలకు కనీసం ఒకపూట భోజనం కూడా పెట్టుకోలేని వారనేది నిర్ధారణయ్యింది. మధ్యాహ్నభోజన పథకం ద్వారా చదువు చెప్పటంమాని ఎక్కువశాతం ఉపాధ్యాయవర్గం సంపాదించుకోవటం చేస్తున్నారనటానికి సాహసించవలసి వస్తుంది.

మరో కోణంలో ఆలోచిస్తే బడికి వచ్చే పిల్లలు చదువుమీదకంటే కూడా మధ్యాహ్నం పెట్టే భోజనంపట్లే ఎక్కువ శ్రద్ధ చూపించటం జరుగుతుంది. పేద తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలు ఒక పూట ఘుమారైన భోజనం చేస్తున్నారులే అని తృప్తిపడుతున్నారే తప్ప, మంచి చదువు చదువుకోవటం లేదే అని బాధపడకపోవటం దారుణం. స్వతంత్రంగా విద్యనేర్చుకోవాల్సిన బాల్యంలో, బాలలను పరాన్నజీవులుగా మారుస్తున్న నేటి విద్యావ్యవస్థతో మెకాలే ప్రవేశపెట్టిన విద్యావ్యవస్థను పోల్చుకుంటే, విద్యావేత్తలు, మేధావులు ఏమంటారో?

# చిత్తశుద్ధిలేని ప్రభుత్వాలు

(17వ పేజీ తరువాయి)

విద్యనందిస్తున్నపుడు, వాటి సంఖ్యను పెంచకుండా మరో 6000 నమూనా పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించటంలో చిత్తశుద్ధి లోపం ఎంత ఉందో ఎవరికైనా ఇట్టే అర్థం అవుతుంది. దాదాపుగా 8కోట్లకు పైగా జనభాగల మన రాష్ట్రంలో ప్రతి 5000మంది జనాభాకు ఒక ప్రాథమిక, ఒక ప్రాథమికోన్నత, ఒక ఉన్నత పాఠశాల అవసరం వుంది. ప్రతి పాఠశాలలో కనీసం 500మంది విద్యార్థులుండాలి. ఇటువంటి అవసరాలను అన్నింటినీ వదలి, ప్రపంచబ్యాంక్ నుండి అప్పుతెచ్చుకొనేందుకు వీలుగా కొన్ని ప్రాజెక్టులను తయారుచేసి 'అందరికీవిద్య' మిథ్యగా మారుస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చిత్తశుద్ధి, రాజకీయనాయకులలో, అధికారులలో అవినీతి పెచ్చుపెరిగిపోతున్న కారణంగా అనూహ్యంగా అభివృద్ధి చెందాల్సిన ప్రభుత్వ పాఠశాలలు అధోగతి పాలవుతుండగా, తల్లిదండ్రులకు రంగురంగుల వలలు విసురుతున్న ప్రైవేటు రంగ విద్యాసంస్థలు కోట్లకు పడగలెత్తున్నాయి.

చట్టంలో విద్యనాణ్యత గురించి చర్చించిన పద్ధతిలో 'తృప్తికరంగా' అని ఉపయోగించిన పదం ఎవరి తృప్తికోసమో? ఉత్తమ నాణ్యతగల విద్యను, అందరికీ విద్యను సరైన పద్ధతిలో అమలుచేయాలంటే విద్యా విషయకంగా ప్రయోగాలు చేసి విద్యార్థులను యంత్రాలుగా చేయకుండా, మనుగడలో వున్న కేంద్రీయ విద్యాలయాల సంఖ్య పెంచటంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను క్రమపద్ధతిలో విద్యనందించేలా చేయటం సముచితమైన చర్య అని విద్యారంగ ప్రముఖుల భావన.



PDF Compressor Free Version




లాయర్
జాతీయ వారపత్రికకు
3వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...





Dr. P. Narayana
Founder and Chairman

- Schools
- Junior Colleges
- Coaching Centers
- Professional Colleges
- Civil Services
- Co-programme

NARAYANA
group of educational institutions

PDF Compressor Free Version





కండక్టర్ కొడుకు కలెక్టర్ అవుతాడా...? ఇది పొంగూరు నారాయణ అనే విద్యార్థి యూనివర్శిటీస్థాయిలో బంగారు పతకాన్ని సాధించిననాడు పత్రికల్లో పతాక శీర్షికలో వచ్చిన వార్త. కాని ఆ విద్యార్థి కలెక్టర్ కాలేదు, డాక్టర్ కాలేదు, ఇంజనీరు అంతకంటే కాలేదు. నెల్లూరుజిల్లా విద్యరంగానికి ఒక దిక్సూచిలా అవతరించాడు, రాష్ట్రంలోనే తానో బ్రాండ్‌గా పేరుగాంచాడు. దేశవ్యాప్తంగానే కాక ఇతర దేశాలలో సైతం విద్యా పరిమళాలను విస్తరింపజేశాడు. వేలాదిమంది డాక్టర్లను, ఇంజనీర్లను, ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులను మనదేశానికి అందిస్తున్నాడు.

## విద్యారంగంలో ఓ బ్రాండ్.. దూసుకుపోతున్న లెజెండ్..

# నారాయణ

నారాయణ విద్యాసంస్థలంటేనే ఓ బ్రాండ్. అక్కడ చదవడమంటేనే గ్రాండ్‌గా ఫీలవుతారు విద్యార్థినీ, విద్యార్థులు. తమ పిల్లలని నారాయణలో చదివించడానికి పోటీపడుతుంటారు వారి తల్లిదండ్రులు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ బోధించడానికి ఒక చిన్న కోచింగ్ సెంటర్‌గా అవతరించిన నారాయణసంస్థ అంతైఇంతైవటుడింతై... అన్నట్లుగా అంచలంచెలుగా విస్తరించి మహిళా కళాశాలగా రూపాంతరం చెంది, జూనియర్ కళాశాలలకు నాందిపలికి నెల్లూరులో ఓ ఇంజనీరింగ్ కాలేజి, ఓ మెడికల్ కాలేజీ ఓ డెంటల్‌కాలేజీలతో పాటు సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తూనే ఒక్కొక్క మెట్టుగా, రాష్ట్రమంతా విస్తరించి నేడు భారతదేశంలోని పలు రాష్ట్రాలతో పాటు దుబాయ్‌తో సహా మరికొన్ని ఇతర దేశాలలో సైతం ఐఐటీ, ఎ.ఐ ఇఇఇలేకాక ఐ.ఏ.యస్, ఐ.పి.ఎస్‌లకు సైతం తర్ఫీదును ఇస్తున్న మహావృక్షంగా ఎదిగింది.

ఒక్క వ్యక్తి, ఒకే ఒక్క వ్యక్తి ఇంతటి అద్భుతాలను సాధిస్తున్నాడంటే తను చేసే పని పట్ల వున్న నిబద్ధత, అంకిత భావమే ఆయనను ఈ స్థాయికి తీసుకెళ్ళాయంటే అతిశయోక్తికాదేమో. తమ సంస్థలు నిర్వహించే అన్ని విభాగాలకు సంబంధించిన ఏ విషయానైనా అలవోకగా చెప్పగల సమర్థుడు ఏ సందేహాన్నైనా వెంటనే తీర్చగల ఘటికుడు డా॥ నారాయణ.

టీచర్ వివరిస్తాడు, మంచి టీచర్ విపులీకరిస్తాడు, గొప్ప టీచర్ స్ఫూర్తిని కల్గిస్తాడు. ఇలాంటి సూత్రాలను నారాయణ పాటిస్తారు. విద్యార్థికి కేవలం విద్యనే కాకుండా విద్యతోపాటుగా పరిపూర్ణ మానసికవికాసాన్ని కూడా అందించగలిగినప్పుడే ఆ విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దినవారిమౌ తామనే సంతృప్తిని మనం పొందగలమన్న అభిప్రాయాన్ని ఆయన మాటల్లో వ్యక్తపరుస్తున్నారు. మీ కలలు మాకు స్ఫూర్తయితే మీ ఆశయాలు మాకు లక్ష్యం అంటూ తమ విద్యార్థుల మనసుల్లో పట్టుదలను కలిగించాలంటారాయన.

వారిలో ఒకరిగా వారి ఆశయమే మన లక్ష్యంగా వారందరి మధ్యలో మెదిలినప్పుడే గురువుకీ, శిష్యుడికీ మధ్య సుహృద్భావ పరిస్థితులు ఏర్పడి మంచి ఫలితాలను సాధించడానికి దోహదం చేస్తాయన్నది ఆయన ఆలోచన.

అత్యంత ప్రతిభావంతమైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో వేలాది బ్రాంచీలతో లక్షలాది మంది విద్యార్థులతో నంబర్ వన్ నుండి నెంబర్ టెన్ దాకా అన్ని ప్రథమస్థానాలూ తనవే అన్న వరవడితో నెల్లూరు నుండి దుబాయ్ దాకా దూసుకువెళ్ళిన డా॥ నారాయణకు అక్షర నీరాజనం.

# ప్రభుత్వ పాఠశాలలు మాయమవనున్నాయి



మైథిలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత బి.మనోహర్‌రెడ్డి

విద్యాహక్కు చట్టం, కార్పొరేట్ స్కూళ్లలో 25శాతం అడ్మిషన్లు తదితర విద్యావిషయాలపై "లాయర్"తో మాట్లాడారు మైథిలి ఇంగ్లీష మీడియం స్కూల్ అధినేత మనోహర్‌రెడ్డి.

పాఠశాలలో విద్యార్థి ఆడుతూ పాడుతూ ఆనందంగా నేర్చుకొనే వాతావరణం, ఉపాధ్యాయుడు, బోధనకి కావలసిన వాతారణం వున్నప్పుడే పిల్లలు చక్కగా విద్య నేర్చుకోగలుగుతారు. ఈరోజు ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలు రాజీవ్ విద్యామిషన్ ద్వారా గాని, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్ ద్వారాగాని మౌలిక సదుపాయాల కొరకు కేటాయిస్తున్నా, రాజకీయ కారణాల వలన భవనవసతి వున్నచోట భవనవసతి కల్పిస్తూ లేని దగ్గర ఇవ్వకపోవటంగూడ జరుగుతుంది. చాలా ప్రయివేటు పాఠశాలలలో ఆటస్థలాలులేకపోవడం గూడ విద్యార్థులపై ప్రభావం చూపుతుంది.

2009 విద్యాహక్కుచట్టంలో 6-14సం॥ మధ్య వయసు పిల్లలకి ప్రైయివేటు స్కూల్స్‌లో 25% రిజర్వేషన్‌లు కల్పించాలని తెలియజేస్తూ కొన్ని ప్రాధాన్యతలను ఇచ్చింది. అవి అనాథలు, హెచ్‌ఐవి బాధితులకు 5%, ఎస్.సీ-10%, ఎస్.టి-4%, బలహీనవర్గాలు బిసిలు, మైనారిటీలు, 60వేల రూపాయలు వార్షిక ఆదాయంకంటే తక్కువైన ఎవరికైన 6% ప్రాధాన్యతలను నిర్ధారించింది. అయితే ప్రధానంగా మనం చూడవలసిన అంశం ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలులేక పోతే ప్రైయివేటు పాఠశాలలో రిజర్వేషన్ ప్రకారం తీసుకోవడం హర్షణీయం. వారు చెబుతున్న కారణం కనీసం ఈ 25% వాళ్ళని ప్రైయివేటు పాఠశాలలో చదివే అవకాశం ఇవ్వాలని. అంటేదాని అర్థం ప్రభుత్వం-ప్రభుత్వ పాఠశాలలకంటే ప్రయివేటు పాఠశాలలు ఉత్తమమైనవి ఒప్పుకోవడం. 25% 1వ తరగతిలో చేర్చుకోవటం ఏ ప్రభుత్వ పాఠశాలలోగూడ ఇంక 1వ తరగతివారు వుండరు. అంటే పరోక్షంగా ప్రభుత్వ పాఠశాలలను మూసేసే ప్రక్రియ కొనసాగుతుందని అనుమానించవలసి వస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసేసే పరిస్థితి తీసుకురాకూడదని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా వాటిని కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు మనోహర్‌రెడ్డి.

# గ్రేడింగ్ విధానం హర్షనీయం



వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కర్తం ప్రతాపరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలో ర్యాంకుల విధానానికి స్వస్తిచెప్పి గ్రేడింగ్ విధానం ప్రవేశపెట్టటం హర్షనీయమన్నారు వికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కర్తం ప్రతాపరెడ్డి. విద్యావిధానం గ్రేడింగ్ సిస్టమ్‌పై ఆయన మాటల్లోనే...

గ్రేడింగ్ విధానం అమలు వల్ల విద్యార్థులకు మంచి ప్రయోజనం చేకూరుతుంది. విద్యార్థులకు మార్కుల పత్రం అందే వరకూ వారి గురించి మిగతావారికి తెలిసే అవకాశంలేదు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఫలితాల వెల్లడిరోజే ర్యాంకులు వెల్లడించే అవకాశం ఉండదు. కార్పొరేట్ విద్యాలయాల ప్రచారానికి గ్రేడింగ్ సిస్టమ్ చెక్‌పెట్టడమే.

ప్రభుత్వమే కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తుంది. వీరివల్ల భవిష్యత్‌లో చిన్నచిన్న కాన్వెంట్స్ నడుపుకుంటున్నవారు బోర్డులు తీప్పేసుకోని, స్కూల్స్ మూసివేసుకొనే పరిస్థితి వుంది. కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ సిండికేట్‌గా ఏర్పడి ఫీజుల రేట్లు నిర్ణయిస్తున్నాయి. ప్రజలు ఈ సంస్థల ప్రచారార్భాటాలను చూసి మోసపోతున్నారు. మోసపూరిత ప్రకటనలను చూసి చలించకుండా, స్వయంగా విద్యాసంస్థలను నడుపుతున్న వారి నిబద్ధతను, క్రమశిక్షణను పరిశీలించి మాత్రమే పిల్లలను స్కూల్‌కు పంపండి.

విద్యను వ్యాపారంగా మలచుకున్న కొన్ని సంస్థలు పిల్లలను ఉదయం 7గంటల నుండి రాత్రి 10గంటల వరకూ చదివించటం వల్ల, విద్యార్థులు బాల్యాన్ని కోల్పోతున్నారు. ఆటపాటలకు ఆమదదూరంలో వుంటున్నారు. చదవటం, వ్రాయటం మినహా మరేమీ శారీరకశ్రమ చేయనందువల్ల పిల్లలు అనేక శారీరక రుగ్మతలకు లోనవుతున్నారు.

ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఇద్దరు ఉన్నతాధికారులను ఏర్పాటుచేయటం సముచితం. ఒకరు పరిపాలనా విధానం చూసుకుంటే, మరొకరు ప్రైవేటు పాఠశాలల దూకుడును నియంత్రిస్తూ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలి. అలకాని పక్షంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు వారి హస్తగతం అయ్యే ప్రమాదం ఉంది. పేరుపొందిన పెద్ద విద్యాసంస్థలు విద్యార్థులకు కనీస విశ్రాంతి కూడా ఇవ్వకుండా రుబ్బిరుబ్బి చదివించి మార్కులే ప్రధానంగా విద్యబోధన చేస్తున్నాయి. ఇలా బట్టీయం పట్టటం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పూర్తిగా లోపించే ప్రమాదం ఉంది. విద్యావిధానంలో ఈ పద్ధతి ఏ మాత్రం ఆచరణీయంకాదు.

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విధంగా 25శాతం సీట్ల కేటాయింపులో కార్పొరేట్ విద్యాసంస్థలతో సమానంగా అన్ని ప్రైవేటు పాఠశాలలకు కూడా ఫీజు తిరిగి చెల్లింపు విధానం అమలుచేయటం బాగుంటుంది.

స్థూలంగా నేటి విద్యావిధానం అంతా వ్యాపారంగా మారిపోయింది. ప్రకటనలను చూసి, సామాన్య మధ్యతరగతి, క్రింద తరగతి వారు కూడా కార్పొరేట్ విద్యపట్ల వ్యామోహం పెంచుకుంటున్నారు. ఇది ఆరోగ్యకరమైన పరిణామం మాత్రంకాదు.

# చదువుల సిరి... సింహపురి

(15వ పేజీ తరువాయి)

నెల్లూరుజిల్లాలో చారిత్రాత్మక ప్రసిద్ధి గాంచిన విద్యాలయాలున్నాయి. ఒక రకంగా అవి దేవాలయాలే! నెల్లూరు నగరంలో వెంకటగిరి రాజా విద్యా సంస్థలకు వందేళ్లపైగా చరిత్రవుంది. గతంలో దేదీప్యమానంగా వెలిగిన విద్యాసంస్థలు పెరుగుతున్న పోటీ వాతావరణానికి అనుగుణంగా ఎల్‌కెజి నుండి పీజీ వరకు అన్ని కోర్సులతో ఈ విద్యాసంస్థ ఇప్పటికీ చదువుల పయనం కొనసాగిస్తూనే వుంది. మహిళావిద్యకు పెద్దపీటవేస్తూ వదాన్యుల దాతృత్వంతో ఏర్పడ్డ శ్రీ కస్తూరిదేవి విద్యాలయం, దొడ్ల కౌశల్యమ్మ మహిళా కళాశాల, బెజవాడ గోపాలరెడ్డి ఉమెన్స్ అకాడమీ నెల్లూరు చదువుల తల్లి మెడలో ముత్యాలహారాలు. సర్వోదయ, కెవిసి కాలేజీలు ఎంతో చరిత్రకలిగిన విద్యాసంస్థలు. కావలిలోని విశ్వోదయ విద్యాసంస్థలు రాష్ట్ర స్థాయిలో పేరెన్నికగన్నవి. గూడూరులో డిఆర్‌డబ్ల్యు కాలేజీ మహిళావిద్యకు ప్రాముఖ్యతనిస్తూ అలరారుతుంది. ఇక కోవూరులో ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాల, నెల్లూరులో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బిఇడి కళాశాల ఇప్పటికీ నడుస్తున్నాయి. వెంకటాచలంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో నెలకొల్పిన 'అక్షర' విద్యాలయ జిల్లా విద్యారంగానికే తలమానికమైంది. విద్యానగర్ వద్ద నెలకొల్పబడిన నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి విద్యాసంస్థలు జిల్లాకు ఆణిముత్యాలే.

గత 15ఏళ్లను పరిశీలిస్తే ప్రభుత్వ చదువుల్లోనే కాదు ప్రైవేట్ విద్యలోనూ నెల్లూరుజిల్లా ముందంజలో వుంది. ప్రైవేట్‌రంగంలో కోచింగ్ సెంటర్ల సంస్కృతిని స్థాపించిన రత్నం విద్యాసంస్థల వ్యవస్థాపకులు కె.వి.రత్నం నెల్లూరీయుడే! దేశవ్యాప్తంగా తన విద్యాసంస్థలను విస్తరింపజేసిన నారాయణ విద్యాసంస్థల అధినేత పి.నారాయణ నెల్లూరువాసే! నారాయణ, రత్నం విద్యాసంస్థలంటే దేశంలోనే ప్రత్యేక గుర్తింపు. ఎంసెట్‌లో ర్యాంకుల హవాకు శ్రీకారం చుట్టింది కూడా ఈ సంస్థలే! గత పదేళ్లలో జిల్లాలో విద్యారంగం ఆధునిక రూపాన్ని సంతరించుకుంది. ఒకప్పుడు ఇంజనీరింగ్ కాలేజీలలో సీట్లు దొరకాలంటే కష్టం. ఇప్పుడు సీట్లు నిండాలంటే కష్టం. ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలు పెద్ద సంఖ్యలో వచ్చాయి. ఎంబిఏ, ఎంసిఏ వంటి కోర్సులకు ఈ కాలేజీలు ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో నారాయణ వైద్య కళాశాల ఒకటే వుండగా, తాజాగా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాల కూడా రానుంది. ప్రైవేట్ విద్యారంగంలో ప్లేక్లాస్ నుండి టెన్త్‌క్లాస్ వరకు క్లాసులతో ప్రతి సెంటర్‌లోనూ కార్పొరేట్ స్కూల్స్ వచ్చాయి. దివంగతనేత వై.యస్.రాజశేఖరరెడ్డి హయాంలో జిల్లాలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మంజూరు కాగా, ఎంతో విజయవంతంగా యూనివర్శిటీ విధులు కొనసాగుతున్నాయి.

గడచిన కొన్నేళ్లలో విద్యారంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. శాస్త్ర సాంకేతిక విద్యకు దోహదపడే శ్రీహరికోటలోని షార్‌సెంటర్ వంటివి విద్యార్థులకు మరింత ప్రేరణ కలిగిస్తున్నాయి. నెల్లూరంటే చదువుల నిలయం... ప్రతిభకు పురిటిగడ్డ. అలాంటి నెల్లూరు "విద్యావేదిక"లోని కొంతభాగాన్ని 'లాయర్' పాఠకుల కోసం ప్రత్యేకశీర్షికగా ఈ వారం ఆవిష్కరించాం. ఆదరించండి... ఆశీర్వదించండి.



PDF Compressor Free Version





## వ్యక్తిత్వ వికాసంలో క్రమశిక్షణ, విద్యాబోధనలో విలువల పరిరక్షణ,

## అత్యున్నత ప్రమాణాలతో ఉత్తమశిక్షణే లక్ష్యంగా...

# రత్నం విద్యాసంస్థలు

**నెల్లూరుజిల్లా విద్యాప్రపంచంలో మూడు దశాబ్దాల స్వచ్ఛమైన చరిత్ర కలిగిన విద్యావేత్త కె.వి.రత్నం. ఎంతో మంది డాక్టర్లను, ఇంజనీర్లను ఈ సమాజానికి అందించిన ఘనత ఆయనది. ఉదయం 6గంటల నుండీ రాత్రి 9గంటల వరకు తమ విద్యాసంస్థల నిర్వహణలో విద్యార్థినీ, విద్యార్థుల అవసరాలను గుర్తించడం ప్రతి అంశంలోనూ వారిని క్షుణ్ణంగా అధ్యయనంచేసి కేవలం విద్యాపరంగానే కాకుండా వారిలో పరిపూర్ణ పరిపక్వతతో పాటు సంపూర్ణ మానసికవికాసం కలుగజేయాలని తపించే గుణం ఆయనది. ప్రపంచ నలుచెరగులా విస్తరించి వున్న "రత్నం" కుసుమాలు మా దైవం రత్నం మాస్టారు అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో తన శిష్యులను తీర్చిదిద్దాడాయన.**

1984వ సంవత్సరంలోనే తన స్వంత పేరు మీద రత్నం కోచింగ్ సెంటర్ అని స్థాపించి "కోచింగ్ సెంటర్" అనే పేరును స్వంత పేరుతో జతచేసి యావత్ ఆంధ్ర రాష్ట్రంలోనే ఈ సంప్రదాయాన్ని తొట్టతొలిగా ఆవిష్కరించిన వ్యక్తి కొరశపాటి వెంకటరత్నం. "లాయర్" వార్షికోత్సవం సందర్భంగా వెలువరిస్తున్న ప్రత్యేక శీర్షిక కోసం "రత్నం మాష్టారు" చెప్పిన జీవిత సత్యాలు ఆయన మాటల్లోనే..

నేటి సమాజంలో అత్యంత విలువైనది, ప్రతి మనిషి జీవితంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నది విద్య. నేను ఒక సాధారణ రైతుకుటుంబంలో జన్మించాను, నాకు చదువంటే ఇష్టం, చదువుకునే వాళ్లంటే ఇష్టం, కాని నా చిన్నతనంలో ఇప్పటిలాగా ఇన్ని వసతులులేవు, విద్యారంగం ఇంతటి అభివృద్ధిని సాధించలేదు, అయినా నన్ను బాగా చదివించాలనే మా నాన్న తపన, ఆయన ఆలోచనలను నిజంచేయాలన్న నా ఆశయం నన్ను ఈరోజు ఇంతటి వాడిని చేశాయి అంటూ తన "జీవనయాత్రను" పంచుకున్నారు రత్నంసారు.

నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఒక చిన్న గదిలో వుంటూ చదువుకున్న నా అనుభవం, నా మదిలో రేగిన ఆనాటి ఆలోచనకు రూపమే రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్. చాలా మంది గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు పట్నంలో చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలనుకుంటారు, కానీ వీరందరికి అతిపెద్ద సమస్య వసతి. వారికి పూర్తిగా అవసరమైన స్థాయిలో షెల్టర్ కల్పించగలిగి, వారిని



డా॥ కె.కృష్ణ కిషోర్

పూర్తిగా అవగాహన చేసుకుని శిక్షణ ఇవ్వగలిగితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు సంచలనాలను సృష్టించగలరన్న ఆలోచనతో నేను ప్రారంభించిన రెసిడెన్షియల్ హైస్కూల్స్, కాలేజీలు, కోచింగ్‌సెంటర్ల ద్వారా ఈనాడు వేలాదిమంది గ్రామీణప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు సంచలనాలకు సారథులుగా వుంటూ తమ ప్రతిభను చాటడంతో పాటు రత్నం విద్యాసంస్థల ప్రతిష్ఠ చాటగలిగారంటే అతిశయోక్తికాదు అంటూ తమ సంస్థల విజయగాథను వివరించాడాయన.

తాను నాటిన విత్తు మొక్కై, మానై, మహావృక్షమై ఈరోజు వేలాది మందిని విద్యావేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఆనందం ఓ వైపుంటే, తన లక్ష్యాన్ని, తన ధ్యేయాన్ని పుణికిపుచ్చుకుని తమ సంస్థల చరిత్రని విశ్వవ్యాప్తం చేస్తున్న తన తనయులు వేణుగోపాల్, డా॥కిషోర్‌లతో పాటు వారికి తోడుగా కోడళ్లు రమావేణుగోపాల్, వాసంతీకిషోర్‌లు చేస్తున్న కృషి, వారు సాధిస్తున్న అద్భుత ఫలితాలు, సృష్టిస్తున్న సంచలనాలను చూస్తుంటే తన జీవితం పరిపూర్ణమైందన్న సంతృప్తి మరోవైపు లభిస్తోందన్నాడాయన. మారుతున్న కాలంతో పోటీపడుతూ ప్రాథమిక విద్యావిధానంలో తన కుమారులిద్దరూ నాణ్యమైన విద్యే ఆశయంగా తమ విద్యాసంస్థలను అభివృద్ధి బాటలో నడిపించడం తనకు అత్యంత సంతోషకరమైన సంఘటనగా పేర్కొన్నారు.

చేసే పనేదైనా అంకితభావంతో చేయడం తద్వారా అనుకున్న ఫలితం రాబట్టుకోవడం నాకు చిన్ననాటి నుండి అలవాటు ఈరోజు నా కుమారులిద్దరూ అదే తరహాలో శ్రమిస్తున్నారు, "రత్నం" బ్రాండ్ ఇమేజ్‌ని రాష్ట్రంలోనే కాక విదేశాలలోసైతం గుర్తించేలా విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నారు. నా ఈ 3దశాబ్దాల సుదీర్ఘ శ్రమకి ఫలితమే ఈరోజు మా అబ్బాయిల ద్వారా కూడా మా సంస్థలకు దక్కుతున్న గౌరవం అంటారు ఈ విద్యాదాత.



కె. వేణుగోపాల్

ఆపదలో వున్న వారిని ఆదుకోవడం, తన ఇల్లు, తన వూరు, తన జిల్లా, తన రాష్ట్రం, తన దేశం అంటూ అక్కడ ఇక్కడా తేడాలేకుండా దేశంలో ఎక్కడ ఏ విపత్తు సంభవించినా తనదైన శైలిలో ముందుగా స్పందిస్తూ...7పదుల వయసులో సైతం తమ విద్యాసంస్థల నిర్వాహణలో ప్రతి చిన్న విషయాన్ని తానే స్వయంగా పర్యవేక్షిస్తూ ఎక్కడా రాజీపడకుండా నాణ్యమైన, ఉత్తమమైన, క్రమశిక్షణతో కూడిన విద్యను తమ విద్యార్థులకు అందించి వారిని పరిపూర్ణ వ్యక్తులుగా ఈ దేశ గౌరవాన్ని పెంచే గట్టి శక్తులుగా తయారుచేసి జాతికి అంకితమిస్తున్న రత్నం మాష్టారుకి ఆయనకు చేదోడువాదోడుగా అన్ని విషయాలలోనూ తన పూర్తి సహాయసహకారాలను అందిస్తున్న సహధర్మచారిణి శ్రీమతి పద్మావతి రత్నం గారికి "లాయర్" హ్యాట్సాఫ్.

# టీచింగ్‌తో పాటుగా..
# మార్కెటింగ్ ఏజెంట్లు కూడా...

శైల చిల్డ్రన్స్ అకాడమీ అధినేత డి.సుమన్



కార్పొరేట్ విద్యాసంస్థల టీచర్లను, మార్కెటింగ్ ఏజెంట్లుగా మార్చారన్నారు శైలా చిల్డ్రన్ అకాడమీ అధినేత డి.సుమన్. "లాయర్"కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ..

నమ్మర్ హాలిడేస్‌లో టీచర్లు సెలవుల్లో వుండకుండా, అదనపు బాధ్యతగా కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు వారిని మార్కెటింగ్ ఏజెంట్ల అవతారాన్ని ఎత్తిస్తున్నారు. ఒక విద్యాసంవత్సరం తమ పాఠశాలలో విద్యబోధించిన టీచర్లు మరుసటి విద్యాసంవత్సరానికి ఇల్లిల్లూ తిరిగి తల్లిదండ్రులకు వలవేసి పిల్లలను తరలించుకురాకపోతే వారి ఉద్యోగపు మనుగడే కష్టమౌతుంది. ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా చర్య చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఒకప్పుడు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకూ ఒక దశ, 6వ తరగతి నుండి స్కూల్ ఫైనల్ వరకూ మరోదశ మాత్రమే ఉండేది. నేడు ప్లేక్లాసు, ఎల్‌కేజీ, యుకేజీ, ఒకదశ. ఫస్ట్‌క్లాస్ టు ఫిఫ్త్‌క్లాస్ వరకూ మరోదశ. సిక్స్ టు నైన్త్ వరకూ మూడవది. పదవ తరగతి ఒక్కటే ఒక భాగంగా స్కూల్ జీవితాన్ని విద్యాసంస్థలు నిర్దేశించాయి. పదవ తరగతిని కీలకంచేసి, కాంపిటేషన్ పరుగు ద్వారా విద్యార్థులను మానసికంగా వత్తిడికి లోనుచేస్తున్నారు.

గతంలో అంటే 1989 వరకూ ప్రభుత్వ పాఠశాలలు చక్కగా ఉండేవి. అప్పుడు ట్యుటోరియల్ కళాశాలల హవా సాగింది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు. కోచింగ్‌సెంటర్లు నిర్వహిస్తూనే యల్‌కేజీ టు పిజీ నినాదంతో కార్పొరేట్ విద్యాసంస్థలు వెలిశాయి. ప్రస్తుతం రకరకాల పేర్లతో, 'టాగ్'లతో నగరాల నుండి పట్టణాలు, పట్టణాల నుండి మండలకేంద్రాల వరకూ కార్పొరేట్ విద్యాసంస్థలశాఖలు విస్తరించాయి. కార్పొరేట్ విద్యాసంస్థల అడ్వర్‌టైజ్‌మెంట్లకు భ్రమ చెందుతున్న మిడిల్‌క్లాస్, బిలోమిడిల్‌క్లాస్ కుటుంబాలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపకుండా, కార్పొరేట్ విద్యాసంస్థలకు పంపేందుకు మొగ్గుచూపుతున్నారు.

శైలచిల్డ్రన్ అకాడమీ ప్రారంభించిన నాటి నుండి ఆర్థికస్థోమతలేని మెరిట్ విద్యార్థులకు తన పరిధి మేరకు ఉచితంగా చదువుచెప్తుంది. కేవలం చదువు చెప్పటం, మార్కులు, ర్యాంకులేకాకుండా క్రీడల పట్ల కూడా ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటుంది. ప్రతి సంవత్సరం ఒక టోర్నమెంటును అకాడమీ తరపున నిర్వహిస్తున్నాం.



PDF Compressor Free Version



# మన ప్రధాని ఏమన్నాడంటే




దేశంలోని బలహీనవర్గాలకు తగినట్లుగా చక్కటి న్యాయవ్యవస్థ ఉండాలంటే "భారీ సంస్కరణలు" అవసరం. మన న్యాయ కళాశాలలస్థాయి విదేశాలలోనే కాదు స్వదేశంలో కూడా సరిపోయేలా లేవన్న భారత రాష్ట్రపతి కీర్తిశేషులు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యాఖ్యలు అందరూ గుర్తుంచుకోవాలి. న్యాయం వేగంగా సామాన్య మానవుడికి అందుబాటులోకి రావాలంటే, మన దేశంలో న్యాయమే పరిపాలన సాగించాలంటే, మన దేశంలోని న్యాయ సలహాదారులు, న్యాయాధికారులస్థాయి చాలా ఎక్కువగా ఉండాలి.

బలహీనవర్గాల అవసరాలను తీర్చేలా మన న్యాయ విద్యావ్యవస్థ ఉండాలి. న్యాయ గ్రంథాలయాలు కూడా దేశంలో చాలా తక్కువగా వున్నాయి. ఉన్న తక్కువశాతం కూడా అత్యంత దారుణమైన పరిస్థితుల్లో వున్నాయి. న్యాయ పరిశోధన విద్యార్థులకు అవసరమయ్యే గ్రంథాలను సమకూర్చాలి. విశ్వవ్యాప్తంగా వున్న విజ్ఞానాపకాశాలను మనదేశ న్యాయవ్యవస్థకు, న్యాయ విద్యార్థులకు అందుబాటయ్యేలా అనుసంధించాలి. ఈ మాటలు మన ప్రియతమ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అన్నారు. ఏప్రియల్ 2010లో న్యూఢిల్లీలో జరిగిన "నేషనల్ కన్సల్టేషన్ ఫర్ సెకండ్ జనరేషన్ రీఫామ్స్ ఇన్ లీగల్ ఎడ్యుకేషన్"లో ఆయన ప్రసంగపాఠంలో ఇది కొంతభాగమే. రెండు సంవత్సరాలుగా మన్‌మోహన్‌జీ ప్రసంగం, ప్రసంగానికే పరిమితమైంది. న్యాయవ్యవస్థ ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది.

# వ్యవస్థదే తప్పు

డా॥ఎస్.ఆర్.కె. (ఇంగ్లీష్ మీడియం) స్కూల్ అధినేత పి.కృష్ణమూర్తి



మీ గురించి, మీ సంస్థ గురించి చెప్పమంటే... అబ్బే పెద్దగా చెప్పాల్సింది ఏమీలేదు. మంచి బోధకులు– మంచి తల్లిదండ్రులు– మంచి విద్యార్థులు మరియు మంచి యాజమాన్యం అంటూ ఇంగ్లీషులో టకటకా చెప్పారు డా॥ యస్.ఆర్.కె ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ పి.కృష్ణమూర్తి.

"లాయర్"తో మాట్లాడుతూ.....

గ్రామీణ ప్రాంత మెరిట్ స్టూడెంట్స్‌కోసం ఫీజులో రాయితీ, స్కాలర్‌షిప్స్, మోటీవేషన్, 14సంవత్సరాల వరకూ కంప్లీట్ బ్యాక్అప్ చేస్తున్నాం. అసలైన విషయం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల పనిగంటలు, ఎక్సలెంట్‌టీచర్స్, ఎక్సలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఉన్నాయి. కానీ చదువు విలువ తెలియని తల్లిదండ్రులు, పిల్లలు, సరైన ఉద్యోగ భద్రత కల్పించలేని వ్యవస్థదే తప్పు. ప్రైవేటు రంగంలో పాఠశాలలు ఇందుకు పూర్తిగా భిన్నంగా వున్నాయని చెప్పకతప్పదు.

గ్రామీణ ప్రాంతాలకు కార్పొరేట్ విద్య విస్తరించి స్పష్టమైన మార్పు తెచ్చేందుకు కారణం ధనదాహం –స్వార్థచింతన–అమితమైన వ్యాపారధోరణి–అన్నిటికీమించి చదువంటే సరిగా తెలియని తల్లిదండ్రుల అమాయకత్వం. దీని ద్వారా స్వార్థపరులు తయారై, నీతినియమాలులేని ధనదాహంతో జనకంటకులు తయారవుతారు. వీరు ఎవ్వరికీ ఉపయోగపడరు.

బాగా చదువుకోగలిగిన తమ పిల్లలు చదువుకోలేకపోతున్నారని తల్లిదండ్రులు ఆరోపించటంను అంగీకరించను. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. దాతలు సహాయం చేస్తున్నారు. ప్రైవేటు స్కూళ్లు ప్రోత్సాహిస్తున్నాయి. ప్రభుత్వరంగంలో ఎక్సలెంట్ స్కూల్స్ ఉన్నాయి. ఐఐఐటీ, గురుకుల విద్య, నవోదయవిద్యలాంటివి. వీటిపై మీడియా సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


ప్రభుత్వ ఉత్తర్వు 91 ప్రకారం విద్యాసంస్థలకు ముందు, వెనుక పేర్లు పెట్టకూడదు. దీనిని నియంత్రించాల్సిన విద్యాశాఖ నిద్రపోతూవుంది. ఇక పిల్లలకు, తల్లిదండ్రులకు దిక్కెవరు. ఈ విషయంలో కూడా మీడియా తన బాధ్యతను విస్మరించిందనే చెప్పాలి.

ఇక బోధనా సిబ్బంది విషయానికివస్తే, బిఇడి కళాశాలలు బాగుంటే మంచి టీచర్లు తయారవుతారు. మంచి టీచర్ల కొరకే 'టెట్' నిర్వహిస్తున్నారు. "టెట్", "డియస్సీ" ద్వారా చాలా మంది ప్రభుత్వ టీచర్లవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అవసరం లేదనుకొనేవారు ప్రైవేటు స్కూళ్లలో చేరి తగిన ట్రైనింగ్‌తో చక్కగా విద్యచెప్తున్నారు.

మారుతున్న కాలంతో పాటుగా మా సంస్థ ఎన్నో ఆధునిక సౌకర్యాలు కలుగజేసింది. టీచర్లతో పాటు యల్‌సిడి ప్రొజెక్టర్ సహాయంతో "టీచ్‌నెక్స్ట్" మరియు వివిధ కంపెనీలు తయారుచేసిన 'అనిమేటెడ్ లెసెన్స్' చూపిస్తూ పిల్లలకు బోధన చేస్తున్నాం. ఈ తరహా బోధన పిల్లలను బాగా ఆకట్టుకుంటుంది. ఏవరేజ్ స్టూడెంట్‌కు లెసెన్స్ బాగా అర్థం అవుతుంది. ఇక నూతన విధానాల విషయం చెప్పాలంటే... ప్రత్యేకంగా మోటివేషన్ క్లాసులు, బ్రెయిన్‌జిమ్‌లాంటి ఎక్సర్‌సైజ్‌లు, ధ్యానం, పోటీతత్త్వం పెంచే విధంగా గేమ్స్, స్పోర్ట్స్, అకడమిక్ క్విజ్, ఎలుక్యూషన్, డిబేట్స్, సెమినార్స్, సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేట్‌స్కిల్స్ తదితరాలను అందిస్తున్నాం.

ఒక విద్యార్థి లేదా విద్యార్థిని, 8గంటల నిద్ర, మంచి ఆహారం, అలవాట్లు, 8గంటల స్కూలింగ్, స్థాయిననుసరించి ఆలోచనను పెంచడం. 3గంటలు మంచి హోమ్‌వర్క్, 5గంటలు ఆటలు, పాటలు, తల్లిదండ్రులతో గడపటంవంటివి చేస్తే వెనుకబడటం అనే మాటను మర్చిపోతారు.

# నర'సింహా'గర్జన



"వృత్తి విద్యా కళాశాలలు మూసేస్తామంటూ యాజమాన్యాలు బెదిరిస్తున్నాయి, లాభాలు లేకుండా ఎవరూ విద్యాసంస్థలను నడపరు".

"ఎంసెట్, ఐసెట్ వంటి పోటీ పరీక్షల్లో సున్నా మార్కులు వచ్చినవారు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు అవుతున్నారు. వారి నుంచి ఏమి ఆశించగలం".

"10లక్షల రూపాయలు పెట్టి సీటు కొనుక్కున్న విద్యార్థి సమాజానికి మేలు చేస్తాడని ఎలా అనుకోగలం?"

"పేదవర్గాలు సైతం భరించే విధంగా ఫీజులను నిర్ణయించాల్సిన బాధ్యత విశ్వ విద్యాలయం, ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది".

ఈ మాటలన్నది ఎవరోకాదు... రెండవసారి రాష్ట్ర గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం జెఎన్‌టీయూహెచ్ మూడవ స్నాతకోత్సవ సందర్భంగా విశ్వవిద్యాలయాల కులపతి (ఛాన్సిలర్) నరసింహన్.

ఈయన పూర్తిపేరు ఎక్కాడు శ్రీనివాసన్ లక్ష్మీనరసింహన్. ఈయన విద్యావేత్త కాదు. రాజకీయవేత్త అసలేకాదు. కేవలం ఐపియస్ చదివి పోలీసుశాఖలో నిఘావిభాగంలో దీర్ఘకాలం పనిచేసిన అధికారి. కేంద్రప్రభుత్వం ఈయన సేవలను మెచ్చి, మావోయిస్టుల ప్రాబల్యం వున్న ఛత్తీస్‌ఘడ్‌కు గవర్నరుగా నియమించారు. అక్కడ నుండి మన రాష్ట్ర గవర్నర్‌గా రెండవ టర్మ్ కొనసాగుతున్నారు.

గవర్నర్ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు కులపతి(ఛాన్సిలర్) కాబట్టి విద్యావిధానం మీద కూడా మంచి పట్టు సంపాదించుకున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల విషయంలో 2010 ఏప్రియల్ మాసంలో ఏకంగా 10 విశ్వవిద్యాలయాల పాలకమండళ్లను రద్దుచేసి సంచలనం సృష్టించాడు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి సంఘటన జరగడం ఈయన హయాంలోనే.

వైస్‌ఛాన్సిలర్‌ల నియామకంలో, పాలకమండళ్ల ఏర్పాట్లలో రాజకీయ జోక్యం ఎక్కువగా వుంటుంది. దీనివల్ల పాలనాపరంగా విశ్వవిద్యాలయాలు మడి బట్టలు విప్పేశాయి. నరసింహన్ మొదటి టర్మ్ గవర్నర్‌గా విశ్వవిద్యాలయాలపై దృష్టిసారించటం చేశారు. ప్రభుత్వ రబ్బరు స్టాంప్‌గా కాకుండా ఒక్క కలంపోటుతో కులపతి స్థాయిని చూపి కలకలం రేకెత్తించారు. 2010లో తెలంగాణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎంపికకు ఏర్పాటు చేసిన సెర్చ్‌కమిటీ, అది రూపొందించిన అభ్యర్థుల జాబితా రెండూ రద్దయినాయి. అప్పటి నుంచి రాష్ట్రంలోని ఏ విశ్వవిద్యాలయానికైనా ఉపకులపతిని నియమించే బరువు బాధ్యతలను రాజ్‌భవన్ చేపట్టింది.

ఉన్నత విద్యారంగంలో పరిపాలనా పరమైన నాణ్యమైన మార్పులు రావాలంటే పాలకమండళ్ల, ఉపకులపతుల నియామకం పక్కాగా జరగాలి. అదే దిశలో అడుగులువేశాడు 'కులపతి' స్థాయిలో గవర్నర్ నరసింహన్. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పాలనాపరమైన అంశాలపై 2009 డిసెంబర్ 27వ తేదీ ఆయన గవర్నర్ పదవిని చేపట్టిన వెంటనే చర్యలు మొదలుపెట్టాడని చెప్పవచ్చు. మొట్టమొదటగా ఆయన ఉపకులపతుల సమావేశం ఏర్పాటుచేసి, పూర్తిగా అవగాహన కలుగజేసుకున్నాడు. విశ్వవిద్యాలయాల గ్రాంట్‌కమీషన్ నూతన మార్గ దర్శకసూత్రాలను రూపొందించింది. వాటి ప్రభావం ఆంధ్రరాష్ట్రంలో ప్రస్ఫుటంగా కనిపించడానికి కారణం కులపతి కనుసన్నల్లో రాష్ట్ర విశ్వవిద్యాలయాలు మెలగటమే. అలాగే ఇంచుమించుగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటుకావటానికి కూడా కారణం ఈయనే అనటం అతిశయోక్తికాదు. విశ్వవిద్యాలయాలు "డిగ్రీలిచ్చే యంత్రాలు"కాకూడదని ఆయన చేసిన వ్యాఖ్యలో అంతరార్థం, మానవతా విలువలతో కూడిన పౌరులుగా విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని వదలాలనేదే. అలాగే విశ్వవిద్యాలయాలు రాజకీయ నాయకుల వత్తిళ్లకు, ఆశ్రితపక్షపాతానికి లొంగి గౌరవ డాక్టరేట్‌లను అర్హతలేని వారికి కూడా పంపకాలు చేయటం జరుగుతూ వుండేది. దీంతో గౌరవ డాక్టరేట్‌లకు విలువ పడిపోయిందని వేరే చెప్పనక్కరలేదు. ఆ విధానాన్ని నియంత్రించింది కూడా కులపతివర్యుడే.

విశ్వవిద్యాలయాలు దూరదృష్టితో నూతన ఆర్థికవ్యవస్థను సృష్టించగలిగే వారిని తయారుచేయటం ద్వారా దేశానికి మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన సూచన. పట్టాలిచ్చి పంపటమే విశ్వవిద్యాలయాల బాధ్యతకాదు. ఎంత నాణ్యమైన విద్యను భావిభారత నిర్మాతలకు అందించామన్నదే ముఖ్యం అంటారీయన. ఒక్కొక్క విశ్వవిద్యాలయం ఒక్కొక్క సంవత్సరానికి కనీసం ఒక్కరైనా ఏదో ఒక రంగంలో నిష్ణాతులుగా దేశానికి ఉపయోగపడే వ్యక్తిని తయారు చేయాల్సి వుందని ఆయన భావన. గవర్నర్ ఆశయంతోనైనా కీలకమైన నాణ్యమైన, ఉన్నతమైన విద్య, విశ్వవిద్యాలయాల ద్వారా అందితే అంతకంటే భవిష్యత్ భారతానికి కావలసినదేముంది. అందాలని కోరుకుందాం.







# విద్యాసంస్థలకు రాయితీలివ్వండి...
# ఉచితంగా చదువుచెప్తాం!

వేదవ్యాస స్కూల్ అధినేత
ఎ.పి.బాలాజి



పారిశ్రామికరంగ అభివృద్ధికై ప్రభుత్వం ఎన్నో రాయితీలను ప్రకటిస్తుంది. అలాగే విద్యాసంస్థలకు కూడా ప్రకటించాలన్నారు నెల్లూరు వేదవ్యాస స్కూల్ అధినేత ఎ.పి.బాలాజీ. "లాయర్"తో ఆయన మాట్లాడారు. ఆయన మాటల్లోనే.... కార్పొరేట్ విద్యాసంస్థలకు, ప్రైవేటు పాఠశాలలకు 25శాతం సీట్లు కేటాయించేలాచేసి, అందుకుగాను ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయటంకంటే, సంస్థలకు రాయితీలు కల్పించటం మంచిది. అలాచేస్తూ 25 శాతం విద్యార్థులకు ఉచితంగానే విద్యాబోధన అందించేలా చట్టం చేయటం సబబుగా వుంటుంది.

ప్రభుత్వం అనుమతిపత్రంలో వున్న పేరుకు తోకలు తగిలించి, అర్థంలేని టాగ్‌లతో కొన్ని విద్యాసంస్థలు ప్రజలను మబ్బులో పెట్టున్నాయి. అలాంటి వారి గుర్తింపును రద్దు చేయాలి. అలాగే ఒక ప్రాంతంలో పాఠశాలకు అనుమతి పొంది, మరికొన్ని చోట్ల స్కూళ్లు స్థాపించి ఒకే పేరుతో అనుమతి లేకుండా నడుపుతున్న సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనావుంది. ప్రైయివేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలలు విశాల ప్రాంగణాన్ని కలిగి వున్నాయి, ప్రభుత్వం అభివృద్ధి చేయదలచుకుంటే ఆ పాఠశాలను ఎంతైనా అభివృద్ధిపరచవచ్చు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వటం ద్వారా బోధనానిపుణులుగా తయారుచేయటం మంచిది. అలాచేయటం వల్ల ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతాయి. ఒక ఆరోగ్యకరమైన పోటీ రెండిటి మధ్య సాగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో అమలులోకి తీసుకొని రావాలనుకుంటుండిన గ్రేడింగ్ సిస్టమ్ ఈ సంవత్సరమే అమలుచేయటం స్వాగతించవలసిందే. ప్రభుత్వ పాఠశాలల నుండి మొత్తం 12.5లక్షల మంది 10వ తరగతి పరీక్షలు వ్రాయగా అందులో 1080మంది మాత్రమే 10కి 10 గ్రేడ్ తెచ్చుకోవటం జరిగింది, ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధనా అలక్ష్యానికి ఇదో మచ్చుతునక. మన ప్రభుత్వరంగ విద్యా విధానం ఎలాంటి పరిస్థితిలో వుందో ఒక్కసారి అందరూ ఆలోచించాలి.

మా విద్యాసంస్థ అయిన వేదవ్యాస స్కూల్‌ను 1989లో ప్రారంభించాం. ఆనాటి నుండి ఇప్పటి వరకూ ప్రతి విద్యార్థికీ సబ్జెక్ట్ అందించాలనే లక్ష్యంతోనే విద్యాబోధన నిర్వహిస్తున్నాం. బట్టీయం పట్టించే ప్రక్రియను మా వరకు మేము ఎంచుకోదలచుకోలేదు. మా పాఠశాల నుండి 10వ తరగతి ఉత్తీర్ణులై ఏ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివినా ఆయా కళాశాలల్లో టాప్ పదిమందిలో నలుగురు మా విద్యార్థులే ఉంటారు. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మా విద్యార్థులు నలుగురికి 5000రూపాయల వంతున వారు చదువు పూర్తి అయ్యేదాకా ప్రతి సంవత్సరం ఇస్తుంది. ట్రైనింగ్ అయిన ఉపాధ్యాయులతో శాస్త్రీయ విద్యాబోధనే లక్ష్యంగా సాగటం మా సంస్థల లక్ష్యం.

# బాల్యానికి నోచుకోని బాలలు

"చిన్న పిల్లల వయసును ఎవరూ దుర్వినియోగం చేయకూడదు".
"ఆర్థిక అవసరాలకోసం వయసుకు తగని పనులకు పంపరాదు".
- భారత సంవిధాన్(రాజ్యాంగం) ఆర్టికల్ 39".
"ఆరోగ్యకరమైన రీతిలో పిల్లలు స్వేచ్ఛగా గౌరవంగా అభివృద్ధి చెందేదానికి అవసరమైన పరిస్థితులు కల్పించాలి"
- ఆర్టికల్ 39(ఎఫ్) మరింత స్పష్టంగా చిన్నపిల్లలకు రక్షణ కలగజేస్తుంది.



విద్యాబోధనలో బాలలదండనకూడదు, అలాంటి సంఘటనలు జరిగితే ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలి. మనల్ని మనం పాలించుకొంటున్న వ్యవస్థలో అరుపదులు దాటినా దండనతో కూడిన విద్యాబోధన ఇప్పటికీ సాగుతుండటం సిగ్గుపడాల్సిన విషయం. పిల్లలకు భౌతికంగా లేదా మానసికంగా కష్టం కలిగించే రీతిలో నిర్లక్ష్యంచేసినా, పట్టించుకోకుండా వదలివేసినా, దాడిచేసినా, ప్రమాదానికి గురిచేసినా, వారు తల్లిదండ్రులు లేదా పర్యవేక్షకులు, గురువులు, ఎవరైనా కానీ వారంతా శిక్షార్హులే. పిల్లల వ్యక్తిగత అంశాలను ఆధారంగా చేసుకొని, వారి హుందాతనాన్ని దెబ్బతీసే రీతిలో వ్యవహరించటాన్ని బాలల న్యాయచట్టాలు అంగీకరించవు.

పాఠశాలల విషయాన్ని తీసుకుంటే పిల్లలకు సౌకర్యవంతంగా వుండే విధంగా బోధనావేళలు, సెలవలు వుండాలి. వాళ్లపట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించటం చేయకూడదు. వారు ఆనందంగా, ఆరోగ్యంగా గడిపేందుకు తగిన వీలు కల్పించాలి. పాఠశాలల యాజమాన్యం తమకు తాము నిర్దేశించుకున్న క్రమశిక్షణను ఉల్లంఘించారని పిల్లలను భౌతికంగా లేదా మానసికంగా ఎటువంటి హానికల్గించకూడదు. 1989లో ఐక్యరాజ్యసమితి బాలలహక్కులపై జరిపిన సదస్సులో ఆమోదించిన తీర్మానాలు, నిబంధనలు, విధానాలు పిల్లలపై దండప్రయోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి సదస్సు ఒడంబడికల్లో భారతదేశం కూడా భాగస్వామ్యం వహించి, ఆమోదించి 1992లో సంతకాలు చేయటం జరిగింది.

విద్య, ఆరోగ్య విషయాలలో మనదేశంలో పిల్లలకు సమన్యాయం జరగటంలేదు. పాఠశాలలకు వెళ్లలేనివారు, భారమైనశ్రమకు బలైపోతున్నారు. ఇక పాఠశాలల విషయానికి వస్తే, ఇరుకైన గదులు, క్రీడాప్రాంగణాలు లేకపోవటం, ప్రమాదాలకు చేరువగా పాఠశాల భవనాల నిర్మాణాలు, పరిస్థితులు, బాలలను బాల్యం నుంచి దూరం చేస్తున్నాయి. మనదేశంలో జరిగిన ఒక సర్వే ద్వారా వెల్లడైన విషయం ఏమిటంటే "పాఠశాలలో పిల్లలకు నేర్పే అంశాలు ఎక్కువ. నేర్చుకొనేది తక్కువ అని" ప్రైవేటు రంగ విద్యాసంస్థల పోటీతత్త్వం ద్వారా సంతోషంగా గడపాల్సిన బాల్యాన్ని బస్సుల్లో, ఆటోల్లో, పుస్తకాల బస్తామోతల్లో, పరీక్షల వాతల్లో, ర్యాంకుల కోసం కనీస నిద్ర కూడా లేకుండా నిర్వహించే స్టడీఅవర్స్‌లలో ఇలా ఒక వ్యవస్థీకృతమైన హింసను బాలలు అనుభవిస్తున్నారు. అలాగే ఆడపిల్లల విషయంలోకి వస్తే వేధిపులు, లైంగికవేధింపులు, అత్యాచారాలు, అణగారిన సామాజికవర్గాల వారిపై సామాజిక హింస తదితరాలు ఐక్యరాజ్యసమితి ఒప్పందాల వరకూ వెళ్లటంలేదు.

ఆరవ సంవత్సరంలో బడికి పోయేందుకు ఒక బిడ్డ శారీరక, మానసిక పరిస్థితి సిద్ధమౌతుంది. నేటి పోటీ ప్రపంచంలో, తీరికలేని పనుల వత్తిడిలో చిన్న వయసులోనే బాలల సంరక్షణ కేంద్రాలలో పిల్లలబాల్యం బందీ అయిపోతుంది. రెండున్నర సంవత్సరం వయసువస్తే ప్లేక్లాస్ (దీనికి వేల రూపాయల వసూలు) తర్వాత ఎల్‌కేజీ, ఆ తర్వాత యూకేజీ. ఒకటవ తరగతిలోకి వచ్చేంత వరకూ కుటుంబవ్యవస్థకు దూరం. ఆ తర్వాత ఎలాగూ పాఠశాల శిక్షణా హింసతప్పదు. దీన్ని ప్రోత్సాహిస్తున్నది తలిదండ్రులే.

అందరికీ ఉద్యమాలుంటాయి. కానీ బాలల హక్కులపై ఉద్యమించేందుకు వారికి శక్తిలేదు. కాబట్టి బాలల హక్కులపై కృషిచేస్తున్నామంటున్న సంస్థలు నామమాత్రంగా ప్రభుత్వంతో పోరాడుతున్నాయి. అయితే వారు చేస్తున్న ఆ నామమాత్రపు పోరు దండనతో కూడిన విద్య వరకే, అదీ చర్చలకే పరిమితమౌతున్నాయి. బాలలహక్కుల పరిరక్షణ నేతి బీరకాయలో నెయ్యి చందంగానే కొనసాగుతుంది. దారుణం.


# విద్యార్థులకు మార్కులే లక్ష్యంకారాదు

స్వామిదాస్ ఇంగ్లీష్‌మీడియంస్కూల్
నిర్వాహకురాలు బి.జి.వనజ




విద్యార్థులకు మార్కులే లక్ష్యంగా విద్యాసంస్థలు వారిని యంత్రాలుగా చేస్తున్నాయన్నారు స్వామిదాస్ ఇంగ్లీష్‌మీడియంస్కూల్ నిర్వాహకురాలు బి.జి.వనజ. "లాయర్"తో ఆమె మాట్లాడుతూ నేటి విద్యారంగ పరిస్థితి వివరించారు. మార్కులు, ర్యాంకులపై దృష్టిపెట్టి విద్యార్థులచేత బట్టీ పట్టించటం ద్వారా వారిలో సృజనాత్మకత, అవగాహన, అర్థంచేసుకోగలిగే పరిస్థితులను కోల్పోయేలాచేస్తున్నారు. అలా చేయటం సరికాదు. విద్యార్థులకు విద్యనేర్పించటమంటే కేవలం నూరుశాతం మార్కులు తెప్పించటమేకాదు. కార్పొరేట్ విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంతాలలో కూడా శాఖలు పెట్టున్నాయి. దీనివల్ల ప్రభుత్వవిద్యాసంస్థలు మెల్లమెల్లగా మాయమయిపోయే పరిస్థితి వుంది. ప్రభుత్వం, తాము నిర్వహించే పాఠశాలల విషయంలో విద్యాబోధన సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలి. అలా జరిగినప్పుడే అందరికీ విద్య సాధ్యమవుతుంది.

స్వామిదాస్‌గారు ప్రారంభించిన మా విద్యాసంస్థను 43సంవత్సరాలుగా విద్యావిలువలతో నడుపుతున్నాం. ఏ విద్యను అందించాలని ఆయన ఆశించి సంస్థను ప్రారంభించారో, దానిని కొనసాగిస్తూ, కార్పొరేటు వాసనను స్కూల్‌కు అంటకుండా విద్యార్థుల్లో మేధోశక్తి, క్రీడల పట్ల ఆసక్తి, విషయ అవగాహనా నైపుణ్యం కలిగించేందుకే ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నాం. పీ.జి, బి.ఇడి చేసినవారు, సబ్జెక్టుమీద అనుభవం కలిగిన రిటైర్డ్ టీచర్లను మా విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ఏర్పాటుచేయటం మా సంస్థ ప్రత్యేకత. నెల్లూరునగరం నుండే కాకుండా సమీప గ్రామాల నుండి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను మా సంస్థకు పంపుతుంటారు. గ్రామీణ నేపథ్యంలో నుంచి వచ్చిన వారికి తగిన విధంగా, ఎటువంటి న్యూనతకు వారిని లోనుకానీయకుండా చూడటం మా విధిగా భావిస్తాము. ప్రత్యేక తరగతులు నిర్వహించి నగర-గ్రామీణ తేడా గుర్తింపు రాకుండా విద్యనందిస్తారు మా సంస్థ ఉపాధ్యాయులు. ఇటీవల కార్పొరేట్ విద్యాసంస్థలు రకరకాల వినూత్న పేర్లు పెట్టున్నాయి. వాటి అర్థాలు తెలుసుకోవటం చాలాకష్టంగా మారింది. ఇలాంటి సంస్థల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆచితూచి అడుగువేయడం మంచిది. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రభుత్వం అందరికీవిద్య విషయంలో తగినంత శ్రద్ధచూపటంలేదు. ఆర్థిక ఇబ్బందులే బిడ్డలను బడికి పంపలేకపోతున్నాయి. నిరక్షరాస్యత లేకుండాచేయాలంటే, నిర్బంధ ప్రాథమిక విద్యను గట్టిగా అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వందే.

PDF Compressor Free Version






Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.